**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

وَّاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوْا بِهِمْ ؕ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ○ ذٰلِكَ فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ○ (سورة جمعہ: 4 تا 5)

**అనువాదం:** వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపెను) అతడు శక్తి మంతుడు. వివేక వంతుడు. ఇది అల్లాహ్ అనుగ్రహము. దానిని అతడు కోరిన వారికి ప్రసాదించును. అల్లాహ్ చాలా గొప్ప అనుగ్రహము గలవాడు.

**( జుముఅ: 4-5)**


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

సంపుటి: **9**

సంచిక : **11-12**

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**14-21 మార్చి 2024 క్రీ, శ. 14-21 అమాన్ 1403 హి, శ.**

**03-10 రమజాన్ 1445 హి,ఖ.**


**అహ్మదియ్యా వార్తలు**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


# “హజ్రత్ ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి స్థాయి మరియు అంతస్థు” ముస్లిం సమాజ మహోన్నతుల దృష్టిలో...”

## హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి అంతరంగికమే ఇమాం మహ్దీ గారి అంతరంగికమగును.

**హజ్రత్ ఇమాం ముహియొద్దీన్ ఇబ్నే అరబి రహ్మతుల్లాహ్ అలైహి గారు ఇలా తెలిపారు:**

“చివరికాలంలో ఇమాం మహ్దీ అవతరించినప్పుడు, ధర్మశాస్త్ర ఆదేశాలను ఆచరించుటలో వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించెదరు. ధర్మశాస్త్ర నిగూఢతలను, పరిజ్ఞానంను, వాస్తవికతలను (వ్యక్తపర్చువిషయంలో) హుజూర్ (స) కాకుండా మిగిలిన ప్రవక్తలందరు, దైవజనులందరు ఇమాం మహ్దీని అనుసరించెదరు. …………ఎందుకనగా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి అంతరంగికమే ఇమాం మహ్దీ గారి అంతరంగికమగును.”

**(షరఅ ఫసూసుల్ హుకుమ్, ప్రచురణ అజ్జాహిర్ మిస్రియ్యా పేజి 51)**



---

## ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్‌లో పయ్యదుల్ ముర్సలీన్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తేజస్సుయే ప్రతిబింభించును.

**హజ్రత్ షా వలిఉల్లాహ్ ముహద్దస్ దిహిల్వీ రహ్మతుల్లాహ్ అలైహి గారు ఇలా తెలిపారు:**

“ముహమ్మదియ్యా సమాజంలో అవతరించునట్టి మసీహ్ మౌవూద్ గారి సత్యనిదర్శమేమనగా అవతార పురుషులందరికి నాయకులైన సల్లల్లాహు అలైహి వసల్లం గారి తేజస్సు వారిలో ప్రతిబింభించును. ఆ మౌవూద్ ఈ ప్రపంచంలో అవతరించినప్పుడు సాధారణ ప్రజానీకం వారిని ఒక సాధారణ సమాజీకుడి స్థాయిలోనే చూస్తుంటారు. వాస్తవానికి వారి స్థాయి ఏమాత్రం అది కాదు. నిజానికి వారు ముహమ్మద్ (స) గారి విశిష్టతలన్నింటికి విశ్లేషణలుగా, వాటికి ప్రతీకగా అవతరిస్తారు. కావున వారికి మరియు ఒక సాధారణ సమాజీకుడి మధ్య చాలా వ్యత్యాసం ఉండును. ” **(అల్ ఖైరుల్ కసీర్, హజ్రత్ షా వలిఉల్లాహ్ ముహద్దిస్ దిల్వి, పేజి72, మదీనా ప్రెస్ బజనూర్)**

---

## ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ గారు ప్రవక్తలందరిని పోలి ఉండును.

**హజ్రత్ ఇమాం బాఖీర్ రహ్మహుల్లాహ్ అలైహి ఇలా తెలిపారు:**

“ ఇమాం మహ్దీ అవతరించినప్పుడు ఈ విధమైన ప్రకటన చేయును. ఓ ప్రజలారా! మీలో ఎవరైన ఇబ్రాహీం (అ)ను మరియు ఇస్మాయీల్ (అ)ను చూడాలను కున్నచో శ్రద్ధగా వినండి! నేనే ఇబ్రాహీం (అ)ను, నేనే ఇస్మాయీల్ (అ)ను. ఒకవేళ మీలో ఎవరైన మూసా (అ)ను మరియు యోషఅ (అ)ను చూడాలనుకున్నచో శ్రద్ధగా వినండి! నేనే మూసా(అ)ను, నేనే యోషఅ (అ)ను. ఒకవేళ మీలో ఎవరైన ఈసా (అ)ను మరియు షమ్ఊన్ ను చూడాలనుకున్నచో శ్రద్ధగా వినండి! ఈసా (అ) మరియు షమ్ఊన్‌ను నేనే. ఒకవేళ మీలో ఎవరైన ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను మరియు అమీరుల్ మోమినీన్ (అలీ రజి)ను చూడాలనుకున్నచో శ్రద్ధగా వినండి! ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అమీరుల్ మోమినీన్‌ను నేనే. ”

**(బహారుల్ అన్వార్ సంపుటి 53, బాబ్ మా యకూను ఇంద జహూరి హి అలైహిస్సలాం)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## "దైవానుగ్రహాల అవతరణ, అహ్మదియ్య జమాతు అభివృద్ధి".

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

**ఇన్నా లనన్‌సురు రుసులనా వల్లజీన ఆమనూ ఫిల్‌హయతిద్దున్యా వయౌమ యఖూముల్ అష్‌హదు.** (సూరహ్ అల్ మోమిన్; 52)

ఇక్‌ఖత్‌రహ్ ఉస్‌కె ఫజల్‌నే దరియా బనాదియా

మే ఖాక్‌థా ఉసీనే సురయ్యాబనాదియా

**"రబ్బి అన్‌ఫఖ్ రూహి బర్‌కతన్ ఫీ కలామి హాజా వజాల అఫ్‌ఇదతమ్మినన్నాసి తహ్‌వి ఇలైహి"**

గౌరవనీయులైన సభాధ్యక్షులు, ప్రియమైన శ్రోతలారా! నా ఉపన్యాస అంశము **"దైవానుగ్రహాల అవతరణ, అహ్మదియ్య జమాతు అభివృద్ధి".**

అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ మజీద్‌లో తన ప్రవక్తల, విశ్వాసుల కై వివరించిన సంకేతాలలో ఒక స్పష్టమైన సంకేతాల్లో దైవ సహాయ, సహాకారాల మరియు అనుగ్రహాల చిహ్నము. ఇవి ప్రతి చోట, ప్రతి స్థాయిలో మరియు ప్రతి దశలో కన్పిస్తాయి. కావున ఇలా తెల్పినాడు;- "ఇన్నా లనన్‌సురు రుసులనా వల్లజీన ఆమనూ ఫిల్‌హయతిద్దున్యా వయౌమ యఖూముల్ అష్‌హదు" (సూరహ్ అల్ మోమిన్; 52) అనగా! నిశ్చయంగా, మేము మా ప్రవక్తలకు మరియు విశ్వసించన వారికి ఇహలోక జీవితంలో సహాయము చేస్తాము. మరియు సాక్షులు నిలబడే రోజున కూడా (సహాయము చేస్తాము). ఇంకా ఇలా తెల్పినాడు;- "వలఖద్ సబఖత్ కలిమతునా లిఇబాదునల్ ముర్‌సలీన అన్నహుమ్ లహుముల్ మన్సురూన వ ఇన్న జున్‌దన లహుముల్ ఘాలిబూన" (అల్ సాఫ్ఫాత్; 172-174)అనగా! మరియు వాస్తవానికి మా దాసులైన, మేము పంపిన సందేశహరుల విషయంలో మా నిర్ణయం జరిగింది. నిశ్చయంగా, మా సైనికులే తప్పక విజయాన్ని పొందుతారు. ఇంకా ఇలా తెల్పినాడు;- "కతబల్లాహు లఅఘ్‌లిబన్న అనా వరుసులి ఇన్నల్లాహ ఖవియ్యున్ అజీజ్" (అల్ ముజాదలహ్; 22) అనగా! నిశ్చయంగా నేను, నా ప్రవక్తలే విజయం సాధిస్తారని అల్లాహ్ నిర్ణయించాడు. నిశ్చయంగా అల్లాహ్ శక్తివంతుడు, విజయుడు.

హ్జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఇలా తెల్పినారు;- "అబద్ధానికి శత్రువు, అసత్యాన్ని నాశనం చేసే సర్వశక్తివంతుడైన అల్లాహ్‌పై ప్రమాణము, నేను ఆయన దగ్గరినుండే వచ్చాను, నిర్ణీత సమయంలో ఆయన పంపితేనే వచ్చాను. మరియు ఆయన ఆజ్ఞతోనే నిబద్ధాను. నా ప్రతి అడుగులో ఆయన నా వెంట ఉన్నాడు. మరియు ఆయన సంకల్పించిన కార్యమంతా పూర్తికానంత వరకు నన్ను వృద్ధా చెయ్యడు, నా జమాతును నాశనం కానివ్వడు." (అర్బయీన్, భాగం; 2, రూహానీ ఖజాయిన్, సంపుటి; 17, పేజీ; 348)

విశ్వాసం, నమ్మకం, ఉత్సాహం మరియు రౌద్రంతో నిండిన ఈ పదాలు అల్లాహ్ తాలా ఈ కాలంలో సర్వమానవాళి మార్గదర్శనం, సన్మార్గానికై పంపిన పవిత్ర దూతవి. 1882వ సం॥ ప్రారంభంలో అల్లాహ్ ఈ దైవవాణి అందించి. "ఖుల్ ఇన్నీ ఉమిర్‌తు వ అనా అవ్వలుల్ ముమినీన్" వారు ముజద్దిద్‌గా నియామకానికి ఇదే మొదటి దైవవాణి. ఆ తర్వాత అల్లాహ్ తాలా ముహ్మదియ్య సమాజంలో వాగ్దానము చెయ్యబడిన ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌఊద్ మీరేనని, హ్జ్రత్ ముహ్మద్ సల్లల్లాము అలైహివ సల్లం నాయకత్వంలో ఇమామ్ మహ్దీ, ఛాయ రూపమసీహ్ స్థానము ప్రసాధించబడిందని స్పష్టంగా తెల్పినాడు.

23 మార్చి 1889రోజు ఇస్లాం చరిత్రలో చాలా శుభకరం, విశిష్టమైనది ఈ రోజునే హ్జ్రత్ మసీమ్ మౌఊద్ అలైహిస్సలామ్ 40మందితో బైఅతు తీసుకున్నారు. ఈ విధంగా వాగ్దానం ప్రకారం చివరి కాలంలో ఖచ్చితంగా ఏర్పాటు కావలసిన పవిత్ర జమాతు ఏర్పడింది.

అల్లాహ్ ప్రకారం నిలబడ్డప్పుడు హ్జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఒంటరివారు. ప్రాపంచిక సహాయకులెవరూ లేరు. ఇదే విషయం వారి (అ.స) ఒక పద్యంలో ఒలా ప్రతిబింభిస్తుంది;-

మే థా గరీబ్ వ బేకస్ వ గుమ్‌నామ్‌బే హునర్

కోయి న్హ జాన్తాథా క్హై ఖాదియాం కిధర్

ఈ కాలంలో ప్రజలకు ఖాదియాన్ గురించి కూడా తెలియదు. కానీ ఈ కాలంలో కూడా వారిని పంపిన భూమ్యాకాశాల సృష్టికర్త, సర్వ శక్తిమంతు దైవం వారితోనే ఉంటూ, వారికి ఇలా వాగ్దానాలు చేస్తున్నాడు;-

"నేను, నీ ప్రచారాన్ని భూదిగంతముల వరకు వ్యాప్తి చేస్తాను." "రాజులు నీ వస్త్రాల నుండి శుభాలను వెతికే ంతగా నేను, నీకు శుభాల మీద శుభాలనందిస్తాను." "మాతీక మిన్‌కుల్లి ఫజ్జిన్ అమీఖ్ వ యాతూన మిన్‌కుల్లి ఫజ్జిన్ అమీఖ్" నీ దగ్గరకు ప్రజలు అత్యధికంగా రావడం వల్ల రోడ్లు గుంతలుగా మారుతాయి. "యన్‌సురుక రిజాలన్ నూహీ ఇలైహిమ్ మ్మినస్సమా" మేము ఆకాశము నుండి దైవవాణి అందించనా వారు నీకు సహాయం చేస్తారు.

విషయ సూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | 2 |
| జుమా ప్రసంగం 24 నవంబర్ 2013 | 3 |
| సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఉనికిని విశ్వసించడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు ఆశీర్వాదాలు ....... | 10 |
| "హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత, సమయానుకూలత, ఆకాశనిదర్శనల వెలుగులో" ...... | 13 |
| విరాళాలు మరియు వసియ్యత్ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత మరియు శుభములు........ | 17 |
| హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర- సమన్వయం, సహనశీలత కోణంలో" .............. | 20 |


ఈ వాగ్దానాల ప్రకారం అల్లాహ్ తాలా మొదటి నుండి హ్జ్రజ్ మసీహ్ మౌఊద్ (అ.స) పై మరియు అతని జమాతుపై తన అనుగ్రహాన్ని కురిపించాడు, కురిపిస్తున్నాడు.

అల్లాహ్ యొక్క ఈ వాగ్దాల పూర్తి, జమాతుపై దైవానుగ్రహాలు కురుస్తాయనే పరిపూర్ణ విశ్వాసము వారి (అ.స)కు ఉండేది, అందుకే వారు ఇలా తెల్పినారు;- "నేను, నా ఆకాశ సైన్యాలు నీతో ఉన్నానని భరోసా ఇవ్వని ఒక్క రాత్రిని కూడా నేను గడపలేదు."

(జమీమ తౌఫా గోల్డివియా, రూహానీ ఖజాయిన్, సంపుటి; 17, పేజీ; 49)

వారు (అ.స) చాలా వైభవంగా, దృఢ విశ్వాసంతో దైవవాగ్దానాల, సహాయాలపై సంపూర్ణ విశ్వాసంతో బహిరంగంగా ఇలా ప్రకటించారు;-" దైవం ఈ జమాతుకు గొప్ప స్వీకార్యతతో విస్తరింపజేసే కాలం చాలా దగ్గర్లోనే ఉంది. మరియు ఈ సంఘము తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణాల్లో వ్యాపిస్తుంది. మరియు ప్రపంచంలో ఇస్లాం అంటే ఇదే అవుతుంది. ఇవి మానవుని వ్యాఖ్యలు కావు, ఏదీ అసాధ్యంకానీ దైవ వాక్కులు."

(గోల్డివియా, రూహానీ ఖజాయిన్, సంపుటి; 17, పేజీ; 182)

ఇంకా ఇలా తెల్పినారు;-

ఓ సర్వ జనులారా! వినండి!! ఇది భూమ్యాకాశాలను సృష్టించిన వాని భవిష్యవాణి. ఆయన, తన ఈ జమాతును అన్ని దేశాల్లో విస్తరింపజేస్తాడు. మరియు సాక్ష్యాలు, నిదర్శనాల పరంగా అందరిపై ఆధిక్యతను ప్రసాధిస్తాడు. ప్రపంచంలో గౌరవ ప్రదంగా గుర్తించబడే ఏకైక వర్గం ఇదొక్కటే అయ్యో రోజులు చాలా దగ్గర్లోనే ఉన్నాయి. దైవం ఈ సంఘాన్ని అసాధరణంగా ఆశీర్వదిస్తాడు. మరియు దీని వినాశనం గురించి ప్రయత్నించే ప్రతి ఒక్కరినీ విఫలం చేస్తాడు, ఈ విజయం ప్రళయం వచ్చేవరకు శాశ్వతంగా ఉంటుంది. నేను విత్తడానికి వచ్చాను. కాబట్టి ఆ విత్తనం నా చేతితో నాటబడింది. మరియు ఇప్పుడు అది పెరిగి, వికసిస్తుంది, దిని అపేవారు ఎవ్వరూ ఉండరు."

(తజ్కిరతుష్షహాదతైన్, రూహానీ ఖజాయిన్, సంపుటి; 20, పేజీ; 66-67)

అల్లాహ్ తాల వాగ్దానాల మరియు హ్జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ భవిష్యవాణుల ప్రకారం అహ్మదియ్య జమాతు పై దైవానుగ్రహాల అవతరణ కేవలం హ్జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ కాలం వరకే పరిమితం కాలేదు. వారి తర్వాత వారి ఖలీఫాల కాలాల్లోనూ కొనసాగాయి. నేడు మనం ఐదవ ఖిలాఫత్ కాలంలో గత 20 సం॥ల్లోనూ ఆ శుభాలను మనం, మన కళ్ళతో చూస్తున్నాము. ఐదవ ఖలీఫా కాలంలోనూ అల్లాహ్ తాల తన మసీహ్ తో చేసిన ఒక్కొక్కో వాగ్దానాన్ని పూర్తి చేశాడు, చేస్తున్నాడు అనేందుకు ఈ సభలో పాల్గొన్న మనలోని ప్రతి ఒక్కరూ సాక్ష్యంగా నిలుస్తాము.

అహ్మదియ్య జమతుపై దైవానుగ్రహాల అవతరణ, జమాతు అభివృద్ధి ఒక అంతులేని సముద్రము. వాటిని వివరించడం సాధారణ మానవులకు సాధ్యంకాదు. అహ్మదియ్య జమతుపై దైవానుగ్రహాల అవతరణ, జమాతు అభివృద్దిని ఏ రకంగా చూసినా మానవుని ఊహకు అందనంత అద్భుతమైన దృష్యాలు దర్శనమిస్తాయి. ఈ దృష్యాలు కేవలం ఒకటి, రెండు రోజులకు లేదా ఒకటి రెండు సంవత్సరాలకు సంబంధించానవి కావు. 144 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రకు సంబంధించిన నిదర్శనాలు.

**(24వ పేజిలో చదవండి)**

# జుమా ప్రసంగము

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనలలో, తమ ఉపదేశాలలో అనేక చోట్ల తమ ఆగమనపు ఆవశ్యకతను మరియు ఒక సంస్కర్త యొక్క అవసరంను గూర్చి వివరముగా ప్రస్తావించారు.

వాస్తవం ఏమిటనగా ఏ వ్యక్తి అయినా ప్రకటన చేసినచో ముందుగా కాలం అవసరంను కోరుతుందా? లేదా? చూడడం జరుగుతుంది. ఆ తరువాత అతడు ప్రవక్తలు నిర్ణయించిన సమయానికి అవతరించాడా? లేదా? అని చూడడం జరుగుతుంది. ఆ తరువాత దేవుడు అతనికి సహాయ, సహకారాలను అందిస్తున్నాడా? లేదా? అని చూడడం జరుగుతుంది. ఆ తరువాత వ్యతిరేకులు చేసిన ఆరోపణలకు సరైన సమాధానంను ఇచ్చాడా? లేదా? అని చూడడం జరుగుతుంది. ఇవన్నియు పూర్తిగావించ బడినప్పుడే ఆ వ్యక్తి సత్యవంతుడు అని నమ్మడం జరుగుతుంది. లేనిచో సత్యవంతుడని విశ్వసించరు. (హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ))

మరల నమ్మకాన్ని కల్గించి విశ్వాసపు వేర్లకు నీటిని పోయడానికి, అదే విధముగా చెడుల నుండి, పాపాల నుండి కాపాడి పుణ్యము మరియు సత్కార్యముల వైపు శ్రద్ధను కల్పించుటకు నిస్సంకోచముగా ఒక ఆకాశ సంస్కర్త ఆవశ్యకత ఉన్నది.

వ్యతిరేకులు వ్యతిరేకిస్తున్నా కూడ జమాఅత్ సభ్యుల విశ్వాసంను అల్లాహ్ తాలా పటిష్టం చేశాడు, నేటికి పటిష్టం చేస్తూనే ఉన్నాడు.

పూర్వపు అహ్మదీయులు చింతించవలసిన విషయం. వారు కూడ ప్రచారం వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి.

పూర్వపు అహ్మదీయులు అయినను, నూతన అహ్మదీయులు అయినను అందరు అల్లాహ్ తాలాతో  మా విశ్వాసాన్ని పటిష్టం చేయుము, మాకు సంకేతాలు చూపించుము, మాకు మార్గదర్శకం చేయుము అని దుఆలు చేస్తూ ఉండాలి.

బ్రుకీనాఫాసూ అమరులు తమ ప్రాణాలను అర్పించి ఆ ప్రాంత అహ్మదీయుల విశ్వాసాన్ని బలహీన పర్చలేదు. నిజం చెప్పదలచినచో ప్రతి రోజు వారి విశ్వాసం పెరుగుతూనే ఉంది.

అల్లాహ్ తాలా ప్రజలపై కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యనిదర్శనంను బహిర్గతం చేయడమే కాకుండా అహ్మదియ్య ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా తన సహాయ సహకారాలను కూడ అందిస్తున్నాడు. కలల రూపంలో ముందు నుండే వారి విశ్వాసాన్ని పటిష్టం చేస్తున్నాడు.

ఒకప్పుడు క్రైస్తవులు ప్రపంచంపై తమ పతాకంను ఎగరవేస్తామని వాగ్దానాలు చేసేవారు. కాని నేడు క్రైస్తవులే హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం క్రిందికి వస్తున్నారు. ఈ దృశ్యాలన్నింటిని చూసిన తరువాత కూడ పేరుగాంచిన మరియు గుత్తాధిపత్యం కల్గిన మౌల్వీల కన్నులు తెరుచుకోక పోయినచో ఇక వారి వ్యవహారం అల్లాహ్ యే చూసుకొనును.

ప్రతి అహ్మదీయుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాగ్దానాలను విశ్వసించడంతో సరిపోదు. అల్లాహ్ తాలా అవతరింపజేసి బోధనలకు నిజమైన ఉదాహరణలుగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ ప్రకారంగా నడుచుకొవడానికి ప్రతీకగా మనలో పవిత్రమైన మార్పును ఏర్పర్చుకోవలెను. అప్పుడే మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలకు అర్హులము అవుతాము. అల్లాహ్ తాలా మనకు ఇట్టి భాగ్యమును కల్గించుగాకా!.

యుద్ధం అక్కడి వరకే పరిమితమై ఉంటుందని అనుకుంటున్నారు. కాని వారి విజ్ఞావేత్తలు మాత్రం ఈ యుద్ధం కేవలం ఈ ప్రాంతానికే పరిమితమై ఉండదు, పరిది దాటుతుంది, వారి దేశాల వరకు కూడ చేరుతుంది అని అంటున్నారు.

సౌది రాజు  ముసల్మానులందరు ఒకే  గొంతుకగా మారాలని, ఒకే గొంతుక ఉండాలని, ఇందుకోసం ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని పిలుపు నిచ్చినట్లుగా తెలిసింది.

ఒకవేళ నిజంగా ఈ ఆలోచనయే వచ్చినచో అల్లాహ్ తాలా వారి ఈ ఆలోచనను ఆచరణాత్మకముగా తీర్చుదిద్దుకొను భాగ్యాన్ని కల్పించుగాకా!. మొత్తానికి దుఆల వైపు ప్రత్యేక శ్రద్దను చూపండి.

అబ్దుస్సలాం ఆరిఫ్ మురబ్బి సిల్‌సిలా, ముహమ్మద్ ఖాసిం ఖాన్ ఆఫ్ కెనడా, అబ్దుల్ కరీం ఖుదుసీ, మియాం రఫీఖ్ అహ్మద్ గొందల్ సాహెబ్, నసీమా లయీఖ్ గార్ల ప్రస్తావనలు, జనాజ నమాజ్ చదివించే ప్రకటన.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 24 నవంబర్ 2023 ( 24 నబువ్వత్ 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిపోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ రచనలలో, తమ ఉపదేశాలలో అనేక చోట్ల తమ అవతరణ ఉద్దేశమును గూర్చి మరియు నేటి కాలంలో ఒక సంస్కర్త యొక్క ఆవశ్యకతను గూర్చి విడమర్చి తెలిపారు.

అంతేగాకా వారు అల్లాహ్ తాలా నుండి సరైన సమయంలోనే  మరియు అల్లాహ్ తాలా సాంప్రదాయం ప్రకారం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారమే అవతరించారని నిరూపించారు. ఈ క్రమంలోనే హుజూర్ (అ) ఇలా తెలిపారు. " సత్య నిదర్శనం కోసం నేను ప్రదర్శించునట్టి ముఖ్యమైన అంశమేమనగా....... అల్లాహ్‌తాలా నేటి కాలాన్ని అంధాకారముగా పొందడమే కాకుండా, ఈ ప్రపంచం నిర్లక్ష్యంలో మరియు అవిశ్వాసంలో, అన్యారాధానలో మునిగిపోయి ఉండడాన్ని చూసి, విశ్వాసం, సత్యత, నిష్టాపరత, మానవత్వం వంటివి కనుమరుగు కావడంను చూసి నన్ను పంపించాడు. తద్వారా అతడు మరల ఈ ప్రపంచంలో విజ్ఞానమును, సత్కార్యములను,  సద్గుణాలను, విశాస్వమును, సత్యమును స్థాపించాలని చూశాడు. అంతేగాకా తత్వవేత్తల, నాస్తికుల, శాస్త్రవేత్తల, అన్యారాధుల, ప్రముఖుల దుస్తువులను ధరించి దైవతోటకు నష్టం కల్గించాలనే ఉద్దేశంతో ఇస్లాంపై దాడులు చేయునట్టి వారి నుండి కాపాడాలని

నిశ్చయించుకున్నాడు. కావున ఓ సత్యప్రియులారా! మీరు ఆలోచించి చూడండి. ఇస్లాం ధర్మం ఆకాశం నుండి సహాయ సహకారాలను పొందునట్టి కాలం ఈ కాలం కాదా?. గడిచిన శతాబ్ధంలో అనగా హిజ్రి 13వ శతాబ్ధములో ఇస్లాంకు ఎలాంటి నష్టాలు జరిగినాయో ఇంకా మీకు ఆధారాలతో తెలియలేదా?. అధర్మం వ్యాపించడం వలన ఎలాంటి గాయాలను తట్టుకోవలసి వచ్చిందో ఇంకా మీకు తెలియదా?. ఇస్లాంను ఏయే ఏయే విపత్తులు చుట్టుముట్టాయో ఇప్పటి వరకు ఇంకా మీరు తెలుసుకోలేదా?. ఇప్పటి వరకు ఎంత మంది ముసల్మానులు ఇస్లాంను వీడినారో, ఎంత మంది క్రైస్తవులుగా మారిపోయారో, ఎంత మంది నాస్తికులుగా మారిపోయారో, ఎంత మంది అన్యారాధనలకు అలవాటు పడిపోయారో, దురాచారములు, విగ్రహారాధనలు ఏ స్థాయిలో దైవ ఏకత్వపు స్థాయిని ఆక్రమించాయో, ఏ స్థాయిలో ఇస్లాంకు వ్యతిరేకముగా ఖండనలతో కూడిన పుస్తకాలను వ్రాసినారో, ఎంతగా ప్రపంచంలో వాటిని వ్యాపింపజేశారో ఇంకా మీకు ఆ సమాచారం తెలియదా?. ఇప్పుడైన మీరు ఆలోచించి చెప్పండి. అల్లాహ్ తాలా వైపు నుండి ఈ శతాబ్ధంలోనైన ఏ వ్యక్తి అయినా ఈ బహిర్గత దాడులను ఎదుర్కొనుటకు అవతరించు అవసరమే రాలేదా?. ఒకవేళ అవసరమే ఉన్నచో మరి మీరు తెలిసి తెలిసి దేవుని అనుగ్రహాన్ని తిరస్కరించకండి. ఈ శతాబ్ధంలో, ఈ శతాబ్ధ పరిస్థితుల అవసరాల దృష్ట్యా అవతరించవలసిన, అతని అవతరణను గూర్చి ప్రారంభం నుండి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాచారం ఇచ్చిన అట్టి వ్యక్తి నుండి మీరు ముఖాన్ని త్రిప్పుకోకండి.

**(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పేజి 251-253)**

మరల హుజూర్ (అ) అవతరించునట్టి వ్యక్తి యొక్క సత్యతను పరీక్షించు ప్రామాణికమును తెల్పుచూ ఇలా ఉపదేశించారు. “ ఒక వ్యక్తి సత్యతను విశ్వసించడం కోసం అతని గూర్చి అన్ని విషయాలు స్పష్టముగా పూర్వగ్రంథాలలో తప్పకుండా ఉండాలనడం సరికాదు. ఒకవేళ ఈ షరతునే ప్రామాణికంగా తీసుకున్నచో ఏ ప్రవక్త గారి ప్రవక్తుత్వం నిరూపించబడదు.

వాస్తవం ఏమిటనగా, ఒక వ్యక్తి ప్రవక్తుత్వ ప్రకటన చేసినచో ముందుగా ఆ కాలపు అవసరాన్ని చూడడం జరుగుతుంది. ఆ తరువాత అతడు గత ప్రవక్తలు తెల్పిన సమయం ప్రకారం అవతరించాడా? లేడా? అని చూడడం జరుగుతుంది. ఆ తరువాత దేవుడు అతనికి సహాయ సహకారములను అందించాడా? లేడా? అని ఆలోచించడం జరుగుతుంది. ఆ తరువాత శత్రువులు చేసిన ఆరోపణలకు పూర్తి స్థాయిలో సమాధానాలను ఇచ్చాడా? లేదా? అని కూడ చూడడం జరుగుతుంది. ఎప్పుడైతే ఇవన్నియు పూర్తిగావించబడుతాయో అప్పుడే అతడు సత్యవంతుడు అని విశ్వసించడం జరుగుతుంది. లేనిచో విశ్వసించరు.

ఇప్పుడు ఎంతో స్పష్టముగా తెలియు విషయమేమనగా, ఒకవైపు నేటి కాలమే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఫిర్యాదు చేయుచున్నది. అనగా ఈ కాలంలో ఇస్లాంలో తలెత్తిన విభేధాలన్నింటిని దూరం చేయడం కోసం, బాహ్యముగా జరుగు తున్న దాడుల నుండి ఇస్లాంను రక్షించడం కోసం, ప్రపంచంలో కనుమరుగు అయినా ఆధ్యాత్మికతను మరల స్థాపించడం కోసం, మరల నమ్మకాన్ని నిలబెట్టి, విశ్వాసపు వేర్లకు నీటిని పోయడం కోసం, అదే విధముగా చెడులనుండి, పాపాముల నుండి దూరం చేసి పుణ్యాత్ములుగా, సన్మార్గంలో నడిపించుటకు నిస్సందేహముగా ఒక ఆకాశ సంస్కర్త అవసరం ఉన్నది అని కాలమే చాటిచెబుతున్నది.

కావున సమయానికి అనుకూలముగా నేను అవతరించాను. ఈ విషయంలో తీవ్రముగా శత్రుత్వాన్ని కల్గిన వ్యక్తులు కాకుండా మరెవరు కూడ వ్యతిరేకించరు. ఇదే రెండవ నిబంధన. అనగా ప్రవక్తలు నిర్ణయిత సమయానికే అవతరించారా? లేదా? అని చూడడం. ఈ నిబంధన కూడ నా అవతరణతో పూర్తిగావించబడింది. ఎందుకనగా ప్రవక్తలు ముందుగానే భవిష్యవాణి చేశారు. ఎప్పుడైతే 6వేల సంవత్సరం ముగిసిపోతుందో అప్పుడే మసీహ్ మౌవూద్ అవతరించును అని తెలిపారు. కావున చంద్రమానం ప్రకారంగా చూసినచో హజ్రత్ ఆదమ్ (అ) అవతరించిన నా నుండి చూసినచో నేటికి ఆ సమయం ముగిసిపోయింది. సూర్యమానం ప్రకారంగా చూసినచో 6వేల సంవత్సరపు సమయం ముగిసిపోవుటకు సిద్ధముగా ఉన్నది. ” ప్రస్తుతం ఆ వ్యవధి కూడ పూర్తి అయింది. “ ఇదియే కాకుడా మన ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం “ ప్రతి శతాబ్ధపు ప్రారంభంలో ఒక ధార్మిక పునరుద్దరణ కర్త అవతరించునని, ఆపై ధార్మికతను పునరుత్తేజపర్చును ” అని తెలిపారు. ఆ ప్రకారంగా చూసిన ఈ 14వ శతాబ్ధం ప్రారంభమై నేటి 21 సంవత్సరాలు గడిచిపోయాయి. ” హుజూర్ (అ) తెల్పుచున్న సమయానికి “ 22వ సంవత్సరం కొనసాగుతున్నది. ఈ కాలమానం కూడ ఆ ధార్మిక పునరుద్దరణ కర్త అవతరించాడని తెల్పుటకు సంకేతం కాదా?”**(లెఖ్చర్ లాహోర్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుటి 194-195)**

ఇతర కులాలవారు, మతాల వారు స్వీకరించినా, స్వీకరించకపోయినా, మన వ్యతిరేకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యతను అంగీకరించినా అంగీకరించకపోయినా కాలమే ఎలుగెత్తి చాటుతుంది. అన్ని చోట్ల “ ఇస్లాం కొరకు ఒక ధార్మిక పునరుద్దరణ కర్త మరియు సంస్కర్త యొక్క ఆవశ్యకత ఉన్నదని, తద్వారా ఇస్లాం అనే పడవను కాపాడవచ్చునని” తెల్పుతుంది. కాని అవతరించ వలసిన వారు సమయానికి అనుకూలంగానే, భవిష్యవాణులకు అనుకూలంగా అవతరించారు. కాని ప్రజలు స్వీకరించుటకు సిద్ధముగా లేరు.

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కేవలం ప్రకటన ఒక్కటే చేయకుండా తమ సత్యమును నిరూపించడం కోసం అనేక సంకేతాలను చూపించారు. వాటి అన్నింటిని గూర్చి ఇక్కడ ప్రస్తావించడం సాధ్యం కాదు. ఒకచోట హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ అత్యంతవైభవోపేతమైన సంకేతము ఒకటి గలదు. దానిని నేటి నుండి 22 సంవత్సరాలకు పూర్వమే బరాహీనే అహ్మదియ్యలో ఆ దైవవాణిని పొందుపర్చడం జరిగింది. ప్రజలు ఈ పరంపరను అంతం చేయాలని ప్రయత్నించెదరు. ఇందుకోసం అన్ని రకాల పన్నాగాలను ఆచరించెదరు. కాని నేను ఈ పరంపరను వృద్ధి చేస్తాను, సంపూర్ణ పరుస్తాను. ఇదొక సైన్యంగా నిలుచును. ప్రళయ దినం వరకు వీరు విజయాన్ని పొందుతూనే ఉంటారు. నేను నీ పేరును ప్రపంచపు అంచుల వరకు చేరవేస్తాను. ప్రాచుర్యం కల్పిస్తాను. ప్రజలు తండోపతండాలుగా సుదూర ప్రాంతాల నుండి వచ్చేదరు. నలువైపుల నుండి ఆర్థిక సహాయంను అందించెదరు. నీ భవనాలను విస్తరించుకుంటూ వెళ్ళుము. ఆకాశంపై ఇందుకు తగిన ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఇప్పుడు చూడండి. ” మరల ఇలా తెలిపారు. “ఈ భవిష్యవాణి ఏ కాలంలో చేయబడిందో చూడండి. నేడు చాలా గొప్ప పూర్తిగావించబడింది. ఇది దేవుని సంకేతం. కన్నులు ఉన్నవారు వాటిని చూస్తారు. కాని అంధుల దృష్టిలో మాత్రం నేటికి ఎలాంటి సంకేతం బహిర్గతం కాలేదు. ”**(నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పేజి 384-385)**

నేడు కూడ అహ్మదియ్య జమాఅత్ యొక్క అభివృద్ధి, ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో ప్రజలు జమాఅత్‌లో చేరడం, త్యాగాలలో పోటీ పడడం, ఇవన్నియు హుజూర్ (అ) గారి సత్యతకు గొప్ప నిదర్శనం. నేడు ప్రపంచంలో హుజూర్ (అ) సందేశమే చేరని దేశమంటూ లేదు. హుజూర్ (అ) సందేశం చేరిన ప్రతి చోట సహృదయులు ఇస్లాం వైపు ఆసక్తిని పెంచుకోకుండా ఉండడం లేదు. వారు ఇస్లాంను స్వీకరించకుండా ఉండలేక పోయారు. కొన్ని చోట్ల ఎన్నో అద్భుతాలు జరిగాయి. అల్లాహ్ తాలా స్వయముగా ప్రజలకు మార్గదర్శకం చేశాడు. ఫలితముగా వారు జమాఅత్‌లో చేరిపోయారు.

వ్యతిరేకులు వ్యతిరేకించినా కూడ జమాఅత్ సభ్యుల విశ్వాసంను అల్లాహ్ తాలా పటిష్టం చేసుకుంటూ వచ్చాడు. నేటికి కూడ పటిష్టం చేస్తూనే ఉన్నాడు.

కావున నేడు కూడ మనం అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాల దృశ్యాలను చూస్తునే ఉన్నాము. ఇవన్నియు ఒక అహ్మదియ్యుడి కొరకు పటిష్ట విశ్వాసంనకు మూలము. కొందరి విశ్వాస ఘటనలను గూర్చి మీ ముందు ప్రస్తావించుతాను.

బాబాఎవ్ఇస్లాంబెక్ రష్యాలో ఉంటున్నారు. ఖర్గజిస్తాన్‌కు చెందినవారు. ఇలా తెలిపారు. నేను ఖర్గజిస్తాన్‌కు చెందిన కాష్ఘిర్ ఖిషాలాఖ్ వర్గానికి చెందిన వాడను. మరల ఇలా తెలిపారు. నేను ఈ లేఖ వ్రాయడానికి గల కారణమేమనగా, నేను హజ్రత్ ఇమాం మహ్ది అలైహిస్సలాం బైఅత్ చేసి నిజమైన ఇస్లాం అనగా అహ్మదియ్యత్‌లో చేరుతున్నాను. అహ్మదియ్యత్‌లో చేరిపోవడానికి గల కారణమేమనగా, హజ్రత్ ఇమాం మహ్ది అలైహిస్సలాం గారు ఇస్లాం యొక్క విశిష్టతలు చాలా గొప్పగా వివరించారు. కేవలం ఇమాం మహ్ది అలైహిస్సలాము గారే ఈ విధముగా ఇస్లాం యొక్క విశిష్టతలను వివరించగల్గుతారనేది నా నమ్మకం. మరల ఇలా వ్రాసారు. అల్లాహ్ నన్ను నిష్టాపరుడిగా తీర్చి దిద్దుటకు మరియు 10 బైఅత్ నిబంధనలకు అనుగుణముగా నడుచుపించుటకై నా కోసం దుఆ చేయండి. ఈ లేఖను సుదూర ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి వ్రాసాడు. ఇప్పుడు ఒక ప్రాంతంలోనే కాకుండా అన్ని దేశాలలో కూడ ఇలాంటి పరిస్థితియే నెలకొన్నది.

కాంగోకు చెందిన మానియమ్మ గారున్నారు. వీరు రౌదికా ప్రాంతానికి చెందినవారు, అక్కడే ఫీరోజ్‌మాజిక్ అనే క్రైస్తవుడు ఉన్నాడు. అతని వరకు జమాఅత్ లిటరేచర్ చేరుకున్నది. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమనంను గూర్చి మరియు అహ్మదియ్య జమాఅత్‌లో ఉన్నటు వంటి ఖిలాఫత్ అనుగ్రహాన్ని గూర్చి పొందుపర్చడం జరిగింది. దానిని చదివిన తరువాత అతని భవిష్యత్తే మారిపోయింది. అతడే స్వయముగా ఇలా తెలిపాడు. నేను ఇలాంటి ఇస్లాం కోసమే అన్వేషిస్తున్నాను. ఆ తరువాత బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరిపోయారు. అదే విధముగా మరొక మిత్రుడు హుస్సైన్ గారు ఉన్నారు. వారు కూడ లిటరేచర్‌ను చదివిన తరువాతయే బైఅత్ చేశారు. ఆ తరువాత వారు ప్రచారం కూడ ప్రారంభించారు. వారి ప్రచార కార్యక్రమాల వలన కూడ ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 5గురు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు. ఈ విధముగా ప్రజలు కేవలం వారే జమాఅత్‌లో చేరడం గాకా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ విషయంలో పూర్వపు అహ్మదీయులు ఆలోచించుకోవలసిన అవసరం ఉన్నది. వారు కూడ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలి.

తంజానియాకు చెందిన షయానిగా ప్రాంతానికి చెందిన ఘటన ఒకటి గలదు. ఆ ప్రాంతంలో మోంగాలంగా అనే గ్రామం ఉన్నది. ఈ గ్రామంలో అహ్మదియ్యత్ ప్రారంభమైనప్పుడు అహ్మదీయులు చెట్ల నీడలో నమాజ్‌లు సలుపేవారు. ఈ క్రమంలోనే అక్కడ ముహమ్మద్ ఫూంగోనిగా అనే వ్యక్తి జమాఅత్‌కు

వ్యతిరేకముగా బద్ధశత్రువుగా మారిపోయాడు. కొంత మంది వ్యక్తులతో కలిసి అహ్మదీయులు ముసల్మానులే కాదు అని, ముసల్మానులము అయినా మేము ఇక్కడ త్వరలోనే మీకోసం మస్జిద్‌ను నిర్మిస్తామని ప్రచారం చేయడం ప్రారంభించాడు. అంతేగాకా ఆ వ్యక్తి ఒక సంపన్నురాలితో మస్జిద్‌కోసం ఆర్థిక సహాయం చేయుటకు సిద్ధమని పూచికత్తు కూడ తీసుకున్నాడు. మరోవైపు ఒక స్వచ్ఛమైన అహ్మదీ రమజాన్ గారు తమ భూమిని మస్జిద్ కోసం కేటాయించారు. అయితే ఆ వ్యతిరేకి ఏ విధముగానైన ఆ భూమిని అహ్మదీయేతరులు నిర్మించే మస్జిద్‌కు వర్తింపజేయాలని చాలా ప్రయత్నాలు చేశాడు. కాని ఆ అహ్మదీయులందరు స్థిరముగానే ఉన్నారు. ఆ తరువాత జమాఅత్ అక్కడ మస్జిద్ నిర్మాణంను కూడ ప్రారంభించింది. చివరి దశకు కూడ చేరుకున్నది. ఈ క్రమంలోనే అహ్మదియ్య జమాఅత్ ప్రచార బృంధం ఆ వ్యతిరేకి ఇంటికి చేరుకున్నది. ఒకవైపు అతడు వ్యతిరేకిస్తున్నాడు. మరోవైపు అతని కుటుంబ సభ్యులు జమాఅత్ పట్ల ఆసక్తి చూపుతున్నారు. మొత్తానికి అల్లాహ్ తాలా అతని భార్య పిల్లలకు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యాన్ని ప్రసాదించాడు. ఇప్పుడు అతడు తన వ్యతిరేకతలో ఒక్కడిగానే మిగిలిపోయాడు. ఇప్పటికైన ఆ వ్యక్తిలో ఏ మాత్రం జ్ఞానం ఉన్నాకుడా, ఇలాంటి వారు చాలా మంది ఉన్నారు. ఇలాంటి వారందరికి ఈ సంకేతమే చాలును. అనగా ఒకవైపు వ్యతిరేకిస్తున్నా కూడ అట్టి వ్యతిరేకి భార్యపిల్లల హృదయాలలో నిజమైన ఇస్లాం అనగా అహ్మదియ్యత్ పట్ల అల్లాహ్ తాలా ఒక ఉత్సాహాన్ని నింపాడు. ఈ విషయంలో అట్టి వ్యతిరేకి బలం ఏ మాత్రం పని చేయలేదు. ఇది విశ్వాసం, ఇది మార్పు, దీనిని ఒక సాధారణ వ్యక్తి మార్చలేడు. మానవునికి ఏ మాత్రం సాధ్యం కాదు. ఇది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే సాధ్యమవుతుంది.

మరొక ఉదాహరణ గలదు. విశ్వాసపు పటిష్టతకు చెందినది. అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలకు చెందినది.

అర్జెంటినా. ఇది కూడ చాలా సుదూర దేశం. అమెరికా నుండి పూర్తిగా భిన్నముగా ఉన్నటు వంటి దేశం. ఒకరు ఆఫ్రీకాకు చెందినవారు, మరొకరు రష్యాకు చెందినవారు, మరొకరు అమెరికాకు చెందినవారు. అక్కడ మారిఎలా అనే ఒక మహిళ గలదు. ఆమే ఇస్లాంను స్వీకరించింది. కాని ముసల్మానుల రోజువారి వ్యవహారం వలన ఆమే ఇస్లాం నుండి దూరంగా ఉండసాగింది. అహ్మదీయురాలు కాదు. కేవలం ఇస్లాంను మాత్రమే స్వీకరించింది. ఈమేకు అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి పరిచయం ఏర్పడిన తరువాత నుండి ఆమే మన మిషన్ హౌజ్‌కు వచ్చి మన అరబి మరియు ఇస్లామిక్ తరగతులలో పాల్గొనడం మొదలు పెట్టారు. ఆ తరువాత కొన్ని నెలలకు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు. ఆమే ఇలా తెలిపారు. బైఅత్ చేసిన తరువాత నాకు సంతృప్తి కల్గినది. ఎందుకనగా నేను జమాఅత్ బోధనలను మరియు జమాఅత్ వ్యక్తుల వ్యవహారశైలిని ఒకే విధముగా ఉండడాన్ని గమనించాను. నిజమైన సోదరభావంను నేను భావించగలిగాను.

ఈ జమాఅత్‌లో ప్రతి ఒక్కరికి వారు క్రొత్తవారు అయినను సేవచేయు అవకాశమును కల్పిస్తుంటారు. ఎలాంటి బేదభావాలను చూపరు. వేరు వేరుగా చూడరు. ఆమే కుమార్తే ముస్లిమేతరురాలు అయినప్పటికి సున్ని ఇస్లామిక్ సెంటర్‌లో ఆమే హైస్కూల్ విద్యను అభ్యసించున్నది. అరబ్‌లు అక్కడ కూడ ధనమును వెచ్చించారు. స్కూల్ అడ్మినిస్ట్రేట్‌కు ఈ బాలిక తల్లి అహ్మదియ్యత్‌ను స్వీకరించిన విషయం తెలియగా ఆ బాలికపై ఒత్తిడి తీసుకవచ్చారు. జమాఅత్‌కు వ్యతిరేకముగా తప్పుడు కథనాలు ప్రచారం చేశారు. ఆ బాలిక తన స్కూల్ కు చెందిన ప్రాజెక్ట్‌లో భాగంగా తమ స్వీయ అభిష్టంతో జమాఅత్ యొక్క మిషన్ హౌజ్ కొరకు ఒక ప్రత్యేకమైన డెకరేషన్‌కు చెందిన విధివిధానాలను ఏర్పాటుచేసినట్లు ఆ స్కూల్ యాజమాన్యానికి తెలియ వారు ఆ బాలిక పట్ల తీవ్ర అసహనాన్ని ప్రదర్శించారు. అంతేగాకా అహ్మదియ్య జమాఅత్‌కు సహకరించినచో ఈ స్కూల్‌లో నీవు చాలా సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుందని, కావున నీవు మరియు నీ తల్లి త్వరగా అహ్మదియ్యత్‌ను వీడాలని ఆ బాలికను హెచ్చరించారు. ఈ విషయం ఆమే తల్లికి తెలియగా ఆమే ఏ మాత్రం సంకోచించకుండా తమ కుమార్తేను స్కూల్ మార్పించేసింది. మరల ఇలా తెలిపారు. ఇప్పుడు నాకు నా కుమార్తేలకు పూర్తి సంతృప్తి లభించింది. మమ్ములను ఇకపై ఎవరు కూడ మా ధర్మము వలన మమ్ములను ఇబ్బందికి గురి చేయరు. నేను జమాఅత్‌ను సత్యమైనదిగా భావించిన తరువాతే స్వీకరించాను. అన్య మతస్థుల ముందు కూడ నేను ఈ విషయాన్ని చాలా గర్వముగా, సంతోషంగా తెల్పుతుంటాను. వారికి ఇష్టం లేకున్నా సరే. ఇది విశ్వాసం. అక్కడి ప్రజలలో ఏర్పడింది.

రష్యాకు చెందిన బుఖారా ప్రాంతంలో కూడ ఒక స్వచ్ఛమైన అహ్మదీయుడు సున్నత్ సల్తానూవేచ్ గారు ఉన్నారు. వారి స్వదేశం అజ్బకిస్తాన్. రష్యాలో ఉద్యోగం చేస్తున్నారు. వారు ఇలా తెలిపారు. నా కుటుంబంలో నేను ఒక్కడినే అహ్మదీయుడిని. నేను నా భార్య పిల్లలకు అహ్మదియ్యత్‌ను గూర్చి తెలియజేస్తున్నాను. నా భార్య పిల్లలు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించాలనే ఆకాంక్ష చాలా ఉన్నది. చాలా దుఆలు చేస్తున్నాను. అల్లాహ్ తాలా వారికి కూడ ఇస్లాం, అహ్మదియ్యత్ యొక్క భాగ్యముతో సత్కరించుగాకా!. మరల ఇలా తెలిపారు. నేను ఒక కలను చూశాను. నా కలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను చూశాను. నా గుండెపై తమ తలను పెట్టి పదే పదే ఇఖ్లాస్ అధ్యాయమును పఠిస్తున్నారు. ఫలితముగా నా మనస్సు చాలా ప్రశాంతతతో ఉండసాగింది. అదే విధముగా నేను మరొకసారి కలలో చూశాను. నేను స్వర్గములో నా భార్య, కుమారుడితో ఉన్నాను. అక్కడ నేను హజ్రత్ మూసా (అ), హజ్రత్ ఈసా (అ)లను కూడ చూశాను. నాకు ఆ కల ద్వారా లభించిన మనశ్శాంతి ఏమిటనగా, స్వర్గం అనగా ఇస్లాం అహ్మదియ్యత్. జమాఅత్ బోధనలు స్వర్గదాయకమైనవి. అల్లాహ్ తాలా అనుగ్రహంతో నా భార్య మరియు కుమారుడిని కూడ ఈ జమాఅత్‌లోకి తీసుకవచ్చును. ఆ కలను చూసిన కొన్ని రోజులకే అల్లాహ్ తాలా నా 19 సంవత్సరాల కుమారుడైన దియారేబేగ్ సున్నత్ మనస్సును ఇస్లాం అహ్మదియ్యత్ వైపు మళ్ళించాడు. కావున అతడు బైఅత్ చేశాడు. ఇదినాకు చాలా గొప్ప సంతోషకరమైన రోజు. పదాలలో ఆ ఆనందాన్ని వ్యక్తపర్చడం సాధ్యం కాదు. అదే విధముగా అల్లాహ్ తాలా నా భార్యను కూడ ఇస్లాం అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు ఆమే మనస్సును కూడ మళ్ళించుగాకా!. ఇది ఆయా ప్రజలలో ఉన్నటు వంటి ఉత్సాహం, ఉత్తేజం.

యూ.కేకు చెందిన ఒక నూతన అహ్మదీయురాలు. ఆమే ఇలా తెలిపారు. నేను సున్ని భావజాలం తీవ్రముగా ఉన్నటు వంటి ముస్లిం కుటుంబానికే చెందిన మహిళను. మరల ఇలా తెలిపారు. సున్ని ఇస్లామే అసలైన ఇస్లాం అని మాకు బాల్యం నుండే తెలుపడం జరిగింది. మరల ఇలా తెలిపారు. ఒకరోజు నేను మా విశ్వవిద్యాలయం సమీపంలో ఉన్నటు వంటి జిలంఘమ్‌లో ఉన్నటు వంటి మస్జిద్ నుండి వచ్చిన అజాన్ ను విన్నాను. ఆపై నేను ఇంట్లో మా తండ్రిగారికి చాలా సంతోషంతో మా విశ్వవిద్యాలయం సమీపంలో చాలా అందమైన ఒక మస్జిద్ ఉన్నదనే విషయాన్ని తెలిపాను. అందువలన మా తండ్రి గారు ఆ మస్జిద్‌ను గూర్చి వివరాలు సేకరించగా ఆ మస్జిద్ అహ్మదీయులకు చెందినదిగా తెలిసింది. కావున ఆ మస్జిద్ ఖాదియానీయులది, వారు ఖతమే నబువ్వత్‌పై విశ్వాసాన్ని కల్గియుండరని ఇది అబద్ధం, ఒక అరోపణ. వారు ఒక ప్రవక్తను ఏర్పాటు చేసుకున్నారు మొ॥నవి చెప్పి అందుకే నీవు ఆ మస్జిద్ నుండి దూరంగా ఉండుము అని నన్ను ఆ మస్జిద్‌లోకి వెళ్ళకూడదని కఠినముగా అడ్డుకున్నారు. మరల ఇలాతెలిపారు. ప్రారంభంలో నేను వారి మాటకు కట్టుబడి ఉన్నాను. కాని నా మనస్సు పై విషయాలను నమ్మడం లేదు. కావున అహ్మదీయులను గూర్చి ఇంకా వివరాలు సేకరించాలనే ఆలోచన నాకు తట్టింది. మరోవైపు కుటుంబీకుల భయం. ఎక్కడ దొరికిపోతానో, ఎక్కడ కోపగించుకుంటారో అని భయం. ఆ విశ్వవిద్యాలయంలో కొంత మంది అహ్మదీయ విధ్యార్థులతో నాకు పరిచయం ఏర్పడింది. వారితో ఇస్లాం అహ్మదియ్యత్‌ను గూర్చి వివరముగా తెలుసుకున్నాను. ఆ తరువాత నేను సున్ని ఇస్లామే నిజమైన ఇస్లాం అని వారిని ఒప్పించుటకు నేను ముందుగా ప్రయత్నించాను. కాని వారితో జరిగే సంభాషణల పర్వం వలన అహ్మదియ్యత్‌ను గూర్చి ఇంకా తెలుసుకోవాలనే ఆకాంక్ష నాలో పెరిగింది. ఆ తరువాత నాకు జమాఅత్ వెబ్‌సైట్‌ను గూర్చి తెలిసింది. అక్కడ కూడ నాకు చాలా వీడియోలను చూసే అవకాశం లభించింది. ఇస్లాం పట్ల నాకు ఉన్నటు వంటి కొన్ని ధర్మసందేహాలకు నాకు ఎక్కడ కూడ సరైన సమాధానాలు లభించడం లేదు. కాని నేను అహ్మదియ్య జమాఅత్ లిటరేచర్‌ను చదవడం ప్రారంభించగా నాకు నా ప్రశ్నలకు సరైన సమాధానం లభించడం ప్రారంభమైనది. కావున అహ్మదీయ యువకులు కూడ గుర్తుంచుకోవలసినదేమనగా వారు సరైన విధానంలో జమాఅత్‌ను అభ్యసించదలచినచో వారికి సరైన సమాధానాలు లభిస్తాయి. అంతేగాని ఇతరుల సమాధానాలకు ఆకర్షితులు కానవసరం లేదు. కొంత మంది యువకులు ఆకర్షితులు కూడ అవుతుంటారు. మరల ఇలా తెలిపారు. ఆ తరువాత నేను అల్లాహ్ నాకు ఒక సంకేతాన్ని చూపించుము అని నేను దుఆ చేయడం ప్రారంభించాను. మార్గదర్శనం పొందుటకు మరియు సన్మార్గంపై నడుచుటకు ఇది కూడ చాలా గొప్ప విధానం.

పురాతన అహ్మదీయులైన లేదా నూతన అహ్మదీయులైనా అందరు తమ విశ్వాసంను పటిష్టం చేయమని మరియు తమకు ఒక సంకేతాన్ని చూపించమని, మార్గదర్శకం చేయమని దుఆలు చేయాలి.

మరల ఇలా తెలిపారు. ఆ మధ్యకాలంలో నేను చాల కలలను చూశాను. ఒక కలలో నేను ఒక నది ఒడ్డున ఉన్నాను. మరోవైపు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఒక ప్రాంగణంలోకి వెళ్ళుచున్నారు. నేను నదిని దాటి ఆ రెండవ వైపు ఉన్నటు వంటి ఒడ్డుకు వెళ్ళుటకు ప్రయత్నిస్తున్నాను. కాని నదీ ప్రవాహం చాలా వేగంగా ఉన్నది. అప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహు ర్రాబేహ్ రహ్మ గారు ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా తన దాసులను ఎన్నడు ఒంటరిగా వదిలివేయడు. వెంటనే ఆ నది ఆగిపోతుంది. నేను ఆ నదికి రెండవ వైపు చేరుకున్నాను. అదే విధముగా మరొక కలలో ఆమే నన్ను కూడ చూశారు. ఆ కల ద్వారా వారు ఆమే చాలా ప్రభావితురాలైనది. మరొక కలలో ఆమే తమ దాది(బాపమ్మ)ను చూశారు. ఆమే ఇలా అన్నారు. నీవు ఇస్లామాబాద్‌కు వెళ్ళినచో నన్ను కూడ గుర్తుంచుకొనుము. మరల ఇలా తెలిపారు. ఈ కలలన్ని నా కోసం స్పష్టమైన సంకేతాలు. కావున నేను బైఅత్ చేశాను. ఇలా వ్రేలు పట్టుకొని అహ్మదియ్యత్ వైపు తీసుకరావడం, వారి మనస్సులో విశ్వాసాన్ని పటిష్టం చేయడం ఇది అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారం కానిచో మరేమిటి?.

మరల ఆఫ్రీకాకు చెందిన ఒక దేశం. ఆ దేశపు ఒక గ్రామంలో ఒక

వ్యక్తికి అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము లభించిన తరువాత ఏ విధముగా అతనికి విశ్వాస పటిష్టతను అనుగ్రహించడం జరిగిందో చూడండి.

బ్రుకీనాఫాసూకు చెందిన డోరి రీజన్‌లోని టాకా అనే గ్రామంలో ఒక అహ్మదీయుడు జాబిర్ గారు పొలంలో పనిచేసుకునేవారు. ఉగ్రవాదులు వారిని పట్టుకున్నారు. ఏ విధముగానైతే మేము మహది ఆబాద్‌లోని అహ్మదీయులను హత్య చేశామో అదే విధముగా మిమ్ములను కూడ హత్య చేస్తాము అని అన్నారు. ఆ తరువాత వారి నుండి ఫోన్‌ను లాగుకున్నారు. ఫోన్‌ను పరీక్షించి చూడగా జమాఅత్‌కు చెందిన ముబల్లిఘ్ గారి ఉపన్యాసాలు ఉన్నాయి. ఆయా ఉపన్యాసాలను విన్న తరువాత ఇలా అన్నారు. మేము వీరందరి కోసం వెదుకుతున్నాము. ఎందుకనగా వీరందరు రేడియో అహ్మదియ్యత్‌ను గూర్చి ప్రచారం చేస్తున్నారు. ఆ తరువాత ఆ అహ్మదీయుడితో వారి తండ్రిగారి వివరాలను తెలుసుకున్నారు. ఆపై మరుసటి రోజు మీగ్రామానికి వస్తాము అని హెచ్చరించారు. జాబిర్ గారికి ఈ విషయం తెలిసిన తరువాత వారు ఇంటికి వచ్చారు. తమ తండ్రిని మరియు కుటుంబసభ్యులను తీసుకోని డోరి రీజన్‌లో ఉన్నటువంటి మహ్‌మూద్ ఆబాద్ గ్రామానికి వెళ్ళారు. ఇంటిని సామాగ్రిని అన్నింటిని వదిలి వేశారు. మరుసటి రోజు ఉగ్రవాదులు వారి గ్రామానికి వచ్చారు. ఒక వ్యక్తి ద్వారా జాబిర్ గారి ఇంటి అడ్రస్ తెలుసుకొని అక్కడికి చేరుకున్నారు. ఇంటిని మొత్తం వెదికారు. సామాగ్రిని తీసి బయటికి విసిరినారు. ఈ గ్రామంలో ఉన్నటు వంటి అహ్మదీయులందరిని హత్య చేస్తాము అని గట్టిగా అరువసాగారు. మొత్తానికి జాబిర్ గారు అక్కడి నుండి వచ్చేశారు. ప్రస్తుతం మహ్‌మూద్ ఆబాద్‌లో జమాఅత్ పరిరక్షణలో ఉన్నారు.

బ్రుకీనాఫాసూకు చెందిన అమరులు తమ ప్రాణాలను అర్పించి అక్కడి అహ్మదీయుల విశ్వాసాన్ని బలహీన పర్చలేదు. నిజం చెప్పదలచినచో ప్రతి రోజు వారి విశ్వాసం పెరుగుతూనే పోతుంది. ఆ పేద ప్రజలు వారి వద్ద ఉన్నటు వంటి కొద్ది మొత్తం సామాగ్రిని, ఇంటిని, వారి జీవనోపాదికి సంబందించిన సామాగ్రిని అన్నింటని వదిలివేశారు. కాని వారు తమ విశ్వాసాన్ని వదిలి వేయలేదు. వారు అహ్మదీయ్యత్‌ను స్వీకరించి కేవలం కొన్ని సంవత్సరాలు మాత్రమే అవుతుంది. కాని వారు తమ విశ్వాసంలో అభివృద్ధి చెందుతూనే పోయారు. ఇది అల్లాహ్ తాలా యొక్క ఉనికి తప్ప మరేవరు కూడ ఈ విధముగా వారి విశ్వాసాన్ని పటిష్టం చేయలేదు.

ఒకవైపు అహ్మదియ్యత్ పట్ల వ్యతిరేకత ఉన్నప్పటికి కూడ విశ్వాస పటిష్టతకు చెందిన దృశ్యాలను మనం చూస్తూనే ఉన్నాము. మరోవైపు అల్లాహ్ తాలా ప్రజలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించుటకు వారి మనస్సులను తెరుస్తున్న విధానంలు కూడ అధికముగా కనిపిస్తునే ఉన్నాయి. హుజూర్ (అ) ఇలా తెలిపారు. ఇది అన్వేషించే సమయం. కావున అన్వేషణలు ప్రారంభించండి. అల్లాహ్ తాలా కూడ మీకు సహాయంను అందిస్తాడు.

సెంట్రల్ ఆఫ్రికాలో యలోకే అనే ఒక గ్రామము ఉన్నది. అక్కడి ముఅల్లిమ్ గారు ఇలా తెలిపారు. మేము ప్రచారం కోసం వెళ్ళాము. అక్కడ సుమారు 150 మంది మా ప్రచార కార్యక్రమాలను వినడానికి కూర్చొని ఉన్నారు. మరల ఇలా తెలిపారు. మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆగమనంకు చెందిన అనేక సంకేతాలను గూర్చి ఉపన్యసించాము. ఆ తరువాత ప్రశ్నోత్తరాల కార్యక్రమము కొనసాగింది. అక్కడి సెంట్రల్ ఇమాం సామస ఉమర్ గారు మాట్లాడుటకు అనుమతి తీసుకొని తన అభిప్రాయాన్ని వ్యక్తపర్చుక్రమంను **జాఅల్ హఖ్ఖు వ జహఖల్ బాతిలు ఇన్నల్ బాతిల కాన జహూఖ** (బనీ ఇస్రాయీల్:82) అనే సూక్తితో ప్రారంభించాడు. ఆ తరువాత మరల ఇలా అన్నారు. మీరు అందించిన సందేశంను గూర్చి మేము గతంలో ఎన్నడు కూడ వినలేదు. మేము ఆలోచించలేదు. అల్ హందులిల్లాహ్ కాని ఈ రోజు మా గ్రామానికి సత్యం వచ్చింది. ఇమాం మహ్ది అలైహిస్సలాం అవతరించినప్పుడు వెంటనే వారిని స్వీకరించాలని ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు. ఈ రోజు నేను మరియు నా 40 మంది మిత్రులు అందరం కలిసి అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌లో చేరుతున్నాము అని ప్రకటించారు. మరల ఇలా అభ్యర్థించుకున్నారు. అల్లాహ్ మమ్ములను ఈ సత్యంపై స్థిరముగా ఉండు భాగ్యాన్ని కల్పించుగాక!. ఇలా ప్రజలు జమాఅత్‌లో చేరుతున్నారు.

మరల అల్లాహ్ తాలా వ్యతిరేకులను ఏ విధముగా జమాఅత్‌లో చేర్చుతున్నాడో, అందుకు తగిన అసంఖ్యాకమైన సంఘటనలు గలవు.

మాలికి చెందిన కోలికవ్‌రొ అనే రీజన్ ఉన్నది. ఆ ప్రాంతంలో నమ్మా అనే ఒక గ్రామం ఉన్నది. మరల ఇలా తెలిపారు. ఈ సంవత్సరం అక్కడి కోలికోరొ జమాఅత్ సభ్యులు తమ రీజన్ స్థాయిలో జల్సా నిర్వహించుకున్నారు. అందుకు ముందుగానే రేడియో ప్రకటనలు చేశారు. ఆ గ్రామం దూరంగా ఉండడం వలన కొన్నిసార్లు సరిగ్గా వినబడుతుంది, కొన్ని సార్లు సరిగ్గా వినబడదు. కాని ఆ రోజులలో రేడియో కార్యక్రమాలకు ఆ గ్రామస్థులకు వినిపించాయి. అహ్మదియేత ముస్లిం మిత్రుడు సిద్దీఖ్ జరాఅ గారు ఆ కార్యక్రమాలను విని జల్సాలో పాల్గొనాలని నిర్ణయించుకున్నాడు. అతనితో పాటు అతని ఒక మిత్రుడు కూడ ఉన్నాడు. అతడు అహ్మదీయుల కార్యక్రమాలను వినకూడదని పదే పదే అడ్డుకునేవాడు. అహ్మదీయుల కార్యక్రమాలను వినకూడదు. విన్నచో నీవు కూడ మార్గభ్రష్టుడవు అవుతావు అని పదే పదే అడ్డుకునేవాడు. మొత్తానికి సిద్దీఖ్ గారి ప్రోద్భల్యంతో ఆ ఇద్దరు మిత్రులు జల్సా కార్యక్రమాలను వినడానికి 80 కిలోమీటర్ల దూరంను ప్రయాణించి వచ్చారు. ఆయా గ్రామాలలో రహదారులు సరిగ్గా ఉండవు. మొత్తానికి అడుగుతూ, తెలుసుకుంటూ జల్సా కంటే రెండు రోజుల ముందే జల్సా ప్రాంగణానికి చేరుకున్నారు. స్థానిక సదర్ గారు మరియు జమాఅత్ సభ్యులు వారికి ఆతిథ్యంను అందించారు. జల్సా కంటే ముందే వారికి అహ్మదియ్యత్‌ను గూర్చి పరిచయం చేశారు. జల్సా రోజులలో వారు ఉపన్యాసాలను చాలా శ్రద్ధగా విన్నారు. సామూహికముగా తహజ్జుద్ నమాజ్ సల్పినారు. జమాఅత్ సభ్యుల మధ్య ఉన్నటు వంటి పరస్పర ప్రేమానురాగాలను, అభిమానాలను చూశారు. చాలా ప్రభావితులైనారు. జల్సా చివరిలో వారిని అతిథులుగా తమ అభిప్రాయాలను తెలియపర్చమని వేదికపైకి ఆహ్వానించారు. అందుకు వారు జరిగినదంతయు తెలిపారు. ఆపై అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నట్లుగా ప్రకటించారు. వెంటనే తన మిత్రుడు ఏదో విషయం తెలుపుటకు ప్రయత్నించగా అతడే ఇలా తెలిపాడు. నిజానికి నేను నా మిత్రుడికి అహ్మదియ్యత్ పట్ల చెడు అభిప్రాయాన్ని ఏర్పర్చుటకు వచ్చాను. కాని ఇప్పుడు నేనే అహ్మదియ్యత్ పట్ల ఆకర్షితుడిని అయ్యాను మరియు అహ్మదియ్యత్‌ను స్వీకరించాను.

కాంగో బ్రెజావిల్ కూడ ఆఫ్రీకా ఖండానికి చెందిన ఒక దేశం. సీరీల్ అనే యువకుడు 12వ తరగతి వరకు చదువుకున్నాడు. ఒక గ్రామానికి చెందిన క్రైస్తవ మిషనరీ నుండి క్రైస్తవ బోధనలను నేర్చుకోవడం ప్రారంభించాడు. ఆ మిషనరీ బోధనల తరువాతనే అతడు చర్చ్ ఆధారముగా యునివర్సిటీకి వెళ్ళవలసి ఉండెను. ఆ క్రమంలోనే అతనితో ఆ ప్రాంతీయ ముబల్లిఘ్ గారు కలిసారు. ఆ యువకునికి జమాఅత్‌ను గూర్చి తెలియజేయడం ప్రారంభించాము. అహ్మదియ్య జమాఅత్ వద్ద ఆధారాలు అతని వద్దగాని మరియు అతను పాఠాలు నేర్చుకుంటున్న మిషనరి వద్దగాని లేవని అతడు గ్రహించాడు. ఆ విధముగా అతడు క్రైస్తవ మిషనరీగా మారుటకు బదులుగా బైఅత్ చేసి అహ్మదియ్య జమాఅత్‌లో చేరినాడు. ఇప్పుడు ఒక ప్రచార కర్తగా అహ్మదియ్యత్‌ను ప్రచారం చేస్తున్నాడు.

సెనిగాల్‌కు దేశంలో తంబాకోండా అనే రీజన్ ఉన్నది. అక్కడి ఒక ప్రాంతంలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఇలా తెలిపారు. ఆ ప్రాంతంలో కొన్ని సంవత్సరాల క్రితం ఒక వ్యక్తి తన భార్యపిల్లలతో కలిసి అహ్మదియ్యత్‌ను స్వీకరించాడు. కాని గ్రామస్థులు వ్యతిరేకించసాగారు. ఆ సంవత్సరం ఆ గ్రామానికి చెందిన సర్పంచ్‌ను మరియు ఇమాంను పదే పదే కలిసి ప్రచార కర్యక్రమాలను నిర్వహించడం జరిగింది. చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి మస్జిద్ ఇమాంలను మరియు సాధారణ ముస్లిం ప్రజలను కూడ అట్టి కార్యక్రమాలకు ఆహ్వానించడం జరిగింది. ముఅల్లిమ్‌లు ఇస్లాం యొక్క ప్రస్తుత పరిస్థితులను గూర్చి, మసీహ్ మౌవూద్ ఆవశ్యకతను గూర్చి, నేటి కాలంలో ఇమాం మహ్దిం అవసరం ఉన్నదా? లేదా? అనే అంశంను గూర్చి, మసీహ్ మౌవూద్ ఆగమనం మరియు ఇస్లాం అభివృద్ధిలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్ పాత్ర అనే అంశాలపై ఉపన్యాసాలు చేశారు. ఆ తరువాత ప్రశ్నోత్తర కార్యక్రమాలు జరిగాయి. సమీప గ్రామాల నుండి వచ్చిన ప్రజలు వారు అహ్మదియ్యత్‌ను గూర్చి ప్రక్క దేశమైన గాంబియాలో విన్నట్లుగా, కాని అహ్మదియ్యత్ యొక్క సిద్ధాంతాలను గూర్చి తెలుసుకోలేదని, ఈ రోజు ఈ జల్సాలో అహ్మదియ్య సిద్ధాంతాలను గూర్చి ఇంత స్పష్టముగా తెలుసుకున్న తరువాత ఎలాంటి ప్రశ్నోత్తరాలు లేకుండానే అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నట్లుగా తెలిపారు. ఆ తరువాత ఆ గ్రామానికి చెందిన ఇమాం గారు నిలబడి అహ్మదియ్యత్ యొక్క సత్యతను గూర్చి తెలిపాడు. ఆ తరువాత గ్రామీణ ఇమాం తన కుటుంబ సభ్యులతో కలిసి అహ్మదియ్యత్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఆపై ఇలా అన్నాడు. ఇక్కడ ఉన్నటు వంటి వారందరిలో ఎవరికైన ఏమైన సందేహాలు ఉన్నచో వారు ఇక్కడే ప్రశ్నించవచ్చునని, తరువాత

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)*

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబీహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)*

ఎలాంటి సాకులు చెప్పవద్దని తెలిపారు. ఆ తరువాత ఆ కార్యక్రమములో పాల్గొన్న వారందరు తమ తమ కుటుంబ సభ్యులతో కలిసి అహ్మదియ్యత్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ విధముగా అల్లాహ్ తాలా ఒక్కొరిని పట్టుకొని తీసుకవస్తున్నాడు.

సంయుక్త రష్యా దేశాలలో ఒకటైన అజ్బకిస్తాన్‌లో ముస్లిమౌ మన్సూర్ అనే ఒక నూతన అహ్మదీయుడు ఉన్నారు. ఇలా తెలిపారు. గతంలో నేను ఇమాం అబూ హనీఫా అభిమతానికి చెందినవాడిని. ఒకరోజు నా మిత్రుడు ఒకరు అరబి నేర్చుకోవడం కోసం నన్ను ఒక అహ్మదీ ఉపాధ్యాయుడి వద్దకు తీసుకవెళ్ళాడు. నేను అరబి నేర్చుకోవడంతో పాటు నా ఉపాధ్యాయుడిని ఇస్లాంకు చెందిన విషయాలను గూర్చి అడిగి తెలుసుకునేవాడిని. నాకు లభించే సమాధానాల వలన నా మనస్సు సంతృప్తి చెందినది.

ఒకవేళ సరైన సమాధానములు కావల్సినచో, మనస్సును సంతృప్తి పర్చునట్టి లాజిక్‌తో కూడిన సమాధానాలు కావల్సినచో, వాస్తవాలు కావల్సినచో అన్నియు అహ్మదియ్య జమాఅత్ వద్ద కాకుండా మరెక్కడ లభించవు. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారే ఈ సమాధానాలను నేర్పించారు. వాటిని వివరముగా తెలియజేశారు.

మరల ఇలా తెలిపారు. ఈ సమాధానాలు ఎక్కడి నుండి లభించాయి? అని నేను వారిని అడుగగా, ఈ సమాధానాలకు మూలం ఎవరు? మొదట ఎవరు ఇలాంటి సమాధానాలను ఇచ్చారు? అని అడిగి తెలుసుకోగా మా ఉపాధ్యాయుడు మాకు అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి పరిచయం చేశాడు. ఇలా తెలిపాడు. నా మనస్సు ముందు నుండే సంతృప్తి చెందియున్నది. కావున నేను బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరిపోయాను. అల్లాహ్ తాలా ఈ మార్గంలో నన్ను స్థిరముగా ఉండునట్లు తీర్చిదిద్దమని నా కోసం దుఆలు చేయండి.

అల్లాహ్ తాలా కేవలం ప్రజలపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యతను బహిర్గతము చేయడమే కాకుండా అహ్మదియ్య ఖిలాఫత్ వ్యవస్థతో తన సహాయ సహకారపు దృశ్యాలను కూడ మనకు చూపిస్తున్నాడు. కలల ద్వారా ముందు నుండే వారికి పటిష్టమైన విశ్వాసాన్ని అనుగ్రహిస్తున్నాడు.

సెనిగాల్ దేశంలో తాంబగొండా రీజన్ ఉన్నది. అక్కడి ముఅల్లిమ్ గారు ప్రచార పర్యటనపై వెళ్ళారు. ఇలా తెలిపారు. ముఅల్లిమ్ గారు అక్కడ ప్రచారం ప్రారంభించారు. జమాఅత్‌ను గూర్చి పరిచయం చేశారు. ఒక మిత్రుడు ముహ్మద్ జియాలు గారు మీరు అహ్మదియ్య జమాఅత్‌కు చెందినవారా? అని అడిగాడు. అందుకు ముఅల్లిమ్ గారు అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు జియాలు గారు ఇలా తెలిపారు. నిన్నటి రాత్రియే నేను ఒక కలను చూశాను. ఒక వ్యక్తి నా కలలోకి వచ్చి నాతో ఇలా అన్నాడు. ఇస్లాంలో ఉన్నటు వంటి అన్ని వర్గాలలో అహ్మదియ్య ముస్లిం వర్గమే సత్యమైనది. సరైన ఇస్లాంను ప్రవేశపెట్టుచున్నది. కావున నీవు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించుము. మరుసటి రోజే మీరు వచ్చారు. మొత్తానికి అతనికి కొంత సత్యం అర్థమైనది. నమ్మకం కుదురింది. ముఅల్లిమ్ గారు అతనికి తన ఫోన్‌లో ఉన్నటువంటి ఖులఫాల ఫోటోలను చూపించారు. నా ఫోటో కూడ చూపించారు. అందుకు ఆ వ్యక్తి వీరే నా కలలో కనిపించారు. నేను అహ్మదియ్య జమాఅత్ ఖలీఫాను అని చెప్పారు అని తెలిపాడు. ఈ ఘటనను విన్న తరువాత అతని కన్నులు ఆనందభాష్పాలను కార్చాయి. అక్కడే అతడు తన కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో ఉత్సాహంతో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరుతున్నట్లుగా ప్రకటించారు. ఇప్పుడు అతడు కూడ ప్రచారం చేస్తున్నాడు.

మరల కల ద్వారనే అహ్మదియ్యత్‌ను స్వీకరించు ఒక ఘటన. కాంగో కోన్షాసా పూర్తిగా ఒక వేరు దేశం. కొన్ని వందల మైళ్ళ దూరంలో ఉన్నది. ఆ దేశంలోని ఒక గ్రామానికి బాసిం మునీర్ గారు సదర్‌గా ఉన్నారు. క్రైస్తవత్వం నుండి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఇలా తెలిపారు. జమాఅత్‌కు చెందిన ముబల్లిఘ్‌లు ఈ ప్రాంతానికి ప్రచారం కోసం వచ్చినప్పుడు నేను ఇస్లాంను ఉగ్రవాద మతంగా భావించేవాడిని. ముస్లిమేతరులలో ఇస్లాంను గూర్చి ఇలాంటి దుష్ప్రాచారమే ఉన్నది. కాని అహ్మదియ్య ముబల్లిఘ్‌లు పరిచయం చేస్తున్న ఇస్లాం నాకు విన్నూతనంగా కనిపించసాగింది. క్రైస్తవం వలన నేను చాలా అలసిపోయాను. వీటి అన్నింటిని చూసి నేను చాలా ఆందోళన చెందసాగాను. ఈ క్రమంలోనే నేను ప్రార్థన చేశాను. ఆ క్రమంలోనే ఒక రాత్రి నేను ఒక కలను చూశాను. ఒక మహాత్ముడు వచ్చినాతో ఇలా అన్నారు. వారిని వదిలివేసి ఇటు వైపు రండి. ఈ కలకు అల్లాహ్ తాలా నాకు నచ్చజెప్పిన అర్థమేమనగా, క్రైస్తవంను విడనాడి అహ్మదియ్యత్‌ను స్వీకరించుము. కావున నేను బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరిపోయాను.

ఆఫ్రీకాలో చాడా అనే ఒక దేశం ఉన్నది. ఆ దేశంలో కూడ ఒక ఘటన జరిగింది. అబ్దుల్లాహ్ ముహమ్మద్ మూసా గారు అరబి తెగకు చెందిన వారు. ఇలా తెలిపారు. మా ప్రాంతపు ముబల్లిఘ్ ఇంచార్జ్ గారు ఇలా వ్రాసారు. కొన్ని నెలల క్రితం మన ప్రాంతీయ ముఅల్లిమ్ గారు వారిని కలిసారు. ముఅల్లిమ్ గారు హ్యూమానిటి ఫస్ట్ కార్యక్రమములో భాగంగా వారి ప్రాంతానికి వెళ్ళారు. ముఅల్లిమ్ గారు రెండవ సారి వారి ప్రాంతానికి వెళ్ళినప్పుడు వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచన అరబి అనువాదం చేయబడిన ఇస్లాం తత్వజ్ఞానంను చదవడానికి ఇచ్చారు. కొన్ని వారముల తరువాత అబ్దుల్లాహ్ గారు చాడా దేశపు రాజధానికి వచ్చి మన ముఅల్లిమ్ గారితో సంప్రదింపులు జరిపారు. మసీహ్ మరణంను గూర్చి ప్రశ్నలు అడిగారు. ఇలా అన్నారు. మసీహ్ సజీవంగా ఉన్నారని నేను చాలా మంది ఉలమాల ద్వారా విన్నాను. కాని ఎవరు కూడ సంతృప్తికరమైన సమాధానాలను ఇవ్వలేదు. రాత్రివేళ ముఅల్లిమ్ గారి వద్దనే బస చేశాను. రాత్రి మొత్తం అహ్మదియ్యజమాఅత్ మరియు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి ప్రశ్నలు అడుగుతూనే ఉన్నాను. అల్లాహ్ తాలా దుఆలు చేస్తున్నాను. ఓ అల్లాహ్! నాకు మార్గదర్శకం చేయుము. ఉదయం ఫజర్ నమాజ్ తరువాత కొంత సమయం కోసం నిద్రించాను. అనుకోకుండా మేల్కొన్నాను. ముఅల్లిమ్ గారితో ఇలా అన్నాను. నేను పడుకున్నప్పుడు కలలో ఈ శబ్దమును విన్నాను. యాతి మ్మిమ్ బఅది ఇస్ముహూ అహ్మద్ (అస్సఫ్:7) ముఅల్లిమ్ గారు ఈ సూక్తిని గూర్చి విడమర్చి తెల్పుచూ ఇందులో అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపకుల సత్య నిదర్శనంనకు ఆధారం అని అన్నారు. అందుకు అబ్దుల్లాహ్ గారు ఇలా అన్నారు. అల్లాహ్ తాలా నాకు మార్గదర్శకం చేశాడు. అతడు అరబి వ్రాయగలడు, చదవగలడు. మొత్తానికి వారు ఇలా తెలిపారు. ఈ సూక్తికి ఇదొక అర్థం కూడ ఉన్నది. కావున వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు.

మార్షల్ హైలాండ్ పూర్తిగా అమెరికాకు చెందిన ఒక ద్వీపం. అక్కడి ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు. హర్మన్ లాజర్ గారు ఒక కాలేజీలో బోధించేవారు. ఖుర్ఆన్ కరీంకు చెందిన ఒక సూక్తిని మార్షల్ భాషలోకి అనువాదించవలసిన అవసరం వచ్చింది. ఈ క్రమంలో ముబల్లిఘ్ గారు వారిని సంప్రదించారు. అనువాదం కోసం వారి వద్దకు వెళ్ళినప్పుడు ఆ పంక్తి ఖుర్ఆన్ కరీం సూక్తి అని వారికి తెలిసినప్పుడు వారు చాలా భయపడ్డారు. వారి కొరకు ఇస్లాం పూర్తిగా ఒక క్రొత్త ధర్మం. వారు ఇలా అన్నారు. ఏ మతానికి చెందిన ఏదైన పంక్తిని అనువాదం చేయాలన్నచో భయం వేస్తుంది. ప్రత్యేకించి బైబిల్ మరియు ఖుర్ఆన్ కరీం మధ్యలో చాలా విభేధాలున్నాయి. మొత్తానికి వారు అనువాదం చేసి ఇచ్చారు. మరల ఇలా తెలిపారు. కొన్ని నెలల తరువాత నేను వారి నుండి మార్షల్ భాషను నేర్చుకోవడం ప్రారంభించాను. వారు ఆ భాషను నేర్పించడం కోసం మస్జిద్‌కు వచ్చేవారు. ఈ క్రమంలోనే వారితో అనేక సార్లు ఇస్లాంను గూర్చి చర్చించడం జరిగింది. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను పరిచయం చేయడం జరిగింది. ఫలితముగా వారు ఇస్లాం బోధనలను గూర్చి మంచి అభిప్రాయాన్ని ఏర్పర్చుకున్నారు. ఇంకా చాలా కాలం గడవకముందే నేను మార్షల్ హైలాండ్ ముబల్లిఘ్‌కు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైcహిస్సలాం గారి పుస్తకం " మా బోధనలు" ను మార్షల్ భాషలో అనువాదించాలని సందేశాన్ని పంపించాను. ఎందుకనగా నూతన అహ్మదీయుల శిక్షణ కొరకు చాలా ఆవసరం. ఇలా తెలిపారు. ఈ విషయంలో నేను లాజిర్ గారిని సంప్రదించాను. వారు సహాయం చేయడం కోసం సిద్ధమైనారు. మరల ఇలా తెలిపారు. అప్పటికే వారిలో ఇస్లాం పట్ల ఉన్నటువంటి ఆలోచనలు పూర్తిగా మారిపోయాయి. ఈ సారి వారే స్వయముగా తన ఉధ్యోగ సమస్యను గూర్చి తెలియజేశారు. మరల నేను వారి కోసం దుఆ చేయమని చెప్పాను. కాని ఈసా అలైహిస్సలాం పేరుతో కాకుండా. అల్లాహ్ తాలా సన్నిధిలో దుఆ చేయండి అని చెప్పాను. కావున వారు దుఆలు చేస్తుండేవారు. కొన్ని వారములు గడిచిన తరువాత మినిష్టర్ ఆఫ్ కల్చర్ ఒక నూతన డిపార్టుమెంట్‌ను ప్రారంభించి వారికి ఫీల్డ్ ఆఫీసర్‌గా బాధ్యతలు అప్పగించారు. వారు ధరఖాస్తు చేసుకున్న చోట వెంటనే వారికి ఉధ్యోగం లభించింది. లాజిర్ గారు ఇలా తెలిపారు. నేను ఎప్పుడు దుఆ చేసిన నా మనస్సులో హజ్రత్ ఈసా అలైహిస్సలాం పేరు రాకుండా అడ్డుకోని అల్లాహ్ తాలా పేరుతో దుఆ చేసేవాడిని. కొంత కాలం తరువాతనే వారికి ఉ

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్
SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA

ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

ధ్యోగం లభించింది. దుఆల ఆమోధిత సంకేతమును చూసి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పదాలను చదివిన తరువాత లాజిర్ గారు బైఅత్ చేశారు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకం "మా బోధనలు" కూడ మార్షల్ భాషలో అనువాదించడం పూర్తి అయినది.

అల్లాహ్ తాలా ప్రజల మనస్సును ఏ విధముగా ఇస్లాం మరియు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలం వైపు త్రిప్పుచున్నాడో చూడండి. క్రైస్తవ ధర్మం ప్రపంచంలో తమ పతాకంను ఎగరవేస్తామని ప్రచారం చేసుకుంటుంది. కాని నేడు క్రైస్తవులే హ్రజత్ ముహ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం క్రిందికి వస్తున్నారు. వీటన్నింటిని చూసిన తరువాత కూడ పేరుమోసిన ఉలమాలు, మతాగుత్తాధిపతుల కన్నులు ఇంకా తెరుచుకోవడం లేనిచో ఇక వారి వ్యవహారం అల్లాహ్‌యే చూసుకొనును.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అల్లాహ్ తాలా ఇస్లాం సందేశాన్ని ప్రపంచ నలుమూలలకు వ్యాపింపజేయడం కోసం అహ్మదియ్య జమాఅత్ ద్వారా చేబడుతున్న కార్యక్రమాలను అతడు ఇన్షా అల్లాహ్ తాలా వ్యాపింపజేస్తాడు, విస్తరింపజేస్తాడు. విజయవంతం చేస్తాడు. దేవుని ఇట్టి కార్యమును ఎవరు కూడ అడ్డుకోలేరు. కాని ప్రతి అహ్మదీయుడు ఇక్కడ అర్థం చేసుకోవలసిన విషయం ఏమిటనగా కేవలం హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రకటనలను విశ్వసించినంత మాత్రమును సరిపోదు. నిజానికి తమలో కూడ ఒక పవిత్రమైన మార్పును అది కూడ అల్లాహ్ తాలా పంపిన బోధనలకు అనుగుణముగా ఏర్పర్చుకోవాలి. అది ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ (సాంప్రదాయం) పై నడుచునట్టి ఆచరణాత్మక రూపం. ఇది సాధ్యమనప్పుడడే మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులము కాలగము. అల్లాహ్ తాలా మనకు ఇట్టి భాగ్యమును కల్పించుగాకా!.

ఫలస్తీనీయుల కోసం దుఆలు చేయండి. వారిపై చేస్తున్న దౌర్జన్యం నుండి వారికి అల్లాహ్ తాలా మోక్షాన్ని ప్రసాదించుగాకా!. నిత్యవసర వస్తువులను చేరవేయడం కోసం ఇప్పుడు కొన్ని రోజుల వరకు యుద్ధాన్ని నిలిపి వేస్తామని ప్రకటనలు చేస్తున్నారు. కాని ఆ తరువాత ఏమి జరుగుతుందో. సహాయం చేసిన తరువాత మరల హత్యలు ప్రారంభిస్తారు. ఇజ్రాయిల్ ప్రభుత్వపు ఉద్దేశాలు చాలా భయంకరముగా కనిపిస్తున్నాయి. ఎందుకనగా వారి ప్రభుత్వానికి చెందిన ఒక ప్రముఖ మంత్రిత్వ శాఖ మంత్రి రెండు మూడు రోజుల క్రితం ఒకవేళ ఈ విరామం తరువాత వెంటనే యుద్ధం ప్రారంభించనిచో నేను ప్రభుత్వంను వీడుతాను అని ప్రకటన చేశాడు. ఇలాంటి ఆలోచనలు కల్గినవారు కూడ ఉన్నారు.

అగ్రదేశాలు సానుభూతికి చెందిన మాటలు అనేకం మాట్లాడుతుంటారు. కాని న్యాయం చేయాలని అనుకోవడం లేదు. ఈ విషయంపై దృష్టిని కేంద్రీకరించాలని భావించడం లేదు. వారికి అర్థం కావడం లేదు. యుద్ధం అక్కడి వరకే పరిమితమై ఉంటుందని అనుకుంటున్నారు. కాని వారి విజ్ఞావేత్తలు మాత్రం ఈ యుద్ధం కేవలం ఈ ప్రాంతానికే పరిమితమై ఉండదు, పరిధి దాటుతుంది, వారి దేశాల వరకు కూడ చేరుతుంది అని అంటున్నారు.

ముస్లిం దేశాలలు కూడ గొంతెత్తుతున్నాయి. సౌది రాజు ముసల్మానులందరు ఒకే గొంతుకగా మారాలని, ఒకే గొంతుక ఉండాలని, ఇందుకోసం ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని పిలుపు నిచ్చినట్లుగా తెలిసింది. ఒకవేళ నిజంగా ఈ ఆలోచనయే వచ్చినచో అల్లాహ్ తాలా వారి ఈ ఆలోచనను ఆచరణాత్మకముగా తీర్చుదిద్దుకొను భాగ్యాన్ని కల్పించుగాకా!. మొత్తానికి దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధను చూపండి.

నమాజ్ తరువాత కొన్ని జనాజ నమాజ్‌లను చదువించెదను. మొదటి ప్రస్తావన అబ్దుస్సలాం ఆరిఫ్ ముబల్లిఘ్ గారిది. 56 సంవత్సరాల వయస్సులో కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తాతా గారైన హాజి హసన్ ఖాన్ గారి ద్వారా వచ్చింది. హాజి హసన్ గారు 1937లో రెండవ ఖలీఫా గారి కాలంలో అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. మృతుని శ్రీమతి కూడ మృతి చెందారు. అల్లాహ్ తాలా వారికి ఇద్దరు కుమారులను అనుగ్రహించాడు. వారు ఇరువురు ఖుర్ఆన్ కరీంను కంఠస్థం చేశారు. వారిలో ఒకరు మురబ్బి కాగా మరొకరు జీవిత సమర్పితులు.

వారి కుమారుడు హాఫిజ్ అబ్దున్నయీమ్ మురబ్బి గారు ఇలా తెలిపారు. చాలా అభిమానించే మనస్సు గలవారు, ప్రేమతో శిక్షణనిచ్చేవారు, తమ పిల్లలనే ప్రేమగా చూసుకోకుండా చుట్టు ప్రక్కల ఉన్న పిల్లలందరిని కూడ చాలా ఆప్యాయతతో, అనురాగంతో చూసేవారు. ప్రజలతో కూడ చాలా ప్రేమపూర్వక అనుబంధాలు ఉండేవి. ఈ కారణం చేతనే చాలా మంది వారి మరణం విషయం తెలుసుకొని వచ్చారు. వారితో తమకు ఉన్నటువంటి అనుబంధాన్ని తెలిపారు. మరల ఇలా తెలిపారు : ఎన్నడు చెరిగిపోనంతగా మా మనస్సులో అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) మరియు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, ఖిలాఫతే అహ్మదియ్యత్ పట్ల ఎంతటి అభిమానాన్ని సుస్థిర పర్చినారు. అంతేగాకా మా పిల్లలకు కూడ ఈ విధముగానే తయారు చేయమని చెప్పారు. ఇలా తెలిపారు. మా తల్లిగారి మరణం పట్ల స్వయముగా వారు సహనాన్ని పాటిస్తూ మమ్ములను కూడ సహనంగా ఉండమని తెలిపారు.

మృతుని మురబ్బి మిత్రుడు రాజా ముబారక్ గారు ఇలా తెలిపారు. నేను వారి తోటి విద్యార్థిని. ఎక్కువ సమయం నేను వారితో జామిఅలో మరియు ఫీల్డ్‌లో కూడ గడిపాను. వారు ఒక దేవదూత స్వభావం గల వ్యక్తి. ఆరాధనలలో కూడ ఉన్నత ప్రామాణికంను, నిష్టాపరతలో కూడ గొప్ప ఉదాహరణను నెలకొలిపారు. నేను వారితో చాలా నేర్చుకున్నాను. చాలా గౌరవప్రదమైన భాషను మాట్లాడేవారు. ఆధారాలతో మాట్లాడేవారు. ఎప్పుడు ఎవరితో తగాద పడేవారు కాదు. ప్రజలే వారితో తగాద పడేవారు, వారిపై హద్దులు మీరేవారు. అయినా కూడ వారు ఎల్లప్పుడు సానుకూలంగానే వ్యవహరించేవారు. ఎన్నడు కూడ ఎవరిని అవమానించాలని, కించపర్చాలని ప్రయత్నించలేదు. ప్రతి ఒక్కరిని చాలా బాగా గౌరవించేవారు. ఇదే ఒక నిజమైన మురబ్బికి ఉండవలసిన ప్రత్యేకత. మరల ఇలా తెలిపారు. వారు ఎక్కడ సేవలందించిన వందలాది మందిలో ఖిలాఫత్ పట్ల అభిమానంను నింపినారు. ఎంతో శ్రద్ధతో ప్రజలకు శిక్షణలనిచ్చేవారు. వారు సేవలందించిన ప్రతి చోట నుండి వారి మరణంను తెలుసుకొని వచ్చారు. మురబ్బి గారిని గుర్తు చేసుకోని ఇక మా గ్రామ జమాఅత్ ప్రజలు అనాధలైనారని బోరున ఏడ్చారు. స్వయముగా చాలా మైళ్ళ వరకు వారు నడిచి వెళ్ళేవారు. 5 నుండి 10 కిలో మీటర్ల దూరం వరకు వారు నడిచే వెళ్ళేవారు. వారితో జమాఅత్ సౌకర్యంను ఏర్పాటు చేస్తున్నప్పుడు కిరాయి రిక్షాలో వెళ్ళవచ్చును కదా? అని అడిగినచో అందుకు వారు నేను జమాఅత్ నగదును కాపాడుచున్నచో మీకెందుకు ఇబ్బంది? అని ప్రశ్నించేవారు. కాలినడకనే తిరిగి వచ్చేవారు, మైళ్ళకొద్ది దూరం నడిచేవారు. అల్లాహ్ తాలా వారి స్థాయిని అంతస్థును పెంచుగాకా! ఇలాంటి గౌరవప్రదమైన, శ్రమించు మురబ్బిలను అల్లాహ్ తాలా జమాఅత్‌కు ఎల్లప్పుడు అనుగ్రహించును గాకా!. వారి కుమారులకు కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యాన్ని కల్గించుగాకా!.

రెండవ ప్రస్తావన ముహమ్మద్ ఖాసీం ఖాన్ గారిది. ప్రస్తుతం వీరు కెనడాలో ఉంటున్నారు. మాజి నాజిర్ బైతుల్ మాల్ ఖర్చ్‌గా సేవలందించారు. రిటైర్మెంట్ అయ్యారు. 83 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. నజీర్ అహ్మద్ ఖాన్ గారి కుమారుడు. మరియు ఖాజి ముహమ్మద్ నజీర్ లాయిపోరి గారి అల్లుడు. వారి కుమారుడు ముహమ్మద్ ఖాలిద్ గారు ఇలా తెలిపారు. వారికి నలుగురు ఖలీఫాల కాలంను చూసే భాగ్యం లభించింది. మూడవ ఖలీఫా గారి పూర్తి కాలం మొత్తం వారికి ప్రైవేట్ సెక్రటరి కార్యాలయంలో సేవ చేయు భాగ్యము లభించినది. ముజాహిద్ ఫోర్స్‌లో దేశానికి కెప్టెన్ స్థానంను చేపట్టి జమాఅత్‌కు సేవలందించు భాగ్యమును పొందారు. యుద్ధ సమయంలో ఫుర్ఖాన్ ఫోర్స్ కూడ ఏర్పాటు చేయబడింది. అందులో కూడ వీరు పని చేశారు. 5 పూటల నమాజ్, ఖుర్ఆన్ కరీం పారాయణంను క్రమం తప్పకుండా చేసేవారు. వారి సంతానానికి కూడ వీటిని అలవర్చుకోవాలని సూచించేవారు. సాధారణ తత్వం, నమ్మకంలో ఉన్నత ఉదాహరణను కల్గినవారు. వారి సంతానానికి ఎల్లప్పుడు ఖిలాఫత్‌తో అనుబంధమై ఉండాలని బోధించేవారు. ఖిలాఫత్ కొరకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండే సైనికుడి లాంటివారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా!, కరుణించుగాకా!. వారి సంతానానికి వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్గించుగాకా!.

మూడవ ప్రస్తావన జమాఅత్‌కు చెందిన ప్రముఖ కవి అబ్దుల్ కరీం ఖుదిసీ గారిది. కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుని కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తండ్రిగారైన మియాం అల్లాహ్ దత్తా గారి ద్వారా వచ్చింది. వారు 1934లో హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి






యల్లాహు తాలా అన్‌హు గారి చేతిపై బైఅత్ చేశారు. అహ్మదీయుడు అయిన తరువాత వారు జీవిత సమర్పితుల వలే జీవించారు. ఎల్లప్పుడు ప్రచారం చేసేవారు. చాలా కుటుంబాలను అహ్మదీయులుగా మార్చినారు. జీవతమంతయు జీవిత సమర్పిత స్పూర్తితో జమాఅత్‌కు సేవలందించారు.

మృతుని శ్రీమతి పేరు బుష్రా కరీం సాహెబా. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలీస్ రహ్మగారు వీరి నికా చదువించారు. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు. ఒక కుమారుడు అబ్దుల్‌కబీర్ ఖమర్ గారు మురబ్బి సిల్‌సిలా కాగా, ప్రస్తుతం రబ్వా జామిఅ అహ్మదియ్యలో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్నారు. స్వయముగా మృతుడైన ఖుద్సీ గారు కూడ జమాఅత్‌కు సేవలందించారు. 30 సంవత్సరాలుగా జమాఅత్ అహ్మదియ్య రచనా టౌన్ జిల్లా లాహోర్‌కు సెక్రటరి మాల్‌గా సేవలందించారు. అంతే గాకుండా వివిధ శాఖలలో కూడ సేవలందించారు. వారి కవిత్వం చాలా బాగుటుంది. చాలా ఎక్కువ కవితలను వ్రాసేవారు. వారి కవితల పుస్తకం కూడ ఉన్నది. వారి కవితలు పుస్తకరూపంలో ప్రచురించడం జరిగింది. మృతుడు చేసిన మరొక అసాధారణమైన సేవ ఏమిటనగా యా అయిన ఫైయిజిల్లాహి వల్ ఇర్ఫానీ పధ్యమును ఉర్దూ మరియు పంజాబీ భాషలలోకి అనువాదించారు. అంతేగాకుండా దుర్రే సమీన్‌లోని 313 పధ్యపంక్తులను పంజాబీలోకి అనువాదించారు.

మరల ఇలా తెలిపారు. ఒకానొక సమయంలో జమాఅత్ నుండి వేరు కావాలనే పిచ్చి వారికి పట్టింది. స్వయముగా వారే ఇలా వ్రాసారు. 1968లో తమ స్వగ్రామమైన కర్తోపండూరీ నుండి లాహోర్‌కు ఉధ్యోగం కోసం వచ్చారు. అక్కడికి చేరుకున్న తరువాత వారిలో సెక్యులర్ ఆలోచలనలు కలుగడం, వ్యాపించడం జరిగింది. నమాజ్‌లు చేసేవారు. కొన్ని సార్లు మస్జిద్‌కు వెళ్ళేవారు, మరికొన్ని సార్లు వెళ్ళక పోయేవారు. కొన్ని సార్లు జుమా నమాజ్ ఎక్కడెక్కడో చదువే వారు, కొన్ని సార్లు చదవకపోయేవారు. మరల ఇలా వ్రాసారు. ఒకరోజు శుక్రవారం రోజున ఒక మిత్రుడి ఇంటిలో విందు ఉండెను. ప్రక్కనే అహ్మదీయేతరుల మస్జిద్ ఉన్నది. అందులోకి జుమా నమాజ్ చదవడం కోసం వెళ్ళారు. వారు మౌల్వీల పరిస్థితులను గూర్చి వినిపించారు. నేటికి కూడ వారిది అదే పరిస్థితి. మౌల్వీ సగం జుమా ప్రసంగం మొత్తం షీజాన్ అనే పానియంకు వ్యతిరేకముగానే ఇచ్చారు. ఈ షీజాన్ పానియంను అహ్మదీయులు తయారు చేస్తారు, అహ్మదీయుల కంపెనీలలో తయారు అవుతుంది. మొత్తానికి మరల ఇలా తెలిపారు. మౌల్వీ అనేక అసత్యాలు చెప్పడమే గాకుండా ఆ పానియంలో రబ్వా మట్టిని కూడ కలుపుతారు అని చెప్పాడు. అనగా రబ్వాకు చెందిన మట్టి. దానిని షీజాన్ పానియంలో కలుపుతారు కావున ఆ పానియాన్ని అస్సలు త్రాగకూడదు అని తెలిపాడు. మృతుడు ఇలా తెలిపాడు. నేను ఆ మౌల్వీ ప్రసంగాన్ని విన్నాను. కాని నమాజ్ చదవకుండానే పరుగెత్తుకొని వచ్చాను. ఏమైంది? అని మిత్రుడు అడిగాడు. అందుకు వారు నీవు మౌల్వీ చెప్పిన అనవసర మాటలను వినలేదా? అని అడిగారు. అందుకు ఆ మిత్రుడు వాటిని వదిలి పెట్టు. వారు అలాగే మాట్లాడుతుంటారు. మొత్తానికి అన్నం తిని, బయటికి వచ్చాను. దారిలో ఒక దుకాణం వద్ద చూడగా ఆ మౌల్వీ షీజాన్ పానియాన్ని త్రాగుతు నిలబడ్డాడు. నేను సహనంను వహించలేక పోయాను. నేను మౌల్వీ ని ఇలా అడిగాను. మౌల్వీసాహెబ్ ఇప్పుడే మీరు షీజాన్ పానియాన్ని గూర్చి చాలా చెడుగా జుమా ప్రసంగాన్ని ఇచ్చివారు. ఇప్పుడు మీరే స్వయముగా త్రాగుతున్నారు?. అందుకు మౌల్వీ డాక్టర్ నాతో ఇతర కూల్‌డ్రింక్స్ త్రాగవద్దు, షీజాన్ మాత్రమే త్రాగవచ్చును అని సూచించాడు. ఇది చాలా స్వచ్ఛమైనది అందుకే నేను ఒక టానిక్‌గా భావించి త్రాగుతున్నాను అని చెప్పాడు. అప్పుడు నేను మరి రబ్వాలోని మట్టిని కలుపే విషయం ఏమిటి? అని అడిగాను. అందుకు మౌల్వీగారు చాలా గట్టిగా నవ్వి అలా కల్పించి చెప్పకపోయినచో మా వ్యాపారం ఎలా సాగుతుంది? అని అన్నాడు. మనపై వ్యాపారం ఆరోపణలు చేస్తుంటారు. కాని వారే వ్యాపారాలు చేస్తుంటారు. మొత్తానికి ఇలాంటి కథనాలు మృతుడు చాలా వ్రాసాడు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానంను కల్గి ఉండేవారు. అంతేగాకుండా తమ పిల్లలలో మరియు వారి పిల్లలలో ఈ అభిమానంను స్థిరపర్చుటకు చాలా ప్రయత్నించారు. నేను ముందుగా తెల్పినట్లుగా వీరు జమాఅత్‌లో ప్రముఖ కవి. ఈ ప్రత్యేకతనే చాలా గొప్పగా భావించేవారు. జమాఅత్ నిర్వహించే కవితల సమావేశాలలో కవితలను వినిపించేవారు. జమాఅత్ కోసం వారు అసంఖ్యామైన పద్యాలను వ్రాసారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా!, కరుణించుగాకా!.

తదుపరి ప్రస్తావన మియాఁ రఫీఖ్ అహ్మద్ గోందల్ గారిది. వీరు కూడ కొన్ని రోజుల క్రితం 81 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తాతాగారైన హజ్రత్ మియాఁ ఖుదాబక్ష్ నివాసం గోందాల్ ఆఫ్ కోట్ మోమిన్ గారి ద్వారా వచ్చింది. మియాఁ ఖుదా భక్ష్ గారు కుటుంబం మొత్తంలో ఒక్కరే అహ్మదీయులు . హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో ప్లేగ్ వ్యాది వ్యాపించినప్పుడు వీరికి కూడ కురుపులు లాంటివి వచ్చాయి. ఈ రోజు సంకేతాలను గూర్చి ప్రస్తావన కొనసాగుతున్నది. ఇక్కడ వారిది కూడ ఒక సంకేతమే. వారు దానికి చికిత్స చేయించుకోవడం కోసం భేహ్‌రా వెళ్ళుతుండేవారు. భేహ్‌రాలో వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ పదాన్ని చదివారు. " నా నాలుగు గోడల మధ్యలో చేరినవారు రక్షించ బడుతారు" . వారు వెంటనే ఇంటికి తిరిగి వచ్చారు. ఖాదియాన్‌కు వెళ్ళుతున్నాను అని చెప్పారు. వారు ఖాదియాన్ చేరుకున్న సమయానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్ ముబారక్‌లో వచ్చి కూర్చున్నారు. ఏదో వ్రాస్తున్నారు. వారు మాట్లాడాలని భావించారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్రాయడంలో నిమగ్నమై ఉన్నందున మాట్లాడలేక పోయారు. మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్రాయడం ముగించిన తరువాత వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తనను గూర్చి పరిచయం చేసుకున్నారు. ఆపై నేను మీ వాక్యంను అనగా ప్లేగ్‌వ్యాది నుండి రక్షించబడునట్టి వాక్యంను ఎవరైతే ఈ ఇంటి నాలుగు గోడల మధ్యలోకి చేరుతారో వారు ప్లేగ్‌వ్యాది నుండి రక్షించబడుతారు ను విన్న తరువాత మిమ్ములను కలవడానికి వచ్చాను అని తెలిపారు. మొత్తానికి అక్కడ సంభాషణలు జరిగిన తరువాత వారు బైఅత్ చేశారు. బైఅత్ చేసిన తరువాత వారి కురుపులు కూడ తగ్గిపోయాయి. ఈ ఘటనను కూడ వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యనిదర్శనంగా భావించేవారు. సత్య నిదర్శంగానే ప్రచారం చేసేవారు. మృతుడు మియాఁ రఫీక్ గోందల్ గారిని మరియు వారి కుమారుడిని ఒక సారి లాహోర్‌లో కొంత మంది విద్యార్థులు పట్టుకున్నారు. చాలా దారుణంగా కొట్టారు. ఆ విద్యార్థులు వారి కుమారుడిని కొట్టుతున్నప్పుడు వీరు ఇంట్లో నుండి బయటికి వచ్చి వారి కుమారుడిని కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వారికి చాలా గాయాలైనాయి. వారి ఒక భుజం కూడ విరిగి పోయింది. మొత్తానికి వారు జమాఅత్ కొరకు దెబ్బలు తిన్నారు. వీరు మలిక్ ఉమర్ అలీ ఖోఖర్ గారి అల్లుడు. మలిక్ ఉమర్ అలీ గారి మొదటి భార్య హజ్రత్ మీర్ ఇస్‌హాఖ్ రజి గారి కుమార్తె. మృతుడి భార్య హజ్రత్ మీర్ ఇస్‌హాఖ్ రజి గారి మనుమరాలు. వీరి సంతానంలో ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తేలు ఉన్నారు. ఒక కుమారుడు అమెరికాలో ఉన్నాడు. ఒక కుమార్తే రఫఅత్ సుల్తానా ఫజలే ఉమర్ ఆసుపత్రి రబ్వాలోని ప్రముఖ డాక్టర్ మషూద్ అహ్మద్ గారి శ్రీమతి.

మృతుని శ్రీమతి ఇలా వ్రాసారు. నమాజ్‌లు మరియు తహొజ్జుద్ క్రమం తప్పకుండా చదివేవారు. పేదవారి మంచి చెడులు చూసుకునేవారు. అల్లాహ్ తాలా మృతుడిని కరుణించుగాకా!, మన్నించుగాకా! వారి సంతానానికి వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!.

చివరి ప్రస్తావన అమెరికాకు చెందిన నసీమా లయిఖ్ గారిది. వీరు మాడల్ టౌన్ లాహోర్‌కు చెందిన అమరులు సయ్యద్ లయీఖ్ అహ్మద్ గారి శ్రీమతి. కొన్ని రోజుల క్రితం వీరు కూడ మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు భారతదేశంలోని భాగల్‌పూర్ ప్రాంతంలో జన్మించారు. వారి తండ్రి అబుల్ హసన్ గారు అహ్మదీయులు కారు. వారి తల్లి అమతుల్ విరాఅ గారు స్వయముగా బైఅత్ చేశారు. అహ్మదియ్యత్‌లో చేరినారు. ఆ కాలంలో చివరికి ఇలాగైన ఉండేవారు. అనగా ఒకవేళ మహిళలు బైఅత్ చేసినచో కొంత మంది భర్తలు సద్గుణంను, సభ్యతను కల్గిఉండేవారు. అందుకే వారు తమ మహిళలపై, భార్యలపై ఎందుకు బైఅత్ చేశావు? అని ఒత్తిడి తెచ్చేవారు కాదు. మొత్తానికి వారి తల్లి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఖిలాఫత్ పట్ల పటిష్ట అనుబంధం ఉండడం వలన వారి కుమార్తేల వివాహంను అహ్మదీయుల కుటుంబాలలో చేశారు. వారి సోదరీమణులందరు అహ్మదీయులు.

మృతురాలి కుమార్తే హమీరా గారు అమెరికాలో ఉన్నారు. వారు ఇలా తెలిపారు. జమాఅత్ మరియు ఖిలాఫత్ తో సంపూర్ణ అనుబంధాన్ని కల్గి యుండేవారు. తమ జీవితాన్ని ధార్మిక సేవ కోసం అంకితం చేశారు. జమాఅత్ పట్ల స్వచ్ఛమైన అభిమానంనకు, మానవత్వంనకు ప్రతీకగా నిలిచారు. వారి మనస్సు సానుభూతితో నిండియుండేది. ప్రత్యేకించి నిస్సహాయుల కోసం, తమ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రజల జీవితాలపై మంచి ప్రభావాన్ని వేయుటకు నిరంతరం కృషి చేసేవారు.

వారి మరొక కుమార్తే నజాహత్ గారు ఇలా తెలిపారు. వీరు ఇక్కడ యు.కేలోని వస్సాల్ ప్రాంతంలో ఉంటున్నారు. ఇలా తెలిపారు. చాలా స్వచ్ఛత, ఖిలాఫత్ పట్ల విధేయత, జమాఅత్ వ్యవస్థను అనుసరించడం వంటివి చాలా కట్టు దిట్టంగా చేసేవారు. ఎంతో ధైర్యవంతురాలు, నిజాన్ని నిర్భయముగా మాట్లాడేవారు. ఎన్నడు కూడ నిజాన్ని మాట్లాడడంలో వెనుకడు వేయలేదు. దురాచారాలు, చెడు కార్యకలాపాలను తీవ్రముగా వ్యతిరేకించేవారు. తమ పిల్లలకు కూడ ఈ విషయంలో ఎల్లప్పుడు సూచనలు చేసేవారు. అనగా ఒక అహ్మదీయ ముసల్మాను అన్ని రకాల చెడులు, అనర్థ పనుల నుండి దూరం ఉండాలి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. వారి జ్ఞాపకార్థం 4గురు కుమారులు, 4 గురు కుమార్తేలు ఉన్నారు. వారి ఒక కుమారుడు డాక్టర్, అమెరికాలో ఉంటున్నాడు. నా పర్యటన సమయంలో నాతోనే ఉన్నాడు. చాలా సేవా చేసేవాడు. అల్లాహ్ తాలా మృతురాలిని కరుణించుగాకా!, మన్నించుగాకా!, వారి సంతానానికి కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!.

# సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఉనికిని విశ్వసించడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు ఆశీర్వాదాలు

**ఉపన్యాసం : వార్షిక బహిరంగా సమావేశం ఖాదియాన్ 2023**

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో మానవ జన్మ యొక్క ఉద్దేశ్యాన్ని **వమా ఖలఖ్‌తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లి యఅబుదూన్** (జ్జారియాత్:57) అనగా మేము మానవులను మరియు జిన్నాతులను నన్ను ఆరాధించాలనే ఉద్దేశ్యంతోనే సృష్టించడం జరిగింది అని తెలిపాడు.

ఒకచోట ఇలా తెలిపాడు. **అల్లజి ఖలఖల్ మౌత వల్ హయత లి యబ్‌లువకుం అయ్యుకుం అహ్‌సను అమలా** (అల్ ములుక్: 3) అనగా అల్లాహ్ తాలాయే మరణాన్ని మరియు జీవితాన్ని సృష్టించిన వాడు. తద్వారా మీలో ఎవరు ప్రవర్తనలొఉత్తమమైన వారు అని అతను మిమ్మల్ని పరీక్షించ దలచాడు.

మరల ఇలాఅన్నాడు. **ఇన్నా హదైనాహు స్సబీల ఇమ్మా షాకిరన్ వ ఇమ్మా కఫూర** (సూరఅద్దుహర్ (76)" అనగా నిశ్చయముగా మేము వారికి సన్మార్గమునకు చెందిన మార్గదర్శకము చేశాము. ఎమైనప్పటికి (వారు) కృతజ్ఞతతో (నడవవచ్చును) లేదా కృతజ్ఞత రహితముగా నడవవచ్చును

మరొక చోట మానవునన్ని హెచ్చిరిస్తూ ఇలా తెలిపాడు. **అఫహసిబద్‌తుమ్ అన్నమా ఖలఖ్‌నాకుం అబసన్ వ్వ అన్నకుం ఇలైనా లా తుర్‌జ ఊన్** (మోమినీన్:116) అల్లాహ్ తాలా మానవ జాతిని ఉద్దేశించి ఇలా తెలిపాడు. మేము మిమ్ములను లక్ష్యరహితముగానే సృష్టించామని, మీరు ఎన్నటికి మా వద్దకు తిరిగి రారు అని మీరు భావిస్తున్నారా?.

పైన పేర్కొనబడిన సూక్తులన్నింటిలో అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా " అతడు మానవులకు సన్మార్గంవైపు మార్గదర్శకం చేసినట్లుగా" తెల్పుచున్నాడు. **ఇమ్మా షాకిరన్ వ్వ ఇమ్మా కఫూర** అనగా అతడు కృతజ్ఞుడైన దాసుడిగా మారి తన జీవితపు ప్రయాణాన్ని కొనసాగిస్తాడా? లేదా కృతజ్ఞత రహితుడై తన జీవితాన్ని కొనసాగిస్తాడా? అనేది ఇక మానవుని ఇష్టం.

కోట్లాది మంది ప్రజలు అల్లాహ్ తాలాకు కృతజ్ఞత వంతులైన దాసులుగా మారి తమ జీవితపు పరమార్థ సాధనవైపు వడివడిగా అడుగులు వేస్తున్నారు. కాని మానవజాతిలో కొంత మంది మాత్రం **కఫూర** అనగా కృతజ్ఞతరహితముగానే అట్టి మార్గంలో జీవనంను కొనసాగిస్తున్నారు. వారు గర్వం, అహంకారంతో కూడిన మార్గంలో నడుస్తూ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఉనికినే తిరస్కరిస్తున్నాడు. ఇలాంటి నాస్తికులకు మరియుకపటులకు సర్వశక్తిమంతుడైన అల్లాహు ఖుర్ఆన్ మజీద్‌లో ఈ విధముగా హెచ్చరించాడు. **వజరబలనా మసలన్c వ్వ నసియ ఖల్‌ఖలహు** (యాసీన్:79) మానవుడు మా ఉనికి గురించి మాట్లాడటం ప్రారంభించాడు కాని తన జన్మను మరచిపోతున్నాడు.

సయ్యిదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మానవజాతి మొత్తాన్ని ఉద్దేశించి ఇలా తెలిపారు. "తనకంటూ ఒక సృష్టికర్త ఉన్నాడని, అతడు అన్నింటిపై సర్వశక్తిని కల్గియున్నాడని ఇప్పటి వరకు తెలియని మానవుడు ఎంతటి దౌర్భాగ్యుడు. మనస్వర్గం మనదేవుడు, మనఅభిరుచులు మన దేవునిలోఉన్నాయి. ఎందుకంటే మేము అతనిని చూశాము మరియు అతనిలో అన్ని రకాల సౌభాగ్యములు గలవు. ప్రాణమిచ్చి సంపాదించినా ఈసంపదను తీసుకోవడం విలువైనదే, సర్వస్వాన్ని పోగొట్టుకుని సంపాదించినా ఈ ఆణిముత్యంను తప్పక కోనుగోలు చేయవలెను. ఓ అభాగ్యులారా! ఈ నీటి చెలిమవైపు పరుగెత్తండి, అది మీ దాహాన్ని తీరుస్తుంది. ఇది జీవితాన్ని ప్రసాధించు చెలిమ. ఇదే మిమ్ములను కాపాడుతుంది. నేను ఏమి చేయాలి? ఏ విధముగా ఈ శుభవార్తను ప్రజల మనస్సులో నాటదెను. ఇతడే మ ఈ దేవుడు అని ప్రజలకు తెలపడానికి నేను ఏ మద్దెల ద్వారా వీధులలో చాటింపు వేయవలెను. తద్వారా ఆలకించుటకు వారి చెవులు తెరుచుకొనుటకు నేను ఏ ఔషదం ద్వారా వారికి చికిత్స చేయవలెను. " (కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పేజి 21)

ప్రియమైన శ్రోతాలారా!. అల్లాహ్‌తాలా ఖుర్ఆన్ మజీద్‌లో అన్ని కాలముల వారికి ఈ విధముగా నచ్చజెప్పినాడు. అనగా వలా యుహీతూన బి షైయిన్ మ్మిన్ ఇల్‌మిహీ ఇల్లా బిమా షాఅ (బఖర: 256) ఓ మానవుడా నీవు అల్లాహ్ విజ్ఞానంను ఏ మాత్రం అంచనా వేయలేవు. కాని అల్లాహ్ తాలా స్వయముగా వ్యక్త పర్చుకున్నదే.

అతని అనుగ్రహం లేనిదే నీకు ఏ విషయంను తెలుసుకునే అవకాశం ఏదేని ఆవిష్కరణలు చేయు భాగ్యము లభించదు. అల్లాహ్ తాలా కోరుకున్నచో మాత్రమే సాధ్యమవును.

గత మూడు శతబ్ధాల నుండి అల్లాహ్ తాలా మానవజాతిలో ఒక వర్గానికి చెందిన వారికే పారిశ్రామిక రంగంలో పురోగతిని సాధించు సామర్థ్యాన్ని అందించాడు. కంప్యూటర్ సైన్స్, మెడికల్ సైన్స్ మరియు టెక్నాలేజికి చెందిన ఇతర రంగాలలో కూడ మానవులకు కొంత మేరకు సఫలీకృతమును అందించాడు. ఆయా ఆవిశ్కరణలు మరియు పారిశ్రామిక రంగంలో మానవ జాతికి చెందిన ఒక వర్గానికి ఎంతటి గర్వం ఏర్పడిందనగా వారు ఏకముగా అల్లాహ్ తాలా యొక్క ఉనికినే తిరస్కరించసాగారు.

ఇలాంటి మానవులను ఉద్దేశించి అల్లాహ్ ఈ విధముగా హితోపదేశం చేస్తున్నాడు.

قُلْ هَلْ نُنَبِّئُكُمْ بِالْأَخْسَرِينَ
أَعْمَالًا ۝ الَّذِينَ ضَلَّ سَعْيُهُمْ فِي الْحَيَاةِ الدُّنْيَا
وَهُمْ يَحْسَبُونَ أَنَّهُمْ يُحْسِنُونَ صُنْعًا ۝ أُولَٰئِكَ
الَّذِينَ كَفَرُوا بِآيَاتِ رَبِّهِمْ وَلِقَائِهِ فَحَبِطَتْ
أَعْمَالُهُمْ فَلَا نُقِيمُ لَهُمْ يَوْمَ الْقِيَامَةِ وَزْنًا ۝

(కాహఫ్: 104-106)

ఈ సూక్తులలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ సల్లల్లాహుఅలైహివసల్లం యొక్క మాధ్యమం ద్వారా, ప్రతి స్వచ్ఛమైన ముసల్మానుడికి ఈ సందేశాన్ని అందించడం జరిగింది. అనగా కర్మల ఆధారముగా అందరి కంటే అధికముగా నష్టపడు వారి వార్తను మేము మీకు తెలుపవలెనా? అని అడుగుము. వారి ప్రయత్నములన్నియు ప్రపంచ జీవిత కోరికలో మాయమైనవి. వారు ప్రారిశ్రామిక రంగములో నైపుణ్యమును చూపుచున్నారని వారు భావింతురు. తమ ప్రభువు సంకేతములను, అతని కలయికను నిరాకరించిన వారు వీరే. కనుక వారి కర్మలు వ్యర్థమయ్యెను. పునరుత్థాన దినము మేము వారికెట్టి ప్రాధన్యత నివ్వము.

ఈ సూక్తులలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఇలాంటి దాంబికులు మరియు నాస్తికులు, శాస్త్రవేత్తలు వివిధ రకాల ఆవిష్కరణలు చేసినవారు తమ తమ ఆవిష్కరణల వలన, పరిశోధనల వలన ఎంతటి అహంకారానికి గురైనారు అనగా వారే తమను సర్వంగా భావించుకోసాగారు. కాని అల్లాహ్ తాలా మాత్రం అలాంటి వారికి ప్రళయదినమున ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వబడదని స్పష్టముగా తెల్పుచున్నాడు. ఎందుకనగా వారు ఈ పరిశోధనలన్నింటిని మరియు ఆవిష్కరణలను అల్లాహ్ తాలా అనుగ్రహించిన సామర్థ్యముల మేరకు చేశారు. ఈ ఆవిష్కరణలు, పరిశోధనలు వారి దృష్టిని అల్లాహ్ తాలా వైపు మరల్చుటకు బదులుగా వారిలో అహంకారాన్ని, గర్వాన్ని కల్గింపజేశాయి. ఈ అహంకార పూరిత మానవులకు అందుకు తగిన శిక్ష విధించబడును.

ఇందుకు భిన్నముగా చూసినచో అల్లాహ్ తాలా యొక్క విశ్వాస దాసులు ఎప్పుడు ఏ విధమైన ఆవిష్కరణలు చేసిన వారు ముందుగా అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుతుంటారు. చాలా మంది ముసల్మాను శాస్త్రవేత్తలు ఉదా॥ అల్ హమ్‌యారి, ఇబ్రాహీం అల్ఫజారి ,జాబిర్ బిన్ హయాన్, ముహమ్మద్ అల్ఫజారి, యాకూబ్ బిన్ తారీఖ్, అల్ ఖవారజమి, అబ్దుర్రహ్మాన్ అస్సూఫీ, ఇబ్నుల్ హైషమ్, అల్ బేరూని, ఇబ్నే సీనా, అబ్దుర్రహ్మాన్ అల్ ఖజిని మరియు ప్రొఫేసర్ డాక్టర్ అబ్దుస్సలాం వంటి శాస్త్రవేత్తలు ఉన్నారు. వీరందరు అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించిన విజ్ఞానం ద్వారా చాలా అవిష్కరణలు చేశారు అనేక ఆవిష్కరణలకు పునాదులు వేశారు. వారు అన్ని రంగాలలో మార్గదర్శకత్వం కోసం సూత్రాలు మరియు చట్టాలను కనుగొన్నారు. వాటి ఆధారంగానే యూరోపియన్ శాస్త్రవేత్తలు మరింత పురోగతి సాధించారు.

ప్రియమైన శ్రోతలారా, మీరువిన్నట్లుగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఉనికిని విశ్వసించడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు ఆశీర్వాదాలు ఏమిటో కూడా ఈప్రసంగంలో వివరించడం నా ఉద్దేశం. ఈ క్రమంలో అల్లాహ్ తాలాయే స్వయముగా ఈ విధముగా తెల్పుచున్నాడు.

**వ ఇన్ త ఉద్దూ నిఅమత అల్లాహి లా తుహ్‌సూహా** (ఇబ్రాహీం: 35) అనగా మీరు అల్లాహ్ ఇచ్చిన ఆశీర్వాదాలు మరియు అనుగ్రహములను లెక్కించాలనుకుంటే, మీరు ఎప్పటికీ చేయలేరు.

వాస్తవంఏమిటంటే, ఒక్ వ్యక్తి అల్లాహు ను విశ్వసించడం వల్ల కలిగే ప్రయోజనాలను మరియు ఆశీర్వాదాలను లెక్కించాలనుకుంటే, ఏ వ్యక్తికి కూడ లెక్కించే స్థోమత లేదు.

ఈ కొద్ది సమయంలో కొన్ని ఆశీర్వాదాలను గూర్చి వివరిస్తాను. సర్వ శక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఉనికిపై విశ్వాసం మరియు నమ్మకం ఉన్న వ్యక్తి మరియు అతని సూచనల ప్రకారం తన జీవితాన్ని గడిపే వ్యక్తి, సర్వశక్తిమంతుడైన

అల్లాహ్ తెల్పినట్లుగా అతను మనస్సులో శాంతిని మరియు సంతృప్తిని అనుభవిస్తాడు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

**అల్లజీన ఆమనూ వ తత్‌మ ఇన్ను ఖులూబుహుం బిజిక్‌రిల్లాహి అలా బిజిక్‌రిల్లాహి తత్‌మ ఇన్నుల్ ఖులూబ్** (అర్రాద్:29)

అనగా విశ్వసించిన వారి , హృదయాలు అల్లాహ్ స్మరణతో సంతృప్తి చెందుతాయి, వినండి!. హృదయాలు అల్లాహ్ స్మరణతోనే సంతృప్తి చెందుతాయి మరియు వారు అల్లాహ్ యొక్క ప్రతి అభిష్టానికి సంతృప్తి చెందుతారు. మరియు ఇది వారి జీవితానికి ఆదర్శవంతమైన దృక్పథం అవుతుంది.

ఓప్రభూ! నీఅనుగ్రహమైనా, లేక నీ పరీక్ష అయినా
నీ సంతోషమే మా సంతోషంగా ఉంటాము.

వారి ప్రభువు వారితోసంతృప్తి చెందాలనే ఉద్దేశంతోనే వారి శోధన మరియు కృషి ఉంటుంది. వారు కూడా చాలా ఓర్పుతో కష్టాలను మరియు బాధలను సహిస్తారు. వారి ఉదాహరణ ఒక రాజు మరియు అతని సేవకుడిని పోలి ఉంటుంది. ఆ ఉదాహరణలో ఇలా చెప్పుకోవడం జరుగుతుంది. పురాతన కాలంలో ఒకరాజు వద్దకు పుచ్చకాయల బుట్టను తీసుకు వచ్చారని చెబుతారు. రాజు అనుకున్నాడు. నా సేవకుడు ఇంతవరకు నాకు చాలా సేవలు చేశాడు. ఈరోజు నేను అతనికి సేవ చేస్తాను. కావున ఆ రాజు పుచ్చకాయను కోసి తన సేవకులలో ఒకరికి ఇచ్చాడు, సేవకుడు దానిని తిన్నాడు. రాజు ఆ ముక్క రుచిగా ఉందా అని అడిగాడు. అందుకు సేవకుడు ఇలా సమాధానం ఇచ్చాడు. "చాలా బాగుంది." అలా ఆ రాజు గారు పుచ్చకాయలు కోసి సేవకునికి ఇస్తూ వచ్చాడు. ఆ సేవకుడు తింటూ ఉన్నాడు. చివరిగా రాజు గారు ఒక పుచ్చకాయ ముక్కను తినగా అది చాలా చేదుగా ఉంది. ఆ రాజు గారు సేవకున్ని పిలిచి ఇలా అడిగారు నేను పుచ్చకాయ తినగా అది చాలా చేదుగా ఉంది కానీ మీరు మాత్రం దానిని చాలా ఆనందంగా తిన్నారు. పైగా నేను అడిగినప్పుడు, చాలా బాగుంది' అని మీరు చెప్పారు." ఎందుకు అలా చేసారు?. అందుకు సేవకుడు ఇలా సమాధానం ఇచ్చాడు. "రాజు మీచేతి నుండి నాకు చాలా తీపి పదార్థాలు తినిపించారు. అలాంటప్పుడు ఈ రోజు ఆ చేత్తో ఒక్క చేదు పుచ్చకాయ తినవలసి వస్తే అది బాగాలేదని ఎందుకు చెప్పాలి?. అసలైన రుచి నాకు తినిపించే ఆచేతిలో ఉంది.

ఈ ఉదాహరణతో అర్థం చేసుకోవచ్చును. ఒక విశ్వాసి జీవితంలో అల్లాహ్ తాలా వైపు నుండి ఎదైన ఇబ్బంది వచ్చినట్లయితే, అతను దానిని ఓర్పుతో మరియు సహనంతో భరిస్తాడు. మరియు అతను నమ్మకం, విశ్వాసం పెంచుకున్న అల్లాహ్‌నే ఆ ఇబ్బందిని దూరం చేయమని దుఆలు చేస్తాడు. అంతేగాకా తన దైవం ఆ ఇబ్బందిని దూరం చేసిన తరువాత అసంఖ్యాకమైన అనుగ్రహాలను కురిపిస్తాడని ఆశిస్తాడు. ఎందుకనగా అల్లాహ్ ఈ విధముగా వాగ్దానం చేశాడు.

**ఇన్న మఅల్ ఉస్‌రి యుస్‌రా (సూరాఅన్షరాహ్: 06)**

మరోవైపు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఉనికిని విశ్వసించని కపటుడు మరియు నాస్తికుడు బాధలతో, కష్టాలతో, మరియు వ్యాధులతో తీవ్రంగా బాధపడుతుంటాడు. అతనికి సంతృప్తి మరియు శాంతి లభించదు. అతను రాత్రి నిద్రపోడు. శాంతి మరియు నిద్ర కోసం వారు మత్తు మరియు మాదక ద్రవ్యాలను ఉపయోగిస్తుంటారు. మరియు వారిలో కొందరు ఆత్మ హత్యలకు పాల్పడతారు. మరి కొందరు వారి మానసిక సమతుల్యతను కోల్పోతారు. ఎ ందుకంటే వారికి సంతృప్తి మరియు మనశ్శాంతి లభించు ఆధారం దొరకదు. నిరాశ నిసృహలతో మరణిస్తారు. **ఫఅతబిర్ యా ఉలిల్ అల్ బాబ్.**

రెండవ ప్రయోజనం: శ్రోతలారా! మరో విశేషం ఏమిటంటే, ప్రపంచంలో రెండు రకాల పిల్లలు ఉన్నారు. ఒకరు తల్లిదండ్రుల ప్రేమాప్యాయతలు ఉన్నవారు, మరొకరు అనాథలు. తల్లిదండ్రుల ప్రేమాప్యాయతలు ఉన్నవారు, వారికి ఏ అవసరం వచ్చిన తమ తల్లిదండ్రుల సన్నిధికి చేరుతారు. దయగల తండ్రి వారి ప్రతి అవసరాన్ని తీర్చుటకు ప్రయత్నిస్తాడు. కానీ తండ్రి లేని వారు తమకు అవసరం వచ్చినప్పుడు నిరాశ నిశృహలకు గురి అవుతుంటారు.

విశ్వాసులైన దాసులు మరియు అల్లాహ్ ఉనికిని తిరస్కరించే వారి ఉదాహరణలు కూడ పై విధముగానే ఉంటాయి. అల్లాహ్ తాలాను విశ్వసించువారు తమ సంరక్షకుడిపై మరియు తన దేవునిపై పూర్తి నమ్మకాన్ని కల్గియుంటారు. వారి విశ్వాసం అల్లాహ్ తాలా యొక్క ఈ వాగ్దానమును అనుసరించి ఉంటుంది.

**వఖాల రబ్బుకుం ఉద్‌ఊని అస్తజిబ్‌లకుం** (ముమిన్:61)

అనగా మీరు నన్ను పిలవండి. నేను మీ విన్నపాలను వింటాను.

మరల ఇలా తెలిపాడు. **వ ఇజా సఅలక ఇబాది అన్ని ఫ ఇన్ని ఖరీబున్ ఉజీబు దఅవత ద్దాఇ ఇజా ద ఆని ఫల్‌యస్తజీబూలీ వల్ యూమినూ బీ లఅల్లహుం యర్‌షుదూన్** (బఖర: 187) నా దాసులు నా గురించి నిన్ను అడిగినప్పుడు, నేను ఖచ్చితంగా సమీపంలోనే ఉన్నాను. అతను నన్ను పిలిచే అభ్యర్థి యొక్క ప్రార్థనకు నేను సమాధానం ఇస్తాను. అతను చేయవలసింది కేవలం నా ఆదేశాలను పాటించడం, నన్ను విశ్వసించడం. ఫలితముగా వారు మార నిర్దేశం చేయబడుతారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు.

مستقل رہنا ہے لازم اَے بشر تجھ کو سَدا
رنج وغم یاس و اَلم فکر و بلا کے سامنے
بارگاہِ ایزدی سے تو نہ یوں مایوس ہو
مشکلیں کیا چیز ہیں مشکل کشا کے سامنے
حاجتیں پوری کریں گے کیا تری عاجز بشر
کر بیاں سب حاجتیں حاجت روا کے سامنے

**సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌పై విశ్వాసం పెంచుకున్న వ్యక్తి స్వయంగా అల్లాహ్ రక్షణలోఉన్నట్లు భావిస్తాడు.**

అల్లాహ్ తాలా ఉనికిని విశ్వసించే వ్యక్తికి లభించే ఒక ప్రయోజనం మరియు ఆశీర్వాదం ఏమిటంటే, అతను ప్రతి ఆపద సమయంలో అల్లాహ్ తాలా యొక్క రక్షణలో ఉన్నాను అని విశ్వసిస్తాడు మరియు అతనికి అల్లాహ్ తాలా యొక్క ఈ వాగ్దానంపై విశ్వాసం కలిగి ఉంటాడు. అనగా **ఫలా ఖౌఫున్ అలైహిం వలా హుం యహ్జనూన్** (బఖర:39) వారికి భయం ఉండదు, దుఃఖం ఉండదు.

ఈ క్రమంలోనే సయ్యిద్నా హజ్రత్ ముహమ్మదు ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి సహచరలు రిజ్వానుల్లాహి అజ్మాయిన్‌ల చరిత్రలలో, ఈవిషయంలో విశ్వాసం కలిగించే అనేక సంఘటనలు ప్రస్తావించబడ్డాయి. వాటిలో ఒక దానిని హజ్రత్ జాబిర్ (ర.అ) ఇలా వివరించారు.

క్రీ.శ.628, హిజ్రీ7వసంవత్సరంలో, దైవప్రవక్త (స) జాతిర్రిఖఅ యుద్ధానికి వెళ్ళారు. హుజూర్ సల్లల్లాహ్ అలైహి వసల్లం సహచరులతో కలిసి తిరిగి వస్తున్న సమయంలో మార్గ మధ్యలో ఒక చెట్టు క్రింద సేదతీర్చుకోవడం కోసం కూర్చున్నారు. హుజూర్ (స) ఖడ్గమును ఒక మరొక చెట్టుకు వ్రేలాదిసారు. హజ్రత్ జాబిర్ (ర) వివరిస్తున్నారు, మేము కూడా నిద్రలోకి జారుకున్నము. అప్పుడు ఒక్కసారిగా దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) స్వరం వినిపించింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను పిలుస్తున్నారు. మేము ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు వెళ్లినప్పుడు అక్కడ ఒకశత్రువు నిలబడి ఉన్నాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా తెలియ జేశారు. నేను నిద్రపోయినప్పుడు ఈశత్రువు నన్ను నిద్ర నుండి మేల్కొపాడు. ఆ సమయంలో నా ఖడ్గము అతని చేతిలో ఉన్నది. అతడు నాతో నా నుండి నిన్ను ఎవరు కాపాడుతారు? అని అడిగాడు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం "అల్లాహ్ – అల్లాహ్ – అల్లాహ్ " అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ ఖడ్గము ఆ శత్రువు చేతిలో నుండి క్రింద పడిపోయింది. అతడు ఏమి చేయలేక పోయాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖడ్గమును తీసుకున్నారు. ఆపై ఆ శత్రువును ఇప్పుడు నిన్ను నా నుండి ఎవరు కాపాడుతారు? అని అడిగారు. అప్పుడు ఆ శత్రువు మీరే నన్ను క్షమించాలి అని సమాధానం ఇచ్చాడు."

(బుఖారిచ కితాబుల్ మఘాజి, బాబు ఘజవతు జాతిర్రికాఇ)

శ్రోతలారా, దైవప్రవక్త (స) తన అల్లాహ్‌పై పూర్తి విశ్వాసంను కలిగి ఉన్నారు. ఆ అల్లాహ్‌యే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ శత్రువు యొక్క కీడు నుండి రక్షించాడు. అందుకు భిన్నముగా చూసినచో ఆ శత్రువుకు ఏకేశ్వరుడైన అల్లాహ్‌పై విశ్వాసం లేకుండెను. అందుకే అతడు ఎలాంటి రక్షకుడిని పొందలేదు. తన మోక్షం కోసం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభ్యర్థించుకున్నాడు. ఈ ఘటన ద్వారా తెలియునదేమనగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిన విధానంనకు అనుగుణముగా అనుసరిస్తూ ఏ విశ్వాసుడైతే అల్లాహ్‌పై పూర్తి విశ్వాసాన్ని కల్గియుంటాడో అతడిని అల్లాహ్ తాలా అన్ని రకాల ఆపదల నుండి కాపాడుతాడు.

అదే విధముగా మరొక ఘటనను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్ర నుండి మీ ముందు ప్రస్తావించుతాను.

1904 మరియు 1905వ సం॥లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కరందీన్ వ్యాజ్యము విషయంలో గుర్దాస్‌పూర్‌లో ఉన్నారు. ఒక అనుచరుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి వచ్చి న్యాయమూర్తి మిమ్ములను శిక్షించి, జైలులో బంధించాలనే నిర్ణయంతో ఉన్నాడు. ఈ వ్యాజ్యములో మీరే అతని బలి అని కూడ అతడు భావిస్తున్నాడు అని తెలిపారు. అనుచరుడు మరల ఇలా తెలిపారు. ఎప్పుడైతే నేను బలి అనే పదాన్ని పలికానో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పడుకున్న చోట నుండి ఒక్కసారిగా లేచి కూర్చున్నారు. ఆపై ఇలా అన్నారు. నేను బలిని కాదు. నేను సింహాన్ని. అది కూడ సాధారణ సింహాన్ని కాదు, అల్లాహ్ యొక్క సింహాన్ని. దేవుని సింహంపై చేయి వేసేంత ధైర్యం ఉన్నదా? అని అన్నారు.

**(సీరతుల్ మహ్దీ, భాగం 1, పేజి 87, కథనము 107)**

మరల ఇలా తెలిపారు.

దైవజనులకు సవాలు విసరం అంత మంచిది కాదు.

సింహంపై చేయి వేయకు ఓ ఏడుపుగొట్టువాడా!

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి తమ అల్లాహ్ సంరక్షణపై పూర్తి నమ్మకం, విశ్వాసం ఉన్నది. వారి నిష్టాపరతయే వారిని ఎల్లవేళలా కాపాడుతుంది. ఈ నడవడికనే ప్రతి అహ్మదీయుడు అనుసరిస్తూ అల్లాహ్‌పై పూర్తి నమ్మకాన్ని పెంచుకోవాలి. అలాంటివారినే అల్లాహ్ తాలా కాపాడుతాడు. ఇందుకు భిన్నముగా చూసినచో అల్లాహ్ తాలా ఉనికినే వ్యతిరేకించేవారు ఇలాంటి పరిస్థితులలో తమను తాము ఒంటిరి వారిగా, ఏకాకిగా, నిస్సహాయులుగా మిగిలి పోతారు.

**నేరాలకు పాల్పడకుండా దూరంగా ఉండడం.**

నేరాలను నిరోధించడానికి ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయి, కానీ నేరాలను నిరోధించడంలో అవి పూర్తిగా విజయవంతం కావు, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను విశ్వసించే వ్యక్తులు మరియు సమాజం అతని ఆదేశాలను మరియు ఏదైనా ఆదేశాన్ని పాటించడం తమ కర్తవ్యంగా భావించేవారు ఏ చిన్న ఆదేశమునైన పాటించకపోవడాన్ని పాపంగా భావిస్తారు. మరియు వారి అసలైన యజమాని ఎక్కడ కోపగించుకుంటాడో అని వారు భయపడతారు. అంతేగాకా వారు ఏదైన తప్పు చేసినచో చట్టం తమపై చట్ట పరమైన చర్య తీసుకున్నా? లేదా? సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అట్టి తప్పుకు తప్పకుండా చర్యతీసుకుంటాడని వారు నమ్ముతారు. కాబట్టి వారు ప్రతి చిన్న చిన్న తప్పులు కూడ జరుగకుండా జాగ్రతలు తీసుకుంటారు.

సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అరబ్బులు మద్యపానం చేసేవారు, మరియు కొన్ని తెగలలో, మద్యం సేవించడానికి ఐదు ప్రత్యేక సమయాలను నియమించుకున్నారు. ఎక్కువ మద్యపానం చేయడం ఒకగొప్ప తనంగా భావించేవారు. తమ కవితలలో ఈవిషయాలను చాలా గర్వంగా ప్రస్తావించేవారు. కాని అల్లాహ్ తాలా ఎప్పుడైతే మద్య పానాన్ని నిషేధించినాడో, వెంటనే దానిని విడిచిపెట్టారు.

హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు: ఒకరోజు మదీనాలో కొంతమంది సహచరులు అబూతల్హా ఇంట్లో మద్యం తాగుతున్నారు. నేను వారికి మద్యం అందిస్తున్నాను. ఇంతలో వీదిలో నుండి ఎవరో ఒక వ్యక్తి ఇలా ప్రకటన చేస్తూ వెళ్ళుతున్నాడు. నేటి నుండి మధ్యపానం పూర్తిగా నిషేధించబడిందని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి అవతరించింది. మద్యం త్రాగేవారిలో ఒకరు ముందుగా ఎవరైన వెళ్ళి ఈ ప్రకటన నిజమైనదా? కాదా? తెలుసుకోని రండి అని అన్నాడు. కాని మరి కొందరు మాత్రం అలా ముందుగా మధ్యపానపు కుండలను, పాత్రలను పగలగొట్టండి, మద్యం మొత్తాన్ని పారబోయండి. ఆ తరువాత ప్రకటన నిజమా? కాదా? తెలుసుకోని రండి అని అన్నారు. ఆ తరువాత నిజం తెలుసుకోగా మధ్యపానం నిషేధించబడిందని తెలిపోయింది. కావున ఆ నాటి నుండి వారు పూర్తిగా మధ్యపానాన్ని వదిలివేశారు. ఏ ఒక్కరు కూడ ఆ ఆలోచనను తరువాత కాలంలో ఎన్నడుకూడ మనస్సులోకి రానివ్వలేదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ ఒక పద్యపు పంక్తిలో అనుచరులు రిజ్వానుల్లాహి అజ్మయీన్‌ల విశిష్టతను తెల్పుచూ ఇలా పేర్కొన్నారు.

**తరకూ అల్ ఘబూ:క వ బదలూ మిన్ జౌఖిహి**

**జౌఖ ద్దుఆఇ బిలైలతిల్ హుజ్జీ**

అనగా వారు మద్యపానియాన్ని విడిచిపెట్టినారు, దుఃఖపు రాత్రులలో ప్రార్థన యొక్క ఆనందంతో దాని ఆనందాన్ని భర్తీ చేశారు.

శ్రోతలారా!

అల్లాహ్‌ను విశ్వసించేవారికి లభించే చాలా గొప్ప ప్రయోజనం మరియు శుభము ఏమిటనగా, వారు తక్షణమే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆజ్ఞను అనుసరిస్తారు. మరియు చెడుల నుండి, పాపాలు మరియు నేరాల నుండి దూరంగా ఉండడానికి ప్రయత్నిస్తారు. కాని అన్యులు ఇలాంటి ప్రయోజనాలు మరియు ఆశీర్వాదాలను కోల్పోతారు.

**నిజాయితి పరులు.**

సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను విశ్వసించేవారు నిజాయితీపరులు మరియు సత్యవంతులుగా ఉంటారు. అందుకు భిన్నముగా చూసినచో ఒక నాస్తికునికి మరియు కపటుడుకి సత్యం మరియు అబద్ధాల గురించి ఎలాంటి పట్టింపు ఉండదు. అల్లాహ్‌ను విశ్వసించు వారు ఎలాంటి కష్టము వచ్చినా ఏ ఆపద ఎదురైనా సత్యం పలకడాన్ని వదిలి వేయరు. ఎందుకనగా వారి ముందు వారి అల్లాహ్ యొక్క ఈ ఆదేశం **వఖూనూ మఅ స్సాదిఖీన్** (తౌబహ్:119) కదలాడుతూ ఉంటుంది. అనగా సత్యవంతుల సమూహంలో చేరండి, ఎట్టి పరిస్థితుల్లోనూ నీతి మంతుల వర్గాన్ని విడిచిపెట్టడానికి ఇష్టపడకూడదు అని చెప్పబడింది.

ఈసందర్భంలో, హజ్రత్ షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలాని రహ్మతుల్లాఅలైహి గారి ఒక సంఘటన చరిత్రలో ఈ విధముగా ప్రస్తావించబడింది. వారు విద్యను అభ్యసించడం కోసం ఇంటి నుండి బయలు దేరుతున్నప్పుడు. వారి తల్లి అతని కోటు జేబులో 80 అష్రాఫియాలను దాచి కుట్టు వేసింది. ఆపై ఆ తల్లి తన కొడుకుకు ఎప్పుడూ అబద్ధం చెప్పకూడదు అని హితబోధ చేసింది. షేక్ అబ్దుల్ ఖాదిర్ రహ్మ గారు ఇంటి నుండి బయలుదేరినారు. ఒక అడవి మార్గం ద్వారా వెళ్ళుతున్నారు. దొంగలు మరియు బందిపోట్లు వారిని పట్టుకుని నీ వద్ద ఏమైన నగదు ఉన్నదా? అని అడిగారు. అందుకు షేక్ అబ్దుల్ ఖాదిర్ రహ్మ గారు నా వద్ద 80 అష్రాఫియాన్‌లు ఉన్నాయని, వాటిని వారి తల్లి జేబ్‌లో దాచి కుట్టు వేసింది అని, ఆపై ఎన్నడు అబద్ధము ఆడకుము, అబద్ధమాడినచో అల్లాహ్‌కు కోపం వచ్చునని హితబోధ చేసిందని బదులిచ్చారు. అప్పుడు ఆ జేబును విప్పి చూడగా అందులో 80 అష్రఫీలు ఉన్నాయి. దొంగల నాయకుడు ఇలా అన్నాడు. మా తల్లిదండ్రులు , మా పెద్దవారు అల్లాహ్ ఆదేశం ప్రకారం మాకు కూడ నిజమే పలకాలని హితబోధ చేశారు. కాని మేము ఆ హితబోధను పాటించలేదు. అందుకే మేము ఈ అడవులలో తిరుగుతున్నాము. ఆ వెంటనే ఆ దొంగల నాయకుడు పాశ్చాత్తాపం చెంది, ఇకపై ఎన్నడు కూడ అసత్యం పలుకను, ఎల్లప్పుడు సత్యమే పలుకుతాను అని వాగ్దానం చేశాడు. మరల ఇలా తెల్పడం జరుగుతుంది. ఆ దొంగయే హజ్రత్ షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (రహ్మ) గారికి మొదటి శిష్యుడిగా మారిపోయాడు.

ప్రియమైన శ్రోతలారా, తప్పుదారిపట్టిన వారు మరియు నేరస్థులు కూడా అల్లాహ్ ఉన్నాడని నమ్మి, అతనికి అవిధేయత చూపడం వల్ల అల్లాహ్‌కు కోపం వస్తుందని, అతడు అయిష్టపడుతాడనే నమ్మకం కల్గినచో వారు కూడ సత్యపు మరియు నిజాయితితో కూడిన మార్గమును ఎంచుకుంటారు అనే వాస్తవం ఈ ఘటన ద్వారా తెలుస్తుంది. కాని ఎవరికైతే అల్లాహ్‌పై నమ్మకం, విశ్వాసమే ఉండదో వారు అబద్ధాలు, మోసం, లంచం మరియు పాపాల బురద నుండి బయట పడలేరు.

ఇలాంటి మరొక విశ్వాసపు ఘటనయే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితపు చరిత్రలో మనకు లభిస్తుంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారు తమ పుస్తకం " అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం "లో ఈ విధముగా వ్రాసారు:

ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై తంతితపాల శాఖ వారి ద్వారా ఒక వ్యాజ్యమును మోపడం జరిగింది. ఆ వ్యాజ్యములో నేరము రుజువైనచో జరిమానాతో పాటు జైలుశిక్ష రెండూ విధించబడతాయి. ఆరోజుల్లో పోస్టాఫీసు నిబంధనల ఉల్లంఘన తరచుగా జరిగేది. కావున ప్రజలను కఠినంగా శిక్షించినచో అప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటారు అని తపాల శాఖవారు భావవించేవారు. అందువలనే ఈ తపాల వ్యాజ్యము విషయంలో కూడా ఆంగ్లేయ అధికారియే స్వయముగా న్యాయస్థానానికి వచ్చి హుజూర్ (అ)కు తప్పకుండా శిక్షను విధించేలా చూడాలని వ్యాజ్యాన్ని అనుసరించేవాడు. ఈ వ్యాజ్యములో సాక్షిగా ఎవరైతే హుజూర్ (అ) ప్యాకెట్‌ను విప్పిచూశాడో అతడినే ప్రవేశపెట్టవలసి ఉండెను. ఆ ప్యాకెట్‌లో ఒక లేఖ ఉన్నది. అలా ప్యాకెట్‌లో లేఖ వ్రాసి పంపడం తపాల చట్టపరంగా నేరంగా భావించబడును. న్యాయవాదులు హుజూర్ (అ)కు ఈ కేసు నుండి బయట పడాలంటే నేను ఆ లేఖను వేరుగా పంపాను అని చెప్పండి, ఎవరికైతే ప్యాకెట్ పంపడం జరిగిందో అతడు ఫాద్రి కావున అతడు హుజూర్ (అ) వాగ్వివాదం చేశాడు కావున, ఒక రకముగా అతడు శత్రుత్వాన్ని కల్గియున్నాడు అందుకే ఇలా చేసి ఉండవచ్చును అని చెప్పినచో ఈ కారణంను తప్పకుండా స్వీకరించబడుతుంది అని సలహా ఇచ్చారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సలహాను పూర్తిగా వ్యతిరేకించారు. ఆపై ఇలా అన్నారు. నేను ఎలా అబద్ధం చెప్పగలను?. నేనే స్వయముగా ఆ లేఖను ఆ ప్యాకెట్‌లో పంపాను. ఆ ప్యాకెట్‌లో ఉన్న అంశానికి చెందిన లేఖయే కదా! అని నేను అలా పంపాను. ఈ సత్యం న్యాయమూర్తిపై ఎంతటి ప్రభావాన్ని చూపిందనగా, తపాల అధికారి పదే పదే అభ్యర్థించిన కూడనా న్యాయమూర్తి హుజూర్ (అ)ను నిరపరాధిగా పేర్కొన్నారు. ఆపై ఇలా అన్నాడు. శిక్ష పడుతుందని తెలిసినప్పుడు ఈ వ్యక్తి తన నోటితో ఒక అబద్ధమును పలికి తనను తాను కాపాడుకోవచ్చును. కాని ఈ వ్యక్తి శిక్షకు ఏ మాత్రం భయపడకుండా అబద్ధమును పలుకకుండా నిజాన్నే తెలిపాడు. అలాంటప్పుడు నేను వారికి అస్సలు శిక్ష విధించను" అని అన్నాడు. **(అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం, అన్వారుల్ ఉలూమ్, సంపుటటి 8, పేజి 206)**

శ్రోతలారా!, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్‌పై ఉన్నటు వంటి సంపూర్ణ విశ్వాసం యొక్క ఆశీర్వాదం వలన తప్పుడు సాక్ష్యం మరియు అబద్ధాల నుండి ఎల్లప్పుడు దూరంగా ఉండేవారు అని ఈసంఘటన ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. అయితే న్యాయనిపుణులు తప్పుడు సలహాలు ఇచ్చారు. అయినా కూడ హుజూర్ అలైహిస్సలాం ఎల్లప్పుడూ దైవిక మరియు జాతీయచట్టాన్ని అనుసరిస్తూనే వచ్చారు. కాబట్టి అల్లాహ్‌ను విశ్వసించడం వల్లకలిగే మరొక ప్రయోజనం ఏమిటనగా,నా వ్యక్తి తన దేశ చట్టానికి కట్టుబడి ఉంటాడు మరియు దానిని ఉల్లంఘించకుండా ఉండటమే సర్వాధికారి అయినా అల్లాహ్ ఆదేశమని భావిస్తాడు.

అల్లాహ్ తాలా మనందరికి విశ్వాసం మరియు నమ్మకంను పెంచుకొను భాగ్యాన్ని కల్పించుగాకా! మరియు నీతి నిజాయితిలతో జీవించు భాగ్యాన్ని కల్పించుగాకా! ఆమీన్.

# “హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత, సమయానుకూలత, ఆకాశనిదర్శనల వెలుగులో”

**ఉపన్యాసం : వార్షిక బహిరంగా సమావేశం ఖాదియాన్ 2023**

గౌరవనీయులైన సభాధ్యక్షులు, ప్రియమైన శ్రోతలారా! అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్ కాతహు. నేటి ఈ శుభప్రదమైన జల్సాలో ఈ భవదీయుడు “హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత, సమయానుకూలత, ఆకాశ నిదర్శనల దృష్టా” ఉపన్యసించుటకు మీ ముందు నిలుచున్నాడు.

కాలానుసారం అనే అంశంపై ఈ భవదీయుడు సంక్షిప్తముగా మీ ముందు ఉపన్యసించును.

గౌరవనీయులైన శ్రోతలారా! 14వ శతాబ్దము ఇస్లాం ధర్మము కొరకు ఎంతటి కష్టకాలమనగా ఇంత టి కష్టకాలము గతంలో ఎన్నడు ఏ ధర్మముపై రాలేదు. రెండు రకాలుగా ఇస్లాంకు కష్టాలు ఎదురయ్యాయి. ఒకటి అంతర్గత సమస్య. అనగా ముసల్మానులు ఇస్లాం ధర్మము నుండి పూర్తిగా దూరమవుచుండిరి. రెండవది బహిర్గత సమస్య, అనగా ఇతర ధర్మాల వారు ఇస్లాం ధర్మముపై దాడు చేయుచుండిరి. అంతర్గత సమస్యను చూసినచో ముసల్మానుల సిద్ధాంతాలు, ఆచరణాలు పూర్తి కలుషితమయ్యాయి. నమాజ్, ఉపవాసములు, జకాత్, హజ్‌లతో ఎలాంటి సంబంధం లేనివారుగా ఉన్నారు. అవివేకుల వలే ఖుర్ఆన్‌ను వదిలిపెట్టారు. లక్షల మంది ముసల్మానులకు కల్మా కూడ తెలియదు. సిద్ధాంత పరంగా చూసినచో అల్లాహ్ మరియు అతని ప్రవక్తలు, అతని దేవదూతలు, పవిత్ర ఖుర్ఆన్‌లను గూర్చి ఎలాంటి సిద్ధాంతాలను ఏర్పర్చుకున్నారనగా వాటి వలన ఇస్లాం రూపమే కనిపించకుండా పోయింది. ఉలమాలు ఇస్లాం వేర్లను బలహీన పర్చుచుండిరి. ప్రజలు జంతువుల వలే వ్యవహరించుచుండిరి. ధనికులు భోగభాగ్యాలలో తూలలాడుచుంటే ప్రజలు మోసాలకు పాల్పడడం ప్రారంభించారు. ముసల్మానుల ప్రత్యేకతగా ఉండే సుగుణాలు వారి నుండి దూరంగా వెళ్ళిపోయాయి. “ప్రజలు ఇస్లాంలోని ఏ పద్ధతిని విడిచిపెట్టారు అనేది ఇక్కడ ప్రశ్నకాదు, ప్రజలలో ఇస్లాంలోని ఏ పద్ధతిని మిగియున్నది అనేది ఇక్కడి ప్రశ్న.” (దావతుల్ అమీర్).

ఇక బహిర్గత సమస్యను చూసినచో నలువైపుల నుండి ఇస్లాం ఆరోపణలకు గురి అవుచుండెను. లక్షల ఆరోపణలు ఇస్లాంపై చేయుచుండిరి. కోట్లాది సంఖ్యలో పుస్తకాలను పంపిణి చేయుచుండిరి. ముసల్మానుల దేశాలలో ఒకవైపు అధికారం కోసం పోరాటాలు జరుగుచుండగా, రెండవ వైపు ఇతర దేశాల కుయక్తులకు చిత్తు చిత్తు అవుచుండెను. ప్రజలు ప్రభుత్వాలకు వ్యతిరేకముగా, ప్రభుత్వాలు ప్రజలకు వ్యతిరేకముగా తిరగబడుచూ రక్తాలను ప్రవహింప జేసుకొనుచుండిరి.

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. ఓ సత్యాన్వేషకులారా!. ఈ సమయం ఇస్లాం ధర్మము కొరకు ఆకాశ సహాయ సహకారములందు కొను సమయం కాదా?. ఇప్పటి వరకు ఏ ఏ సమస్యలు ఇస్లాంను చుట్టుముట్టాయో కూడ మీరు తెలుసుకోలేక పోయారా?. ఎంత మంది ఇస్లాంనుండి భ్రష్టత్వం వైపు వెళ్ళుచున్నారో తెలియాదా?. ఎందరు క్రైస్తవులలో చేరిపోయారో?, ఎందరు నాస్తికులుగా మారిపోయారో?, ఎందరు నాశనమైపోయారో?, ఏ స్థాయిలో అన్యారాధన, దురాచారాలు సున్నత్ మరియు ఏకేశ్వర ఆరాధన స్థాయిని అక్రమించాయో తెలియదా?, ఇస్లాంను ఖండిస్తూ ఎన్ని పుస్తకాలు వ్రాసారో, ఎన్ని పుస్తకాలను పంచిపెట్టారో మీకు తెలియదా?, కావున ఇకనైన ఆలోచించి చెప్పండి. ఈ శతాబ్దం ప్రారంభములో బహిర్గత దాడులను ఎదురించుటకు అల్లాహ్ తాలా నుండి ఒక వ్యక్తి రావలసిన కాలం ఇది కాదా?. ఇస్లాంను ఏ ఏ సమస్యలు పీడిస్తున్నాయో ఒక్కసారి తల ఎత్తి చూడండి. నలువైపుల నుండి ఇస్లాం వ్యతిరేకులు ఏ విధముగా బాణాలు సందిస్తున్నారో చూడండి. కోట్లాది ప్రజలపై ఆ విషం ఎంతటి ప్రభావాన్ని చూపిందో చూడండి. ఈ విజ్ఞాన తుఫాన్‌లు, ఈ తెలివితేటల తూఫాన్‌లు, ఈ తత్వ వేత్తల తూఫాన్‌లు, ఈ ఎత్తుగడుల తుఫాన్‌లు, ఆశలు, అత్యాశలు పెంచే తూఫాన్‌లు. ఈ నాస్తికత్వపు, హేవగింపుల తూఫానులు, ఈ అన్యారాధనలు, దురాచారముల తుఫాన్‌లు అలుముకుంటున్న తుఫానులన్నింటిని ఒక్కసారి కన్నులు ఎత్తి చూడుము. మీకు శక్తి ఉన్నచో గతంలో ఇలాంటి తుఫాన్‌లు అలుముకున్నట్లుగా మీరు ఎక్కడైన నిరూపించగలరా?.

(ఆయినా కమాఅతే ఇస్లాం. పుట 252).

గౌరవనీయులైన శ్రోతలారా!, ఇలాంటి సమయంలోనే అసత్యవసర సమయంలో ముసల్మానుల మార్గదర్శకుడు, వారిని సన్మార్గంలో నడిపించుటకు ఇమాం మహ్దీ మసీహ్ మౌవూద్ తప్పకుండా అవతరించ వలసిన సమయమిది. ఈ శుభవార్తను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ఓ ముసల్మానులారా!, మసీహ్ ఇబ్నే మరియం మీలో అవతరించినప్పుడు మీకు ఎంతటి సంతోషం కలుగును. వారి ద్వారానే ఇస్లాం అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించుననే శుభవార్తను అల్లాహ్ మరియు అతని సందేశహరుడు తన సమాజానికి అందించిరి. ఇస్లాం మహాత్ములందరు 14వ శతాబ్దపు ప్రారంభములో మసీహ్ మౌవూద్ అవతరించునని ఏకాభిప్రాయమును కల్గియుండిరి. అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులు, ఈ సమాజపు మహాత్ముల సత్యస్వప్నములను అనుసరించి 14వ శతాబ్దపు ప్రారంభములో , సమయానుసారం, అల్లాహ్‌తాలా ముహమ్మదియ్య సమాజంపై అమితమైన దయాకరుణలను కురిపిస్తూ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారిని ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ రూపంలో అవతరింపజేసెను. వారు (అ) ఇట్లనిరి.

“ ఇస్లామీ సిద్ధాంతాలు భేదాభిప్రాయాలు కల్గియున్న కాలంలో నేను అవతరించాను. ఏ సిద్ధాంతము కూడ భేదాభిప్రాయము లేకుండా మిగలలేదు. ...... నా సత్యానికి మరోక ఆధారమును ప్రవేశపెట్టవలసిన అవసరం నాకు రాకుండెను. ఎందుకనగా సమయానుకూలతే గొప్ప నిదర్శనము. (జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 495) నేను భూమండలంపై ఉన్న వారందరి కొరకు పంపబడ్డాను. వారు ఆసియాలో ఉన్నవారైనను, అమెరికాలో ఉన్నవారైనను, యూరప్‌లో ఉన్నవారైనను. (తర్యాకుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 515, ) నేను ఈ కాలపు ప్రజలను నావైపు ఆహ్వానించడమే కాకుండా, ఈ కాలమే నన్ను ఆహ్వానించింది. (పైఘామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి, 23, పుట 486). ఒకవేళ నీవు విశ్వాసుడవైనచో కృతజ్ఞతలు తెలుపుము. కృతజ్ఞతలతో కూడిన సాష్టాంగములను సల్పుము. ఏ కాలం కొరకు ఎదురు చూస్తూ మీ పూజ్యులైన పెద్దవారు కాలం చెల్లి వెళ్ళిపోయారో, అనేక ఆత్మలు కేవలం ఆశతోనే వెళ్ళిపోయాయి. ఆ కాలాన్ని మీరు పొందారు. ఇప్పుడు మీరు ఆ కాలానికి విలువనిచ్చినను, ఇవ్వకున్నను, దాని నుండి ప్రయోజనమును పొందినను, పొందకున్నను ఆకాలం మీ చేతులో నున్నది. నేను ఈ విషయాన్ని పదే పదే మీకు గుర్తుచేయుదును. దీనిని గుర్తుచేయుటను నేను ఆపలేను. సమయానుకూలంగా మానవ సంస్కరణ కొరకు పంపబడిన వాడిని నేనే. ఫలితముగా ధార్మిక ప్రేమను నూతనోత్తేజంతో మీ మనస్సులో నింపుటకు వచ్చాను.

(ఫతహ్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి3, పుట 8)

గౌరవనీయులైన శ్రోతలారా!. ఇప్పుడు నేను నా ఉపన్యాసపు రెండవ అంశం వైపు వచ్చెదను. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత ఆకాశ నిదర్శనాల వెలుగులో. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వయస్సు 40 సంవత్సరాలకు చేరినప్పుడు అల్లాహ్ తాలా వారికి అలైసల్లాహు బికాఫిన్ అబ్దుహు అని దైవవాణిని అందించెను. ఆకాశ సహాయ సహకారాల నిదర్శనంనకు మొదటి దైవవాణి ఇది. ఆ తరువాత వరుసగా ఆకాశ సహాయ సహకారాలకు చెందిన అనేక దైవవాణులు అందినాయి. విజయం, విజయోత్సహపు వాగ్దానాలు అందించబడ్డాయి. ఆ తరువాత అల్లాహ్ తాలా కూడ తన వాగ్దానాల ప్రకారం వారి పూర్తి జీవితమంతయు ఆకాశ సహాయ సహకారములతో సహకరించెను.

ఇప్పుడు నేను ఆకాశ సహాయ సహకారములలో ఒక సహకరమును గూర్చి మీ ముందు ప్రస్తావించెదను. అది సూర్య చంద్ర గ్రహణాలతో కూడిన సంకేతం. సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా భవిష్యవాణి చేసిరి. మన మహ్దీ, సత్యమైన మహ్దీ ప్రకటన చేసినప్పుడు అతని సత్య నిరూపణ కొరకు అల్లాహ్ తాలా వారి కొరకు సూర్య చంద్ర గ్రహణాల సంకేతమును బహిర్గత పర్చును. అల్లాహ్ తాలా భూమ్యాకాశములను సృష్టించినప్పటి నుండి ఏనాడు కూడ ఏ ప్రకటన దారుడి కొరకు ఇలాంటి సంకేతమును ప్రదర్శించలేదు. చంద్రునికి దాని నిర్ణయిత తేదిలలో మొదటి తేదినాడు గ్రహణం పట్టును. అదే విధముగా సూర్యునికి దాని నిర్ణయిత తేదిలలో మధ్య తేదినాడు గ్రహణం పట్టును.

గౌరవనీయులైన శ్రోతలారా! సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1889లో బైఅత్ పరంపరను ప్రారంభించెను. తద్వారా జమాఅత్‌కు శ్రీకారం చుట్టిరి. ఆ తరువాత ఖచ్చితముగా 5 సంవత్సరాల తరువాత అనగా 1894లో అల్లాహ్ తాలా వారి సత్య నిదర్శన కొరకు సూర్యచంద్రుల గ్రహణ సంకేతములను బహిర్గతం చేసెను. 1894వ సంవత్సరములో ఈ గ్రహణం ఆసియా, యూరప్ మరియు ఆఫ్రికా దేశాలలో కనిపించెను. తరువాత సంవత్సరము అనగా 1895వ సంవత్సరములో అమెరికాలో బహిర్గతమైనది.

శ్రోతలారా! ఆ కాలంలో ప్రజలు ముసల్మానులు నాశనమైపోయారని భావించేవారు. 14వ శతాబ్దము ప్రారంభమైనది. ఇమాం మహ్ది అవతరించ బోవుచున్నారు. ప్రతి ఇంట్లో ఇమాం మహ్ది అవతరణను గూర్చి చర్చ కొనసాగుచుండెను. ఈ సంకేతము బహిర్గతము కాగానే వందల మంది సత్యస్వభావికులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరినారు. ఒకవైపు అహ్మదీయులలో, ఖాదియానీలలో ఆనందోత్సవాలు వెల్లువిరుచు చుండెను. మరోవైపు వ్యతిరేకులు ఆందోళన, ఆవేదన చెందుచుండెను. ఉలమాలు ఎంతో కఠినముగా అవమానమునకు గురి అయ్యామని భావించుకొను చుండిరి. మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్‌ను అని ప్రకటించుకొని మైదానంలో నిలబడి యున్నారు. అతని కొరకు సూర్య చంద్ర గ్రహణాలు సంకేతాలు చూపినవి. ఒక వ్యక్తి ఒక మౌల్వీని సూర్య చంద్రుల గ్రహణాల వాస్తవిక హదీస్‌ను గూర్చి అడిగి తెలుసుకొనగా, మౌల్వీ సాహెబ్ ఇలా సమాధానమిచ్చెను. హదీస్ సరైనదే, కాని మిర్జా గులాం అహ్మద్ మాటలకు పడిపోకుము. ఇక ప్రజలు మిర్జా గారిని విశ్వసించడం ప్రారంభించెదరని వ్యతిరేక ఉలమాలందరు ఆందోళన చెందుచుండిరి.

శ్రోతలారా! వ్యతిరేక ఉలమాల వద్ద ఆ హదీస్‌ను అనుమానపు హదీస్‌గా, బలహీన హదీస్‌గా ప్రచారం చేయడం కన్న మరే మార్గము లేకుండెను. ఆపై ఆ హదీస్‌పై ఆరోపణలు సంధించవలెనని భావించుకొనిరి. అందుకే ఈ హదీస్ ఉల్లేఖులు బలహీనులని ఆరోపణ చేయగా, అందుకు సమాధానమిస్తూ హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

ఒకవేళ ఎవరైన గొప్ప హదీస్ పండితుని హదీస్ పుస్తకములో ఈ హదీస్ బలహీనమైనదని నిరూపించినచో వెంటనే నేను వంద రూపాయలను బహుమానంగా మీకు సమర్పించుకుంటాను. మీరు కోరిన చోట ముందుగానే ఈ రూపాయలను న్యాసముగా పెట్టెదను. అలా కానిచో దేవునికి భయపడుము. అంతేగాని మీరు నా మీది కోపంతో దైవానుగ్రహంతో ఉలమాలు పొందుపర్చిన హదీస్‌లను బలహీనమైనవని ప్రచారం చేయకండి.

(తోహఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 133-134)

వారు చేసిన రెండవ ఆరోపణ ఏమిటనగా, చంద్రునికి రమజాన్ మాసంలో మొదటి రాత్రి గ్రహణం పట్టలేదు, 13వ రోజు గ్రహణం పట్టినది. అదే విధముగా సూర్యనికి రమజాన్ మాసంలోని 15వ రోజున గ్రహణం పట్టలేదు. 28వ తేదిన గ్రహణం పట్టింది. అందుకు సమాధానమిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. " ప్రపంచం ప్రారంభమైన నాటి నుండి చంద్ర గ్రహణానికి దేవుని చట్టంలో మూడు రాత్రులు మాత్రమే నిర్ణయించబడినవి. అనగా 13, 14, 15వ రాత్రులు. అదే విధముగా సూర్య గ్రహణానికి మూడు రోజులు అనగా చంద్ర మాసపు 27,28,29వ నాటి పగటి రోజులు మాత్రమే నిర్ణయించ బడ్డాయి. (హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 203) కావున చంద్రునికి గ్రహణం పట్టుటకు మొదటి రాత్రి 13వ రాత్రి అవుతుంది, అదే విధముగా సూర్యునికి గ్రహణం పట్టుటకు మధ్య రోజు అనగా చంద్రమాసం ప్రకారం 28వ రోజు అవుతుంది. (తోహఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 139).

శ్రోతలారా! ఏ విధముగానైతే అబుల్ హఖమ్ అబుల్ జహల్‌గా మారిపోయెనో, అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించు ఉలమాలను అల్లాహ్‌తాలా మూర్ఖులుగా మార్చెను. మొదటగా వారు సృష్టిధర్మానికి వ్యతిరేకముగా మొదటి తేది నాటి రాత్రి చంద్రునికి గ్రహణం పట్టాలని కోరెను. రెండవది వారు హదీస్‌లో పేర్కొన్న ఖమర్ అనే పదంపై శ్రద్ధనే చూపలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. హదీస్‌లో హిలాల్ అనే పదం కాకుండా ఖమర్ అనే పదం ఉన్న విషయాన్ని గుర్తించండి. మొదటి మూడు రాత్రులలో కనిపించే చంద్రున్ని నెలవంక(హిలాల్) అంటారు, ఆ తరువాత రోజులలో కనిపించే చంద్రున్ని ఖమర్ (చంద్రుడు) అంటారు. మరల వారు (అ) ఇట్లనిరి.

"ఈ విషయంలో నేటి వరకు అరబ్ వాసులందరు ఏకాభిప్రాయమును కల్గియున్నారు. ఏ దేశవాసులైన ఈ విషయంలో ఎలాంటి భిన్నాభిప్రాయమును కల్గి లేకుండిరి. ఎవరు వ్యతిరేకించలేకుండిరి..... ఒకవేళ మీకు ఏవైన అనుమానం ఉన్నచో ఖామూస్ గ్రంథమును, తాజుల్ ఉరూస్ గ్రంథమును, అరబ్‌ల ప్రముఖ గ్రంథమైన సిహాలో, అదే విధముగా ఇతర నిఘంటవులకు చెందిన పుస్తకాలను, శాస్త్రీయ గ్రంథాలను, పద్య, గద్య భాగాలను కూడ చూడండి.... ఒకవేళ ఇందుకు భిన్నముగా మీరు ఆ హదీస్‌ను నిరూపించినచో మేము వెయ్యి రూపాయల బహుమానంను మీకు ఇచ్చెదము. మీరు ప్రవక్తల నాయకుని వాక్కులను, బాషప్రావీణ్యతకే మూలుడైన ఆ మహాత్ముని వాక్యములకు తప్పుడు భావాలను అన్వేషించకుము. ఓ నిస్సహాయులారా! దేవునికి భయపడుము. అ పరిపూర్ణవంతుని కీర్తి ప్రతిష్టలకు భంగం కల్గించకుము. అరబ్ మరియు అరబేతరుల కన్న చాలా అరుదైన ప్రాసను కల్గియున్నది, తూర్పు పడమరలలో ఆమోదయోగ్యమైనది.... మీకు ఏమైంది?. అల్లాహ్ మరియు అతని ప్రవక్త గౌరవం పట్ల శ్రద్ధ చూపడం లేదు.

(నూరుల్ హఖ్, రూహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 197)

ప్రపంచము సృష్టించబడినప్పటి నుండి, ఏ ప్రవక్తృత్వ ప్రకటణ దారుడి కొరకు ఇలాంటి సంకేతము బహిర్గతము కాలేదు. ఒకవేళ ఎవరైన ఇలాంటి ఆధారమును చూపినచో వారికి వెయ్యి రూపాయల బహుమానంను అందించెదనని వారు(అ) ప్రకటించిరి. సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

" మీరు అందుకు ప్రీతికను ఇతర కాలంలో ఎప్పుడైన సంభవించినట్లు నిరూపించగలరా?, నేను దేవుని నుండి పంపబడినవాడనని ఎవరైన ప్రకటిన చేసినచో అతని కాలంలో రమజాన్ మాసంలో సూర్య చంద్రులకు ఈ కాలంలో పట్టినట్లు గ్రహణాలు పట్టాయని మీరు ఏ పుస్తకములోనైన చదివినారా?. ఒకవేళ ఎప్పుడైన సంభవించినచో ఆధారాలతో నిరూపించుము. నేను మీకు వెయ్యిరూపాయల నగదు బహుమానంను ఇచ్చెదను. నిరూపించుము, బహుమానంను పొందుము.... ఒకవేళ మీరు నిరూపించక పోయినచో, నిరూపించలేక పోవుచున్నచో దుష్టుల కొరకు సిద్ధము చేయబడిన నరకాగ్ని నుండి భయపడుము."

(నూరుల్ హఖ్, రూహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 211).

శ్రోతలారా! నేను ఇప్పుడు మీ ముందు భవిష్యవాణి రూపంలో ఉన్నటువంటి మరొక వైభవోపేతమైన సహకార నిదర్శనమును ప్రస్తావించెదను. అల్లాహ్ తాలా సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు సంకేతములు, మహిమలతో కూడిన భవిష్యవాణులను అనుగ్రహించెను. వారి (అ) సత్యతకు అవి ఒక గొప్ప ఆధారములు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. ప్రవక్తృత్వ సంకేతములలో అతి గొప్ప సంకేతముగా భవిష్యవాణులను పేర్కొనడం జరిగింది...... భవిష్యవాణులకు సమానమైన సంకేతాలు మరొకటి ఉండవు. అందుకే అల్లాహ్ తాలా అవతారులు ఆ భవిష్యవాణుల ద్వారనే గుర్తింపబడాలని ఆశిస్తుంటారు."

(లెక్చర్ లుధియానా, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 256)

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వేలాది భవిష్యవాణులను అనుగ్రహించెను. వారు (అ) తమ పుస్తకము తర్యాకుల్ ఖులూబ్‌లో 75, నూజూలుల్ మసీహ్‌లో 150, హఖీఖతుల్ మసీహ్‌లో 208 భవిష్యవాణులను సంకేతాలుగా, మహత్యములుగా, ఆకాశ సహకారములుగా ఉదాహరణ కొరకు పేర్కొనడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

" ఒకవేళ మీరు నా పుస్తకం " నుజూలే మసీహ్"ను చదివినచో మీకు తెలియునదేమనగా, దేవుడు సంకేతాలను చూపించడంలో ఎలాంటి తారతమ్యాలను చూపలేదు..... ఏ విధముగానైతే ఈ భూమండలపు ఒక పెద్ద భాగం సముద్రములతో నిండి యున్నదో అదే విధముగా ఈ జమాఅత్ కూడ దేవుని సంకేతాలతో నిండి యున్నది. ఏదో ఒక సంకేతము వెలువడని ఒక్కరోజు కూడ లేదంటే అతిశయోక్తి కాదు."

(తజల్లియాతే ఇలాహి, రూహాని ఖజాయిన్, సంపుటి 20, పుట 411)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి. "ఒక విశ్వాసికి ఒక ఆధారము చాలునని నేను భావిస్తున్నాను. దాని వలనే అతని హృదయం కంపించిపోవును. కాని ఇక్కడ ఒకటి కాదు ఏకంగా కొన్ని వందల సంకేతములు గలవు. నేను లెక్కపెట్టలేనన్ని సంకేతములు గలవని నేను వాగ్దానం చేయుదును."

(లెక్చర్ లుధియానా, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 257)

శ్రోతలారా!. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంకేతాలపై సంకేతాలను చూపించిరి. కాని వ్యతిరేకులు తిరస్కరిస్తూ పోయారు. ముబాహిస పేరుతో మౌల్వీ సనా ఉల్లాహ్ అమృతసరి ఎంతో నిస్సిగ్గుగా మిర్జా గారి భవిష్యవాణులన్ని అసత్యముగా నిరూపించబడ్డాయని అబద్ధమును పలికాడు. ఇవియే గాకా చాలా అబద్దాలు పలుకెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచన ఏజాజే అహ్మద్‌లో మౌల్వీ సనా ఉల్లాహ్ అమృత్‌సరి మోసపూరిత మాటలకు సమాధానమిస్తూ ఈ విధముగా వ్రాసారు. “ ఒకవేళ అతడు తన ప్రకటణలో సత్యవంతుడే అయినచో ఒకసారి ఖాదియాన్‌కు వచ్చి ఒక్క భవిష్యవాణినైన అబద్ధమని నిరూపించవలెను. ఇలాంటి ప్రతి భవిష్యవాణికి వంద రూపాయల చొప్పున బహుమానంను మరియు ప్రయాణ చార్జిలను కూడ వారికి ఇవ్వబడును. ”

(ఏజాజే అహ్మద్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 118)

ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా నుజూలే మసీహ్ పుస్తకములో 150 భవిష్యవాణులను నేను పేర్కొన్నాను. అవి అసత్యమని నిరూపించబడినచో 15000 రూపాయలను మౌల్వీ సనా ఉల్లాహ్ అమృత్‌సరికి అందించబడును. ఇంటింటికి తిరిగి యాచించి జీవించవలసిన అవసరం ఇక వారికి ఉండదు. ఇవియే గాకా మేము మరికొన్ని భవిష్యవాణులను కూడ వారి ముందు ప్రవేశపెట్టేదము. మేము ప్రకటించిన విధముగా ప్రతి భవిష్యవాణికి 100 రూపాయలను బహుమానంగా అందించెదము. ప్రస్తుతం ఒక లక్షకు పైగా నా జమాఅత్ సభ్యులు గలరు. ఒకవేళ నేను మౌల్వీ సాహెబ్ కొరకు ఒక్కొక్క రూపాయిని నా సభ్యుల నుండి సేకరించినచో అవి కూడ ఒక లక్షరూపాయలు అవును. ఆ లక్షరూపాయలు కూడ వారికే ఇవ్వబడును. రెండు అణాల కొరకు అతడు ఇంటింటికి తిరిగి యాచించడం దేవుని శాపం కదా!. అతని అనుచరుల సమాధి వస్త్రాల వ్యాపారంతో, వారు చేసే ఉపన్యాసాలకు వచ్చే డబ్బుతో ఇతను జీవిస్తున్నాడు. అలాంటి స్థితిలో ఒక లక్ష రూపాయలు అతనికి లభించడం స్వర్గమయమైన జీవితం పొందడమే కదా!. కాని ఒకవేళ నా ఈ ప్రకటణ పట్ల శ్రద్ధ చూపకుండా , నిబంధనలను అనుసరించి ఈ భవిష్యవాణులను పరీక్షించుటకు ఖాదియాన్ రాకుండా ఉన్నచో అతడు ముబాహిస సమయంలో నిస్సిగ్గుగా అబద్ధమాడుచూ దూషణలు చేసినందుకు అతనిపై శాపగ్రస్తుడగును. ”

(ఏజాజ్ అహ్మద్, రుహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 132)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి. నా ఏ భవిష్యవాణిని చూసినను అది పూర్తికాకుండా లేదు. ... ఒకవేళ ఎవరైన అన్వేషిస్తూ మరణించినను నా నోటి నుండి వెలువడిన ఏ భవిష్యవాణి కూడ పూర్తిగాకుండా ఉన్నట్లు అతడు నిరూపించలేడు.... నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను. కొన్ని వేల భవిష్యవాణులు ఎంతో స్పష్టముగా పూర్తిగావించిన బడిన ఆధారములు గలవు. వాటికి కొన్ని లక్షల మంది సాక్షులు కూడ గలరు. వీటికి సాటిగా గత ప్రవక్తల కాలంలో చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో గాకుండా మరెవరి కాలంలో సాటి దొరకదు.

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 6).

మరల వారిట్లనిరి. అల్లాహ్ తాలా నాతో సంభాషించినట్లుగా, నంబోధించినట్లుగా మరియు గోవ్యమైన విషయాలను నాపై బహిర్గమొనర్చినట్లుగా గత 13 వందల సంవత్సరాలుగా ఎవరితో సంభాషించలేదు, సంబోధించలేదు. ఎవరిపై కూడ బహిర్గతపర్చలేదు. నేటి వరకు ఈ అనుగ్రహాన్ని నేనే పొందాను. ఒకవేళ నా ఈ ప్రకటణను ఎవరైన తిరస్కరిస్తున్నచో దానిని నిరూపించవలసిన బాధ్యత వారిపైనే గలదు. (హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్, సంపుటి 22, పుట 406).

మరల వారిట్లనిరి. ఒకవేళ నాకు వ్యతిరేకముగా ప్రపంచములో ఉన్న జాతులన్ని ఏకమైనను, అల్లాహ్ తాలా ఎవరిపై గోప్యతను బహిర్గతపర్చునో అని పరీక్షించి చూసినను....... ఎవరి కొరకు గొప్ప గొప్ప సంకేతాలను చూపునో అని పోటిపడినచో నిశ్చయముగా నేను గెలుపొందుదనని దేవునిపై ప్రమాణం చేసి చెబుతున్నాను.

(హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 181)

మరల వారు (అ) ఇట్లు తెల్పిరి. “నేను దేవునితో పూర్తి జ్ఞానాన్ని పొంది మీకు తెల్పుచున్నాను. ఒకవేళ ఈ మౌల్వీలందరు, వారి ఆస్థాన విధ్వాంసులందరు, వారి దైవవాణులను పొందు వారందరు ఏకమై దైవవాణిల విషయంలో నాతో పోటి పడినను అల్లాహ్ తాలా వారందరిపై నాకే విజయమును ప్రసాదించును. ఎందుకనగా నేను దేవునిచే పంపబడ్డాను. ”

( అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి11, పుట 341).

శ్రోతలారా! నేను మీ ముందు మరొక అరుదైన ఆకాశ సహకరమునకు చెందిన సంకేతమును మీ ముందు ప్రస్తావించెదను. అదే మనగా వారికి అల్లాహ్ తాలా నుండి పవిత్ర ఖుర్‌ఆన్ జ్ఞానము ప్రసాదించబడడం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

నేటి నుండి సుమారు 20 సంవత్సరాలకు పూర్వం బరాహీనే అహ్మదియ్యలో ఈ దైవవాణి పొందుపర్చడం జరిగింది. అర్రహుమాన్ అల్లమల్ ఖుర్‌ఆన్. ఈ దైవవాణి ప్రకారముగా అల్లాహ్ తాలా నాకుపవిత్ర ఖుర్‌ఆన్ జ్ఞానాన్ని ప్రసాదించెను.... సముద్రంలో వలే నాలో వాస్తవాలను, సత్యాలను నింపినాడు. ఈ కాలంలో దేవుని పట్ల అవగాహన, దైవుని పట్ల అభిమానం విషయంలో నీకు సమానులుగా మరెవరు లేరని అల్లాహ్ తాలా పదే పదే దైవవాణుల ద్వారా నాకు తెలుపడం జరిగింది.

(జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 502).

మరల వారిట్లు తెల్పిరి. మరొక భవిష్యవాణి, దైవ సంకేత రూపంలో..... అది అర్రహుమాన్ అల్లమల్ ఖుర్‌ఆన్. ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ పరిజ్ఞానంను అందించెదనని వాగ్దానం చేసెను. కావున ఆ వాగ్దానమును ఎంత గొప్పగా నెరవేర్చినాడనగా, ఎవరు కూడ ఖుర్‌ఆన్ పరిజ్ఞానంలో నాతో పోటికి నిలబడలేరు. ఈ దేశంలో ఉన్న మౌల్వీలందరిలో ఏ ఒక్కఒక్క మౌల్వి అయినా నాతో ఖుర్‌ఆన్ పరిజ్ఞానంలో పోటిపడినచో, నేను ఒక అధ్యాయము విశ్లేషించెదను, అతడు కూడ ఒక అధ్యాయమును విశ్లేషించవలెను. అప్పుడు అతడు అతి ఘోరంగా ఓడిపోవునని, నాతో పోటిపడలేక పోవుననే వాస్తవాన్ని నేను మీకు చెబుతున్నాను. ఈ కారణం చేతనే పదే పదే ఆహ్వానించినను ఏ ఒక్క మౌల్వీ కూడ ఇటు వైపు శ్రద్ధ చూపడం లేదు. కావున న్యాయబద్ధత, విశ్వాసం కల్గిన వారికి ఇదొక గొప్ప సంకేతము.

(అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పుట 291).

శ్రోతలారా! మౌల్వీ ముహమ్మద్ హుస్సెన్ బటాల్వి ఎంతో దౌర్జన్యం చేస్తూ, అన్యాయ మార్గమును అవలంభిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖుర్‌ఆన్ పరిజ్ఞానంలో, అరబి బాషలో అజ్ఞానుడని ప్రజలలో ప్రచారం చేయడం ప్రారంభించెను. ప్రజలను మోసకారితనం నుండి కాపాడుటకు, ముహమ్మద్ హుస్సెన్ బటాల్వి అబద్ధమును బహిర్గతం చేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని ఖుర్‌ఆన్ విశ్లేషణ పోటికి ఆహ్వానించిరి. కాని ముహమ్మద్ హుస్సెన్ బటాల్వి అనేక కారణాలను చూపుతూ పనికిమాలిన నిబంధనలను సూచిస్తూ తప్పించుకొనెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రెండవసారి కూడ వారిని పోటికి ఆహ్వానించిరి. తద్వారా సత్యం బయటపడునని భావించిరి. అందుకోసం హుజూర్ (అ) కరామతే సాధిఖీన్ అనే పుస్తకమును కొన్ని రోజులలోనే రచించి ప్రచురించిరి. అందులో హుజూర్ (అ) ఫాతిహా అధ్యాయపు విశ్లేషణను లిఖించిరి. అదే విధముగా 661 వరసలు గల నాలుగు గద్య భాగాలను ఆం హజ్రజ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కీర్తిస్తూ రచించిరి. ఇందుకు సాటిగా విశ్లేషణలు, పద్యములు వ్రాయవలెనని ముహమ్మద్ హుస్సెన్ బటాల్విని ప్రత్యేకించి, ఇతర మౌల్వీలందరికి సాధారణంగా ఒక నెల రోజుల గడువును ప్రకటించిరి. వారు (అ) ఇట్లు తెల్పిరి.

మూడవ వ్యక్తి తీర్మాణం ద్వారా వీరి విశ్లేషణలు, పద్యాలు... నా పద్యాలు, నా విశ్లేషణల కన్న గొప్పగా ఉన్నవని వెల్లడి అయినాచో నేను వారిలోఎవరైతే ముందుగా వారి పద్యాలను, విశ్లేషణలను ఒక సంచిక రూపంలో ప్రచురించెదరో వారిని నేను వెయ్యిరూపాయల నగదు బహుమానంను ఇచ్చెదను.

(కరామాతే సాదిఖీన్, రూహాని ఖజాయిన్ సంపుటి 7, పుట 49).

మరల వారిట్లనిరి. “ తలపై గర్వపు వస్త్రములు పడివున్న మౌల్వీలందరిని, పదే పదే నేను నా విశ్వాసాన్ని ప్రకటించినను నన్ను అవిశ్వాసునిగా, మార్గభ్రష్టుడిగా భావించువారందరిని. తమను తాము సర్వస్వముగా భావించు వారందరిని, ఈ పోటికి అహ్వానిస్తున్నాను. వారు దిల్లిలో ఉన్నను,.. లఖూఖీలో ఉన్నను,.. లాహోర్‌లో ఉన్నను, ... మరేదైన నగరంలో ఉన్నను... పోటిలో పాల్గొనండి, వెయ్యి రూపాయలను తీసుకవెళ్ళండి. లేనిచో మీకిది సిగ్గుచేటు.

(కరామాతే సాదిఖీన్, రూహాని ఖజాయిన్ సంపుటి 7, పుట 63).

శ్రోతలారా!. ఆ తరువాత హుజూర్ (అ) లాహోర్ ఒక సమావేశం ఏర్పాటు చేసి అందులో పవిత్ర ఖుర్‌ఆన్ మజీద్ యొక్క ఏవేని 40 సూక్తులకు అరబి భాషలో విశ్లేషణ చేయాలని పీర్ మెహర్ అలీ గోల్డివి గారికి ప్రత్యేకముగా, ఇతర మౌల్వీలందరిని సాధారణముగా పోటికి ఆహ్వానించిరి. పీర్ మెహర్

అలి గొల్డివి అనేక కారణాలు చూపుతూ పోటిలో పాల్గొనకుండా పారిపోయాడు. పైగా అతడు పోటికి సిద్దముగా ఉన్నాని, పోటిలో పాల్గొంటానని ప్రజలను మభ్యపెట్ట సాగెను.

శ్రోతలారా! పదే పదే తన సత్యాన్ని నిరూపించడం ప్రవక్త బాధ్యత. ఫలితముగా సత్యస్వభావులు, మార్గదర్శనం పొందు భాగ్యం గలవారు మార్గదర్శనం పోందుతారు. ఈ క్రమంలోనే రెండవసారి తన సత్యతను నిరూపించడం కొరకు హుజూర్ (అ) ఫాతిహా అధ్యాయపు విశ్లేషణ కొరకు మరల పోటికి ఆహ్వానించిరి. అందుకు వారు 70 రోజుల వ్యవధిని నిర్ణయించిరి. ఆపై ఈ వ్యవధిలో మీరు మీ గృహాలలో కూర్చొని విశ్లేషణలు చేసి ప్రచురించండి, నేను కూడ నా గృహములో కూర్చొని విశ్లేషణలు వ్రాసి ప్రచురించెదనని తెలిపిరి. ఈ విషయమును వారిట్లు తెల్పిరి.

“ఈ విశ్లేషణ పోటిలో వారు ప్రపంచములో ఉన్న మౌల్వీలందరితో సహాయంను పొందుటకు పూర్తి అనుమతి గలదు. అరబ్ నుండి భాష ప్రావీణ్యం గలవారిని పిలుచుకోండి, లాహోర్ మరియు అరబ్ ప్రాంతాలలో గల అరబి ప్రోఫెసర్‌లను తమకు సహాకరించుటకు ఆహ్వానించుకోండి. ఈ విశ్లేషణ కొరకు డిసెంబర్ 15, 1900 నుండి 70 రోజుల వరకు వ్యవధిని నిర్ణయించడమైనది.... నాకు పోటిగా విశ్లేషణలు చేసిన తరువాత అరబ్ దేశాలకు చెందిన సాహిత్య, సాంస్కృత వ్యవహారంలో అనుభవజ్ఞులైన ముగ్గురు భాషాప్రజ్ఞులను నిర్ణయించి వారిచే అవి విజ్ఞాన వంతమైనవని ప్రకటింపజేసినచో నేను 500 రూపాయలను నగదు బహుమానంగా సమర్పించుదును. నా పుస్తకాలన్నింటిని కాల్చి బుడిద చేసెదను. వారి హస్తాలపై నేను బైఅత్ చేసేదను.

(అర్బయీన్ భాగం 4, రుహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 499).

శ్రోతలారా! వ్యవధిలోపల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏజాజుల్ మసీహ్ నామముతో ఒక పుస్తకమును ఎంతో వివరణాత్మకముగా, విశ్లేషణాత్మకముగా ఫాతిహా అధ్యాయమును రచించి, ప్రచురించిరి. కాని పీర్ మెహర్ అలీ షాకు ఎలాంటి రచనను ప్రచురించే భాగ్యము లభించలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

“ మొత్తానికి వారి పేరు మెహర్ అలీ కాదు. మొహర్ (దృవీకరించువాడు) అలీ అని నిరూపించబడింది. ఎందుకనగా అతడు వినమ్రతతో, చలనం లేకుండా ఉండడం వలన ఏజాజుల్ మసీహ్ పుస్తకమును దృవీకరించిన వారైనారు.”

(నూజులూ మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 432).

మరల వారిట్లనిరి. “ ఏ దైవం చేతిలో నా ప్రాణాలు గలవో ఆ దేవునిపై ప్రమాణం చేసి చెబుతున్నాను. పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానమును, బోధనలను అర్థం చేసుకోవడంలో అందిరిపై నాకు ఆధిక్యతను ప్రసాదించాడు. ఒకవేళ నాకు వ్యతిరేకముగా నా వ్యతిరేకులలో నుండి ఏ ఒక్క మౌల్వీ వచ్చినచో, నేను ముందుగా తెల్పినట్లు ఇట్టి పోటికై నేను వారిని పదే పదే ఆహ్వానించాను. అల్లాహ్ తాలా అతనిని ఓడించును, అవమానపర్చును. కావున నాకు అనుగ్రహించిన ఖుర్ఆన్ పరిజ్ఞానం వైభవోపేతుడైన అల్లాహ్ సంకేతములలో ఒక సంకేతము.

(సిరాజే మునీర్ , రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 41).

శ్రోతలారా! మున్షీ ఇలాహి భక్ష్ అకౌంటెంట్ లాహోర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులలో ఒకరు. వినయ, విధేయతలలో ఉన్నత స్థాయిని కల్గినవారు. సయ్యిదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1889లో బైఅత్ ద్వారా జమాఅత్‌ను ప్రారంభించినప్పుడు తమ అనుచరులను బైఅత్ కార్యక్రమములో పాల్గొనమని సూచించిరి. అనుకోకుండా ఇలాహి భక్ష్ వ్యతిరేకించెను. అతడు ఖాదియాన్ వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అగౌరవ పరుస్తూ, తన స్వప్నాలను, దైవవాణులను వినిపించెను. మరల అతడు హుజూర్(అ)తో ఒక స్వప్నంలో నేను మీ బైఅత్ చెందుకు చేయాలని ప్రశ్నించి, మీరే నా బైఅత్ చేయండని మీకు సూచించానని తెలుపెను. సయ్యిదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన పురాతన మిత్రున్ని వినాశనం నుండి రక్షించుటకు జరూరతుల్ ఇమాం అనే అద్భుత రచనకు శ్రీకారం చుట్టిరి. వారిట్లనిరి.

ప్రియ మిత్రుడా! మేము విజ్ఞానం, వివేకము, ఆకాశ శుభముల ఆకలి, దప్పికలను కల్గియుంటిమి. ఒక సముద్రమును సేవించినను మా దప్పిక తీరదు. కావున ఒకరు మమ్ములను తమ ఆధినంలో పెట్టుకోదలచినచో అందుకు సులవైన మార్గమేమనగా వారు బైఅత్ భావమును, దాని తత్వంను, జ్ఞప్తి యందుంచుకొని మాతో బైఅత్ (క్రయ విక్రయములు) కార్యక్రమం జరుపవచ్చును. ఒకవేళ మా వద్ద లేనటువంటి ఆకాశ శుభములు, విజ్ఞానము, వివేకములు అతని వద్ద ఉన్నచో, లేదా మాపై తెరువబడని పవిత్ర ఖుర్ఆన్ బోధనలను వారిపై తెరవబడినచో ఆ పుణ్యాత్ములు మమ్ము తమ సేవకులుగా భావించి, విధేయతతో కూడిన మా బైఅత్‌ను తీసుకొని వాటికి బదులుగా వారి వద్ద ఉన్న ఆధ్యాత్మిక పరిజ్ఞానమును, పవిత్ర ఖుర్ఆన్ బోధనలను ఆకాశ శుభములను మాకు ఇవ్వండి. నేను ఎవరిని బాధించాలని చూడడం లేదు. మన దైవవాణులను పొందు మిత్రుడు ఒక సమావేశంలో కేవలం ఇక్లాస్ అధ్యాయపు వాస్తవాలను, విశ్లేషణలను ప్రస్తావించినచో వాటిని వేల రెట్లు అధికముగా, వివరణాత్మకముగా మేము ప్రస్తావించనిచో మేము వారి శిష్యరికంను స్వీకరించుటకు సిద్దముగా ఉన్నాము.

(జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 498).

మరల వారిట్లు తెల్పిరి. నేను ప్రమాణం చేసి చెబుతున్నాను. మన మిత్రులు ఫాజిల్ మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ ఉపన్యసించునప్పుడు ఖుర్ఆన్ మజీద్ విజ్ఞానమును, వివేకములను ప్రస్తావిస్తుంటారు. వాటిలో నుండి వెయ్యివ వంతు కూడ నా పూర్వ మిత్రుడు ప్రస్తావించలేడని నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను.

(జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 500)

మరల వారిట్లనిరి. మన జమాఅత్‌లో, నా హస్తములపై బైఅత్ చేసిన వారిలో ఒక గొప్ప విద్యావంతుడు, మేధావి గలడు. వారు మౌల్వీ హాకీం హాఫిజ్ హాజి హరమైన్ నూరొద్దిన్ గారు. వారు ప్రపంచములో ఉన్నటువంటి ఖుర్ఆన్ విశ్లేషణలను తమ గ్రంథాలయంలో పొందుపర్చుకున్నారు. అదే విధముగా వారి మేధస్సులో కూడ అపారమైన ఖుర్ఆన్ విజ్ఞానం గలదు. ఒకవేళ నేను మీ బైఅత్ చేయాలని ప్రాధన్యత నిచ్చుచున్నచో ముందుగా వారికి ఖుర్ఆన్‌లోని ఒక భాగాన్ని వివేకవంతముగా వారికి నేర్పించుము. ఇతర దైవవాణులను పొందు వారిని వీడి నా బైఅత్ చేయుటకు వీరు పిచ్చివారు కారు.”

(జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 500).

మరల వారిట్లనిరి. ఒకవేళ వారు తమ దైవవాణుల శక్తితో ముందుగా మౌల్వీగారి ముందు ఖుర్ఆన్ ప్రజ్ఞాశీలురని నిరూపించుకొని, తన అద్భుతాలను ప్రదర్శించి ఖుర్ఆన్ ప్రేమికుడైన నూరొద్దిన్ బైఅత్ తీసుకున్నచో నేను నా జమాఅత్ సభ్యులందరు మీ కొరకు అంకితమైపోతాము.

(జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 501).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి. ధార్మిక, ఖుర్ఆన్ విజ్ఞాన వివేకములను, ఆంతర్యములను నేను రచించినంత మాధుర్యముగా, స్పష్టముగా మరొకరు రచించలేరు. ఒకవేళ ఒక ప్రపంచమే నాకు వ్యతిరేకముగా ఈ పోటిలో పాల్గొన్నచో నన్నే విజేయుడిగా పొందును. ప్రజలందరు నాకు వ్యతిరేకముగా నిలచినను అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నా పల్లమే భారముగా ఉండును. (అయ్యామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 14, పుట 407).

వ ఆఖరిద్దావాన అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

## విరాళాలు మరియు వసియ్యత్ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత మరియు శుభములు

ఉపన్యాసకులు:- సయ్యద్ కలీముద్దీన్ అహ్మద్,
(మురబ్బి, ఖాజి సిల్‌సిలా అహ్మదియ్య మర్‌కజియ్యా)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

مَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ فِيْ سَبِيْلِ اللّٰهِ كَمَثَلِ حَبَّةٍ اَنْبَتَتْ سَبْعَ سَنَابِلَ فِيْ كُلِّ سُنْبُلَةٍ مِّائَةُ حَبَّةٍ ۔ وَاللّٰهُ يُضٰعِفُ لِمَنْ يَّشَآءُ ۔ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ۔

**(అల్‌బఖరహ్: 262)**

గౌరవనీయమైన సభాధ్యక్షులు, మరియు ప్రియమైన శ్రోతలారా! నా ఉపన్యాసాంశము "విరాళాలు మరియు వసియ్యత్ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత మరియు శుభములు"

నేను ఇప్పుడు మీ ముందు పఠించిన సూక్తి తెలుగు అనువాదము ఇలా గలదు. "అల్లాహ్ మార్గంలో తమ ధనాన్ని ఖర్చు చేసేవారి ఉపమానం ఆ విత్తనం వలే ఉంటుంది, దేని నుండి అయితే ఏడు వెన్నులు పుట్టి ప్రతి వెన్నులో నూరేసి గింజలు ఉంటాయో మరియు అల్లాహ్ తాను కోరిన వారికి హెచ్చుగా నొసంగుతాడు. మరియు అల్లాహ్ సర్వవ్యాప్తి, సర్వజ్ఞుడు."

ఈ సూక్తిలో ధన త్యాగం యొక్క శుభాలు ఉత్తమ ఉదాహరణ ద్వారా వివరించబడింది. 'మీరు మీ సంపదను అల్లాహ్ మార్గంలో ఖర్చు చేస్తే, అల్లాహ్ ఒక గింజ నుండి ఏడు వందల గింజలను ఉత్పత్తి చేసినట్లుగా అతడు మీ సంపదను పెంచును. బదులుగా, ఇది మరింత పురోగతిని ఇస్తుంది. అంటే, హందులు లేని పురోగతిని ఇచ్చును. అదేవిధంగా, పవిత్ర ఖురాన్‌లో వివిధ రంగులలో విశ్వాసులకు ఆర్థిక త్యాగాలు సూచించబడ్డాయి. మరియు నొక్కి చెప్పబడ్డాయి. వాస్తవానికి ఆరాధనలో ఆర్థిక త్యాగ ఒక భాగం. ఇది అల్లాహ్ యొక్క హక్కులు మరియు సేవకుల హక్కులు రెండింటికి సంబంధించినది. సంపద, విద్య మరియు విశ్వాసుల శిక్షణ, జాతీయ మరియు జాతీయ సేవల నుండి మత ప్రచారం. ధర్మంలో ముఖ్యమైన భాగమైన పేదలు మరియు పేదల అవసరాలు తీర్చుటకు శ్రద్ధ వహించబడును.

ప్రియమైన ప్రేక్షకులారా! ఈ కాలం ఇస్లాం యొక్క పునరుజ్జీవన కాలం, ఇది వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం ద్వారా అల్లాహ్ తాలా చేత స్థాపించబడింది. మరియు ఈ వ్యవస్థ అభివృద్ధి కోసం మీకు పెద్ద వాగ్దానాలు చేశాడు. అతడి దయ వలనే మనం ఈ అంతియ కాల వ్యవస్థలో చేరినాము. మన బాధ్యతలను అర్థం చేసుకోవడం మన కర్తవ్యం. వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం చెప్పినట్లుగా,

"ప్రవక్తల కాలాన్ని గుర్తించిన వారు, మత వ్యాప్తికి ఎలాంటి త్యాగాలు చేశారో చూడండి. ఒక ధనవంతుడు తన ప్రియమైన ఆస్తులను ధర్మమార్గంలో సమర్పించాడు. అలాంటి ఒక పేదవాడు, దరియుజగర్, తనకు ఇష్టమైన ముక్కలతో కూడిన బుట్టను సమర్పించాడు. మరియు అదే జరిగింది. సర్వశక్తిమంతుడైన దేవుని నుండి విజయ సమయం వచ్చే వరకు ముస్లింగా మారడం అంత సులభం కాదు, విశ్వాసి అనే బిరుదు పొందడం అంత సులభం కాదు. కాబట్టి ఓ ప్రజలారా! విశ్వాసులకు ఇవ్వబడిన సత్య స్ఫూర్తి మీకు ఉంటే, నా ఈ ఆహ్వానాన్ని తేలికగా చూడకండి. అల్లాహ్ తాలా మిమ్ముల్ని ఆకాశం నుండి చూస్తున్నాడని మరియు ఈ సందేశాన్ని విన్న తర్వాత మీ ప్రతిస్పందన ఏమిటని మంచి పొందడం గురించి చింతించండి."

(ఫతెహ్ ఇస్లాం, పేజి నెం: 52)

హజ్రత్ వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం మరో చోట ఇలా ఉపదేశించారు, "మిమ్మల్ని హెచ్చరించాలని నేను ఆదేశించబడ్డాను. కావున దేవుడు మీ పనులను చూస్తున్నాడని తెలుసుకోండి మరియు మీ సంపద, జీవితాల ప్రయత్నాలతో అతడికి సహాయం చేయమని దేవుడు మిమ్ముల్ని పిలుస్తున్నాడు. కాబట్టి మీరు అనుసరిస్తారా? మరియు మీలో ఎవరు దేవునికి సహాయం చేస్తారో, దేవుడు అతనికి సహాయం చేయును. అతడు దేవునికి ఏదైనా ఇస్తే, దానికి రెట్టింపు చేసి తిరిగి ఇచ్చును. అతడు అంతడు అందరి శ్రేయోభిలాషులలో ఉత్తమైన దాత."

(ప్రకటనల సేకరణ, సంపుటి 3, పేజి 153)

ప్రియమైన శ్రోతలారా! హజ్రత్ వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం పిలుపును వారి అనుచరులు తూచా తప్పకుండ అమలు చేసిన విధానం మరియు వారి ఆర్థిక త్యాగాల ఉన్నతమైన ఉదాహరణల గూర్చి చరిత్ర సాక్ష్యం చెబుతుంది. వారి త్యాగాలు మొదటి శకం యొక్క జ్ఞాపకాన్ని తాజా చేస్తున్నాయి. ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులు ఆర్థిక త్యాగాలు చేసినట్లే, వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం యొక్క సహచరులు కూడా ఇస్లాం యొక్క ఔన్నత్యం కోసం తమ జీవితాన్నంతా వెచ్చించారు. మరియు రాబోవు తరాలకు మార్గదర్శకంగా ఉండే విధముగా ఆర్థికపరమైన గొప్ప త్యాగాలు చేసారు. కావున మనలో ప్రతి ఒక్కరూ అల్లాహ్ అనుగ్రహము ప్రకారం చిత్తశుద్ధితో అల్లాహ్ మార్గములో ధనత్యాగం చేస్తున్నామా? లేదా అని స్వయంగా పరిశీలించుకోవాలి. అతడు చేస్తున్నట్లైతే అతనికి అభినందనలు, ఒకవేళ దానిలో ఏదైనా లోటు, సోమరితనం ఉంటే తనని తాను అణిచివేసుకుని మంచికి దూరంగా ఉంటున్నాడని అర్థం. దేవుడి పనులు ఎలాడు ఆగవు. అతడి ధర్మం ప్రబలుతుంది.

**కావున దేవుడి పని సేవకులచే ఎన్నటికీ ఆపివేయబడదు,**
**సృష్టికర్త ముందు సృష్టి ప్రయత్నము ముందుకెళ్ళునా?**

వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించారు, ఈ పని ఆకాశం నుండి వచ్చినదని మరియు మీ సేవ మీ మంచికోసమే అని మీరు అర్థం చేసుకోవాలి. కావున మీరు మీ హృదయంలో గర్వపడడం లేదా మేము ఆర్థిక సేవా లేదా ఏదైనా సేవ చేస్తున్నామని భావించకండి. మీ సేవలు దేవుడికి అవసరం లేదని నేను మీకు పదే పదే చెబుతున్నాను. అవును, మీపై ఉన్న ఆతడి దయ వల్లనే మీకు సేవ చేసే భాగ్యం కల్గుతుంది."

(ప్రకటనల సేకరణ. సంపుటి 3, పేజి 498)

గౌరవనీయమైన శ్రోతలారా! మనందరికి తెలుసు, వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం మరణా నంతరము, అల్లాహ్ తాలా తన మిషన్‌ను కొనసాగించి దానిని పరిపూర్ణ స్థాయికి తీసుక వస్తానని ఇచ్చిన వాగ్దానం ప్రకారం అహ్మదియ్య జమాత్‌లో ఖిలాఫత్ యొక్క శుభకరమైన వ్యవస్థను స్థాపించాడు. హజ్రత్ వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం ఆదేశానుసారము వారి ఖలీఫాలు పదే పదే ధనత్యాగం వైపు మన దృష్టి సారిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఖలీఫతుల్ మసీహ్ యొక్క పిలుపుకు ప్రతిస్పందించడం మన కర్తవ్యం, తద్వారా ఇస్లాం యొక్క సార్వత్రిక ఆధ్యాత్మిక విజయం యొక్క రోజు మరింత దగ్గరవును. మరియు అల్లాహ్ సన్నిధిలో అతడి జమాత్‌లో లెక్కింపబడుదుము. వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం ప్రతినిధి, హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇలా ఉపదేశించారు, మేము ఎల్లప్పుడు మా సంఘ సభ్యులతో మీ జీవితాలను మరియు సంపదను దేవునికి అంకితము చేయమని కోరుతాము, హజ్రత్ వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం కూడా ఇదే కోరుకునే వారు. కాని ప్రతి యుగంలో ఈ దీని స్థాయి మారుతూ వస్తుంది. ధీలేతో ఈ పిలుపు మొదలైనది, తరువాత పైసా ఆ తరువాత రెండు పైసలు ఆ తరువాత రెండు పైసలు కాదు మూడు పైసలు ఇవ్వమని కోరడం జరగింది. మూడు పైసలు ఇస్తున్న సమయంలో నాలుగు పైసలు ఇవ్వమని కోరబడింది. ఆ తరువాత ఆదాయం ప్రకారంగా చందా ఇవ్వమని మరియు ఆస్తులను ఇవ్వమని కోరబడింది. తమ వీలునామలోనూ కనీసం పదో వంతు డిమాండ్ చేయబడింది. పదవ వంతు చాలా తక్కువ తొమ్మిదవ వంతు ఇవ్వడానికి ప్రయత్నించాలి మరియు దేవుడు అనుగ్రహించే వారు అంతకంటే ఎక్కువ త్యాగం చేయాలి."

(మజ్‌లిసే ముశావిరత్ 1946, అల్ ఫజల్ 10, ఏప్రిల్ 1962)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) జమాత్ యొక్క పరిపాలనా, విద్యా మరియు శిక్షణా పనులను నిర్వహించడానికి వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం సూచనలకు మరియు ఉద్దేశ్యానికి అనుగుణంగా ఆర్థిక సహాయం అందించడం జమాత్ సభ్యులపై విధిగా విధించారు. ఒక మంచి పద్ధతి. ఇందులో కొన్ని తప్పనిసరి విరాళాలు మరియు కొన్ని స్వచ్ఛందమైనవి. నిర్బంధ విరాళాలలో జకాత్, చందా వసియ్యత్, చందా ఆమ్, చందా వార్షిక జల్సా వున్నాయి. చందా ఆమ్ (సాధారణ విరాళం) ఏమిటంటే, ఏ రకమైన ఆదాయం ఉన్న ప్రతి అహ్మదీ, అతను మూసి కాకపోతే, ఇస్లాం ప్రచురణ కోసం తన నెలవారీ ఆదాయంలో 1/16 విరాళంగా ఇస్తాడు. అదే విధంగా, చందాదారుడు మూసి అయినా కాకున్నా తన వార్షిక ఆదాయంలో నూట ఇరవై వంతు వార్షిక జల్సా చందాను చెల్లిస్తాడు. స్వచ్ఛంద ఆర్థిక త్యాగం అనేది వివిధ సమయాల్లో వర్తమాన ఖలీఫా ద్వారా శాశ్వత లేదా తాత్కాలికంగా నియమించబడు చందా. ఈ చందాలల్లో పాల్గొనడం ప్రతి ఒక్కరి చిత్తశుద్ధి మరియు సామర్థ్యానికి వదిలివేయబడుతుంది. కావున, ప్రతి అహ్మదీ, స్త్రీ లేదా పురుషుడు ఎవరైనా సరే, కొంత ఆదాయం ఉన్నవారు పైన పేర్కొన్న రేటు ప్రకారం వార్షికంగా సాధారణ చందా మరియు చందా వార్షిక జల్సా చెల్లిస్తే అతన్ని రేటు ప్రకారంగా చందా చెల్లించేవాడని అంటారు. అందుచేత మనల్ని మనం విశ్లేషించుకోవాలి, అల్లాహ్ తాలా మార్గంలో మనం ఎంత ఆర్థిక త్యాగం

చేస్తున్నామో, మన త్యాగం యొక్క స్థాయి ఏమిటి? మన చందా రేటు ప్రకారంగా ఉందా? మరియు సక్రమంగా చెల్లిస్తున్నామా? లేకా మనకు మనమే అన్యాయం చేసుకుంటూ, మన ప్రపంచాన్ని మరియు పరలోకాన్ని పాడుచేసుకుంటున్నామా? మనం ధనత్యాగం యొక్క హక్కును చెల్లించకపోతే, మనం దేవుని కరుణను మరియు అనుగ్రహాలను కోల్పోతాము. మరియు దీని ప్రమాదకరమైన పరిణామాలు మన హృదయాలను వణికిస్తాయి. మనలో కొంత మంది బడ్జెట్ రాసినా చెల్లింపులపై శ్రద్ధ చూపకపోవడం కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) చెప్పినట్లుగా,

"దైవ ధర్మం యొక్క సేవ కోసం ఎవరైనా ఏదైనా ఇస్తే, అల్లాహ్ తాలా ఒప్పందం చేసుకుంటాడు. మరియు ఈ ఒప్పందాన్ని నెరవేర్చనందుకు దేవునికి జవాబుదారీగా ఉంటాడు. మిగిలివున్న చందా అతని పేరు మీద బాకీ ఉండును. ఈ లోకంలో చెల్లించకపోతే భగవంతుని ముందు ప్రత్యక్షమైనప్పుడు అల్లాహ్ తాలా. వెళ్ళు, నరకంలో బాకీ చెల్లించి రా అని అంటాడు."

(మజ్లిస్ ముషావిరత్ 1933)

కావున తప్పనిసరి చందాల విషయంలో మనం ప్రత్యేకంగా రెండు విషయాల్లో శ్రద్ధ వహించాలి, ఒకటి మన చందాల బడ్జెట్ ఆదాయాన్ని బట్టి వ్రాయించాలి. రెండోది క్రమం తప్పకుండా చెల్లిస్తూ ఉండాలి. ఇది ప్రతి అహ్మదీయుని విధి. ఆదాయం ప్రకారం చెల్లించు చందా గూర్చి మన ప్రియమైన ఇమాం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా ఇలా అన్నారు. ఆర్థికంగా బలపడిన తరువాత కూడా పిసినారితనం ప్రదర్శించేవారు, అన్ని చందాలు అల్లాహ్ తాలా యొక్క ఆశీర్వాదాలను పోగుచేసే సాధనమని గుర్తుంచుకోవాలి. కావున వారు తమ సంపదలో పదహారవ వంతు అల్లాహ్ కోసం ఇస్తున్నారంటే, అది ఇచ్చే వారికే ప్రయోజనం. నీ సంపదను ఏడు వందల రెట్లు లేదా అంతకంటే ఎక్కువ చేసి తిరిగి ఇస్తానని అల్లాహ్ తాలా మరోక చోట ఉపదేశించాడు. కావున మీరు మీ సంపదలో మంచి భాగాన్ని అల్లాహ్ తాలా ఇవ్వడం మీ ప్రయోజనం కోసమే అని గుర్తుంచుకోవాలి. ఒక విశ్వాసి ఎల్లప్పుడు చట్టబద్ధమైన మార్గాల ద్వారా సంపదను సంపాదించాలని కూడా సూచించబడింది, ఎందుకంటే మీరు చట్టబద్ధమైన మార్గాల ద్వారా సంపాదించినప్పుడే మంచి సంపదను అల్లాహ్‌కు సమర్పించగలడు. ...... కావున, చందాదారుడు ఈ విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నప్పుడు, అతడి రూపాయి, అతని ఆదాయం, అతని సంపాదన స్వయంచాలకంగా శుద్ధి చేయబడతాయి. ఈ ధనత్యాగం అతనికి ఆత్మశుద్ధి సాధనంగా మారుతుంది. మరియు ఈ విధంగా అతడు దైవానికి దగ్గరవుతాడు. మరియు పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థనలకు కూడా అతడు వారసుడు అవుతాడు.

(జుమా ప్రసంగం, మార్చి 31, 2006)

మనం మన ఇమాం ఆజ్ఞలకు కట్టుబడి, స్వచ్ఛమైన మరియు మంచి సంపాదన నుండి ఉదా రంగా చందాలు ఇవ్వమనే అతడి ఆజ్ఞను పాటించినప్పుడు మాత్రమే, చందాదారులు అల్లాహ్ తాలా వాగ్దానాలతో ఆశీర్వదించబడతారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబి (ర) ఇలా ఉపదేశించారు.

"అల్లాహ్ తాలా మార్గంలో త్యాగం చేసేవారి త్యాగాలను అల్లాహ్ తాలా వృథా చేయడు. ఏ త్యాగ ధనుడి పిల్లలను ఆకలితో అలమటించుట మీరు చూశారా? హజ్రత్ వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం యొక్క కుటుంబాన్ని చూడండి, దేవుడు వారిని ఎంతగా అనుగ్రహించాడో, వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం దైవ మార్గంలో త్యాగం చేసిన కొద్దిపాటి రొట్టెల వలన ఈ అనుగ్రహం కల్గింది. ప్రవక్తుత్వం ఇంకా ఇవ్వబడలేదు. తన వద్ద వున్నదంతా దైవ మార్గంలో సమర్పించారు. ఆ త్యాగాల ఫలితమే నేడు అనుభవిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులే కాదు, నేడు వందలాది అహ్మదీ కుటుంబాలు ఒకే రకమైన త్యాగాల ఫలాలను తింటున్నాయి. వారి తల్లిదండ్రులు చాలా క్లిష్ట పరిస్థితుల్లో జీవించారు. వారి వద్ద ఏది ఉన్నా, పొదుపు చేసి దేవునికి సమర్పించారు. నేడు వారి సంతానం గుర్తుపట్టలేనంత స్థాయికి ఎదిగినారు. ఈ త్యాగాలలో వెనుకడుగు వేసినా వారి జీవితాలను చూడండి, వారి రూపాలు వేరు, పరిసరాలు వేరు, బుద్ధి వేరు, జ్ఞానం వేరు. కాని అల్లాహ్ తాలా మార్గంలో త్యాగాలు చేసిన వారి పిల్లలను దేవుడు ఆశీర్వదించాడు. వారిని గుర్తుపట్టవలసిన అవసరం ఉంది, వారిని నుండి మనం నేర్చుకోవలసింది చాలా ఉంది. ఈ భావన సజీవంగా ఉన్నంత వరకు ఈ కారవాన్ ముందుకు సాగుతూనే ఉంటుంది. ఈ అనుభూతిని పోగొట్టుకుని, మన తెలివితేటలు, ప్రయత్నాల ఫలితమనే అపోహలో పడిపోతే, దైవ దీవేనలకు దూరమవుతారు. మరి ఇప్పుడు దేనికి భయపడుతున్నారు.? దేవుని మార్గంలో ఖర్చు చేయువారు ఎప్పుడు ఖాళీ చేత్తో ఉండరు."

(జుమా ప్రసంగము, సెప్టెంబరు 10, 1982)

కావున, మన చందాలను ముఖ్యంగా తప్పనిసరి చందాలను, భగవంతుని భయంతో, దైవభక్తితో అంచనా వేయాలి, మన సామర్థ్యం యరియు ఆదాయాన్ని బట్టి భగవంతుడు ఇచ్చిన సంపద నుండి ఆయనకు సమర్పించాలి. ఎవరైనా కొన్ని అనివార్య కారాణాల వలన తన చందాలను రేటు ప్రకారంగా చెల్లించలేకపోతే, అతడు తన ఖచ్చితమైన ఆదాయాన్ని మరియు అవరోధాలను వ్రాసి ఖలీఫతుల్ మసీహ్ తో తక్కువ రేటు ప్రకారంగా చందా చెల్లించు అనుమతి పొందవచ్చును. కాని ఆదాయాన్ని దాచి పెట్టి, తప్పుగా చూపించి పాపం చేయకూడదు. హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఇలా ఉపదేశించారు. కొంత మంది కొన్ని అవరోధాల కారణంగా రేటు ప్రకారం చందా ఇవ్వలేరు, కాబట్టి తగ్గింపు అనుమతి తీసుకోండి. తప్పుడు స్టేట్‌మెంటు ఇవ్వకుండా, రాయితీ రేటుకు ఆమోదం పొందడం సత్యసంధత అవసరం. మరి అలాంటి వారికి ఎలాంటి ప్రశ్నలు అడగకుండా రాయితీ రేట్లు లభిస్తాయని దీని గురించి చాలా సార్లు చెప్పాను. కావున తమ ఆదాయాన్ని తప్పుగా చూపించినవారు తప్పుగా పేర్కొనడం వల్ల దోషులుగా మారుతారు. మరికొందరు ఈ తప్పుడు స్టేట్ మెంటు వలన తమ డబ్బులో అసంతృప్తిని సృష్టించుకుంటారు. తన దయతో పరిస్థితులను చక్కబెట్టిన భగవంతుడు అలాంటి వారిని కష్టాల్లోకి కూడా నెట్టే శక్తి సదా ఉండునని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. కావున, అల్లాహ్ తాలాతో ఎల్లప్పుడూ మన సంబంధాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. నేను ఇక్కడ చెప్పదలచుకున్న ప్రధాన విషయం ఏమిటంటే, చందా అనేది శిక్షణ మరియు ఆత్మను శుద్ధి చేసే సాధనం. కొందరైతే చందాలు ఇస్తూ కూడా తమ ఆదాయాన్ని తప్పుగా చూపుతూ దాగుడుమూతలు ఆడుతుంటారు. అలాంటి వారు చందాల వలన ఆత్మ శుద్ధి చేస్తానన్న అల్లాహ్ తాలా వాగ్దానంలో పాలుపంచుకోలేరు. అల్లాహ్ తాలాకు ప్రతి వ్యక్తి హృదయ స్థితి గురించి తెలుసు, అతడి నుండి ఏమి దాచబడలేదు, కావున అలాంటి చందాల వలన ప్రయోజనం ఉండదు.

(జుమా ప్రసంగం, మార్చి 31, 2006)

కావున తప్పనిసరి, రేటు ప్రకారంగా చెల్లించు చందాల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి. మనం సత్యం మరియు భక్తితో సరైన పద్ధతిలో చందాలను చెల్లించినప్పుడు, మనం ఖచ్చితంగా చందాల యొక్క శుభములు పొందుతాము. మన సంపద కూడా ధన్యం పొంది భగవంతుని ప్రసన్నం పొందుతుంది. కావున, మనం మన తప్పనిసరి చందాలను సమీక్షించుకోవాలి. మరియు రేటు ప్రకారం మన చందాలను నిజాయితీగా చెల్లించాలి. అల్లాహ్ తాలా మీకు విజయాన్ని ప్రసాదించుగాక, ఆమీన్.

ఇప్పుడు నేను నా ప్రసంగం యొక్క రెండవ భాగం వైపు వస్తాను, వసియ్యత్ యొక్క ప్రాముఖ్యత మరియు దాని శుభములు. వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం తన మరణానికి దగ్గరలో తన జమాత్‌కు రెండు విషయాలు చెప్పినారు. ఒకటి రెండవ శక్తి, ఖిలాఫత్ యొక్క ఆవిర్భావం, రెండవది వసియ్యత్ దైవిక వ్యవస్థలో ప్రవేశం. వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం తన రచన అల్ వసియ్యత్‌లో దీని గురించి వివరంగా ప్రస్తావించారు. ఇస్లాం విజయ పునాది కోసం అల్లాహ్ తాలా నా తర్వాత ఖిలాఫత్ వ్యవస్థను ఏర్పాటు చేస్తాడని తమరు స్పష్టంగా చెప్పారు. దానికి కట్టుబడి ఉండండి. రెండవది, ఇస్లాం ధర్మ ప్రచారం కోసం తమ సంపద మరియు ఆస్తిని విరాళంగా ఇవ్వాలి. ఈ సందర్భంగా, నేను వసియ్యత్ గురించి కొన్ని నివేదికలను ప్రవేశపెడుతాను. వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం ఇలా ఉపదే శించారు. "ఒక చోట ఒక సమాధి నాకు చూపించబడినది. అది వెండికంటే ఎక్కువ మెరియుచుండెను. దాని మృత్తికంతయు వెండిదైవుండెను. ఇది నీ సమాధి అని నాకు చెప్పబడినది. మరో ప్రదేశము నాకు చూపబడెను. దానిని **బహిష్తీ మఖ్బరహ్** అని పేరు పెట్టబడినది. అవి స్వర్గార్హులైన నీతిమంతుల సమాధులని ప్రకటించబడినది."

మరలా ఇలా ఉపదేశించారు,

"నా మరణము గూర్చి కూడా తరచుగా దైవవాణి అందడం వలన స్మశాన వాటిక కు తొందర చేయవలెనని నా నిర్ణయం. అందుచే వెయ్యి రూపాయలకు తక్కువ లేని మా తోట సమీపములో గల నా స్వంత భూమిని దీని కొరకు ప్రతిపాదించాను. అల్లాహ్ దీనినే **బహిష్తీ మఖ్బరహ్**గా చేసి శుభ ములు కలిగించు వలెనని నేను ప్రార్థించితిని. వాస్తవముగా ప్రపంచము కంటే ధర్మమునకు ప్రాముఖ్యతనిచ్చి, ప్రపంచ ప్రేమను వదిలి, దేవునికి అంకితమై, తమలో పవిత్రమైన మార్పు తెచ్చుకొని, ముహమ్మద్ ప్రవక్త (స.అ) అనుచరులవలే విశ్వాస, సత్య నిదర్శనాలు ప్రదర్శించిన ఈ సంఘపు పవిత్ర హృదయుల శయనాగారముగా అగుగాకా! **ఆమీన్ యా రబ్బుల్ ఆలమీన్** "

(అల్ వసియ్యత్, పేజి 20,21)

హుజూర్ అలైహిస్సలాం మరలా ఇలా ఉపదేశించారు,

" ఈ ఖబరస్తాన్ గూర్చి చాలా గొప్ప శుభవార్తలు నాకు లభించినవి. అల్లాహ్ ఈ ఖబరస్తాన్‌ను స్వర్గము అని పేర్కొనడ మేగాక ఇట్లు నుడివెను. اُنْزِلَ فِيْهَا كُلُّ رَحْمَةٍ అనగా ప్రతి అనుగ్రహము ఈ స్మశానములో

అవతరింపబడినది. ఈ స్మశానములో సమాధి అయినా ప్రతివారికి భాగము లేని అనుగ్రహము లేదు. కనుక అల్లాహ్ ఇట్టి స్మశానము కొరకు కొన్ని నిబంధనలు నియమించాలని నా మనస్సునకు ఇట్లు సువార్త నంపెను. నిజాయితి, సంపూర్ణ సరళత్వముతో ఆ నిబంధనలను పాటించువారే దీనిలో చేరగలరు. కావున ఆ మూడు నిబంధనలను అందరు పాటించవలసిందే.

హుజూర్ అలైహిస్సలాం బహిష్తీ మఖ్బరా సుందరీకరణ, పునరుద్ధరణకు అయ్యే ఖర్చులను మొదటి షరతుగా ప్రకటించారు. తమరు (అ) ఇలా ఉపదేశించారు, " అందువలన (1) మొదటి నిబంధన ఏమనగా ఈ ఖబరస్తాన్ లో సమాధియగుటకు కోరు ప్రతి వ్యక్తి తన సామర్థ్యానుసారము ఈ వ్యయముల కొరకు చందా ఇవ్వవలెను. ఈ చందా కేవలము ఇలాంటి వారి నుండే తీసుకొనబడును."

"(2) రెండవ నిబంధన ఏమనగా, సంఘ సభ్యులందరిలో ఎవరైతే తమ మరణానంతరము నిర్ణీత సూచనల ప్రకారము తమ సర్వ ఆస్తి నుండి పదవ భాగము ఇస్లాం వ్యాప్తికై, ఖురాన్ ఆదేశాల ప్రచారములో వెచ్చించుటకు ఇస్తానని వీలునామ వ్రాసిస్తారో అలాంటి వారు మాత్రమే ఈ ఖబరస్తాన్‌లో సమాధి చేయబడుదురు. ప్రతి సత్యవంతుడు, విశ్వాస పరుడు తమ వీలునామలో ఇంతకన్న ఎక్కువ కూడ వ్రాయవచ్చును, కాని ఇంతకంటే తక్కువ కాదు." "(3) తృతీయ నిబంధన ఏమనగా, ఈ ఖబరస్తాన్ నందు సామాధి అయ్యేవాడు ధర్మనిష్టాపరుడై వుండాలి, నిషేధించిన వాటి నుండి, విగ్రహారాధనకు, దురాచారాలకు దూరముగా వుండాలి. సత్యమైన, స్వచ్ఛమైన ముస్లింగా వుండాలి."

(అల్ వసియ్యత్ పేజి: 22-24)

ఒక వ్యక్తి వీలునామా నిబంధనల ప్రకారం జీవించి మరణించిన తరువాత ఈ బహిష్తీ మఖ్బరాలో ఖననం చేయలేకపతే, అటువంటి వ్యక్తిని ఈ స్మశానవాటికలో ఖననం చేసినట్లుగా పరిగణించబడుతుందని కూడా ఇక్కడ వివరించడం చాలా ముఖ్యం. దీని గురించి హుజూర్ అలైహిస్సలాం స్వయంగా ఇలా వివరించారు. " తమ ఆస్తిలో పదవ భాగమునకై వీలునామ వ్రాసినవాడు, తరువాత అకస్మాత్తుగా నదిలో పడి లేదా ఇతర దేశములో మృతి చెందినచో, అక్కడి నుండి పార్థివదేహాన్ని తీసుకరావడము కష్టసాధ్యమైనచో వారి వీలునామ రద్దుకాదు. దైవ దృష్టిలో ఆ వ్యక్తి ఈ ఖబరస్తాన్ లోనే సమాధి అయినట్లుగా నుండును."

(అల్ వసియ్యత్ పేజి : 30)

ప్రియమైన ప్రేక్షకులారా ! వసియ్యత్ వ్యవస్థ స్థాపన గొప్ప లక్ష్యాలను అర్థం చేసుకోవడం మరియు దాని గురించి లోతుగా ఆలోచించడం చాలా అవసరం. ఇది మన విశ్వాసానికి, చిత్తశుద్ధికి మరియు భక్తికి పరీక్ష. హజ్రత్ వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం ఇలా ఉపదేశిస్తున్నారు, " ఇది దైవ కార్యమని గుర్తుంచుకోవాలి. అతడు కోరినది చేయును. అతడు తమ ఆస్తిలో పదవ భాగమును లేదా అంతకు మించి కూడా దైవ మార్గములో అంకితము చేయాలనే ఉత్సాహము గల వారు తమ విశ్వాసమును ధృమీకరింతురనునది మనము స్వయముగా గమనిస్తున్నాము."

(అల్ వసియ్యత్ పేజి: 33)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) వసియ్యత్ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత మరియు గొప్పతనాన్ని ప్రస్తావిస్తూ ఇలా ఉపదేశించారు, వసియ్యత్ వ్యవస్థ చాలా గొప్పది, వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం దీనికి చాలా ప్రత్యేకతను నొసంగినారు, అల్లాహ్ తాలా ప్రత్యేక ప్రేరణతో దీనిని స్థాపించారు. ఏ విశ్వాసి దాని ప్రాముఖ్యతను మరియు గొప్పతనాన్ని తిరస్కరించలేడు. వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం స్థాపించిన మొత్తం వ్యవస్థ స్వర్గపు, దైవిక మరియు ప్రేరేపిత వ్యవస్థ, అయితే వసియ్యత్ వ్యవస్థ అనేది  అల్లాహ్ తాలా ప్రత్యేక ప్రేరణతో స్థాపించబడిన వ్యవస్థ మరియు వసియ్యత్ అనేది ప్రాపంచికత పై ధర్మానికి ఆధిక్యతను ప్రదర్శించడానికి ఒక ఆచరణాత్మక రుజువు. ప్రపంచం పై ధర్మానికి ఆధిక్యతనిస్తామని చేసినది ఒక ప్రతిజ్ఞ. ప్రాపంచికతపై ధర్మానికి ఆధిక్యతనిస్తానని చేసిన వాగ్దనం నెరవేరిందా లేదా అని చాలా మంది ఆశ్చర్యపోయారు. అప్పుడు దేవుని దయ ఉద్వేగభరితంగా మారి వాగ్దత్త మసీహ్ మసీహ్ అలైహిస్సలాం ద్వారా, వారి ప్రతిజ్ఞ నెరవేరిందో లేదో తెలుసుకోవాలనుకునే వారికి వసియ్యత్ అనేది మంచి మార్గం. దీనిని అనుసరించడం ద్వారా వార తమ ప్రమాణాలను నెరవేర్చుకోగలరు. ఎందుకంటే, అటువంటి పరిపూర్ణ విశ్వాసులను ఒకే చోట  చూసి భావి తరాలు తమ విశ్వాసాన్ని పునరుద్ధరింపజేసేందుకు అల్లాహ్ తాలా వారిని అలాంటి వారిని ఒకే చోట సమాధి చేయాలిని సంకల్పించాడని వసియ్యత్ లో ఒక షరతు గలదు. ఒక వ్యక్తి హజ్రత్ వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం వివరించిన పద్ధతి ప్రకారంగా వసియ్యత్ చేసి, దానికి కట్టుబడి ఉండి, పరిపూర్ణ విశ్వాసాన్ని కలిగి ఉండకపోతే ఎలా? తమ ప్రతిజ్ఞ నెరవేరిందో లేదో తెలియక తమ హృదయాలలో అసంతృప్తితో ఉన్న మరియు ఆత్రుతగా ఉన్న వ్యక్తుల కోసం వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం దైవ ఆజ్ఞతో వసియ్యత్ చేయండని ఆదేశించారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా ఉపదేశించారు,

"వసియ్యత్ చేసి వసియ్యత్ (వీలునామా) చేసిన తరువాత దానికి కట్టుబడి ఉండి, బహిష్తీ మఖ్బరా లో సమాధి కవావడ అనేది ధార్మన్ని ప్రాపంచికత పై ఆధిక్యతనివ్వడమే. ఈ వసియ్యత్ గూర్చి హజ్రత్ వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం కొన్ని పరిమితులు విధించారు, అనగా గరిష్టంగా 1/3 వాటా మరియు కనిష్టంగా 1/10 వాటా ఇవ్వాలి మరణానంతరం. మరియు జీవితంలో ఒక వ్యక్తి తన ద్వారా పోషించబడు బంధువులు ఇతరుల ముందు చేతులు చాచాల్సిన అవసరం లేని మేరకు దైవ మార్గంలో ఖర్చు చేయవచ్చును. ఈ పరిస్థితిలో, అతను తన సంపదలో సగం లేదా మూడు వంతులు ఇచ్చినా పరవా లేదు. అతను తన పోషణ బాధ్యతగా భావించే వ్యక్తులు ఇతరులపై ఆధారపడకుండా చూసుకోవాలి.

(జుమా ఖుత్బా, మే 4, 1928)

హజ్రత్ మస్లేహ్ మౌవూద్ (రజి) మానవాళి యొక్క సమస్యలకు పరిష్కారం మరియు పేదరికం మరియు ప్రపంచం నుండి బాధలను తొలగించే ఏకైకా మార్గంగా వసియ్యత్ వ్యవస్థను అభివర్ణించారు. ఇది దాని గొప్ప శుభాలలో నుండి ఒకటి. వారు ఇలా ఉపదేశించారు.

" వసియ్యత్ వ్యవస్థ పూర్తయినప్పుడు, దానితో కేవలం ప్రచారమే కార్యక్రమాలే కాదు. ఇస్లాం పరిధిలోని ప్రతి మానవుని అవసరాలు నెరవేరుతాయి. దుంఖం మరియు కష్టాలు ప్రపంచం నుండి నిర్మూలించబడతాయి. ఇన్షా అల్లాహ్ , అనాథ అడుక్కోడు, వితంతువు ప్రజల ముందు చేతులు చాచదు, నిరుపేదలు కలవరపడరు ఎందుకంటే, వసియ్యత్ పిల్లలకు తల్లిగా, యువకులకు తండ్రిగా, మహిళలకు మద్దతుగా, బలవంతం లేకుండా సోదరుడ తన సోదరుడికి దీనితో సహాయం చేస్తాడు. అతని త్యాగం ప్రతిఫలం లేకుండా ఉండదు, ప్రతి దాత అల్లాహ్ తాలా నుండి మంచి ప్రతిఫలాన్ని పొందుతాడు. ధనవంతుడు మరియు పేదవారు ఎవరూ పేదరికంలో ఉండరు. ఒక జాతి ఇంకో జాతితో పోరాడదు. దాని అనుగ్రహం మొత్తం ప్రపంచానికి విస్తరిస్తుంది."

(నిజామే నౌ. 130)

మన ప్రియమైన ఇమాం హజ్రత్ అక్దస్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా వసియ్యత్ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత మరియు శుభములు మరియు దాని ప్రమేయం గురించి జమాత్ సభ్యుల దృష్టిని పదేపదే ఆకర్షిస్తున్నారు. నేను వారి ప్రసంగాల నుండి కొన్ని సారాంశాలను ఇక్కడ ప్రవేశ పెట్టదలచాను. హుజూర్ అన్వర్ ఇలా ఉపదేశించారు, ఈ కాలంలో అల్లాహ్ తాలా దైవ సామీప్యాన్ని నిర్ధారించే వ్యవస్థ ఇది. ధర్మం కోసం త్యాగాలు చేసే వ్యవస్థ ఇది. ప్రపంచంలో కష్టాల్లో ఉన్న మానవాళికి సేవ చేసే వ్యవస్థ ఇది. కావున ప్రతి అహ్మదీ ఈ విషయాలు విన్న తర్వాత ఆలోచించాలి. మరియు అతడు ఈ వ్యవస్థలో ఏ శ్రద్ధతో మరియు కృషితో చేరాలో చూడాలి. వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం యొక్క ప్రమాణాలను నెరవేర్చగల స్థాయికి, మా మంచితనం యొక్క ప్రమాణాలు చేరుకోలేదని కొందరు భావిస్తూ వుంటారు. గుర్తుంచుకోండి, ఈ (వసియ్యత్) వ్యవస్థ ఎంతటి విప్లవాత్మకమైన వ్యవస్థ అంటే సదుద్దేశంతో ఇందులో చేరి,చేరిన తర్వాత తమరు (అ) ఆదేశించినట్లుగా తమను తాము మెరుగుపరుచుకోవాలని ప్రయత్నిస్తే, ఈ వ్యవస్థ యొక్క దీవెనతో, చాలా చాలా సంవత్సరాల దూరంలో ఉన్న ఆధ్యాత్మిక మార్పు కొన్ని రోజుల్లో, కొన్ని రోజుల దూరంలో గల ఆధ్యాత్మిక మార్పు కొన్ని గంటల్లో నిర్ణయింయబడుతుంది. కావున అహ్మదీయులు తమ స్వంత సంస్కరణ కొరకు ఈ వ్యవస్థలో చేరాలి. మరియు హజ్రత్ వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం గారు ఈ వ్యవస్థలో పాల్గొనువారి గూర్చి చేసిన దువాలలో పాలుపంచుకోవాలి. (యు.కే. వార్షిక సమావేశము 2004)

పవిత్రమైన విసియ్యత్ వ్యవస్థలో చేరుట ప్రాముఖ్యతను వివరిస్తూ, 21 జూలై, 2005న ప్రపంచంలోని  అహ్మదీయులందరికి ఒక ప్రత్యేక సందేశానిస్తూ మన ప్రియమైన ఖలీఫా గారు ఇలా ఉపదేశించారు,

"ప్రపంచంలోని అహ్మదీయులందరికీ నా సందేశం ఏమిటంటే, వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం మాటల వెలుగులో, వారి కోరిక ప్రకారం ముందుకు సాగండి, మరియు ఈ ఆర్థిక త్యాగ వ్యవస్థలో చేరండి. మీ సంస్కరణ కోసం, మరియు మీ మంచి ముగింపు కోసం. అల్లాహ్ తాలా యొక్క ఆనందం కోసం ముందుకు సాగండి, అతడి స్వర్గానికి వారసులుగా అవ్వండి. ఈ వ్యవస్థలో చేరి స్వర్గానికి చేరిన ప్రజల సమాధులు కూడా వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాంకు చూపించబడ్డాయి. ఇది స్వర్గపు సమాధి అని దేవుడు వారికి చేపించాడు. నేను చెప్పినట్లు పూర్తి శ్రద్ధతో ఈ వ్యవస్థలో చేరండి. ఇందులో చేరిన వారు తమ భార్యా పిల్లలను మరియు బంధుమిత్రులను కూడా ఈ వ్యవస్థలో చేర్పించుటకు ప్రయత్నించాలి. దేవుని మసీహ్ పిలుపుకు ప్రతిస్పందనగా త్యాగాల యొక్క ఉన్నత ప్రమాణాలను నెలకొల్పండి." **(23వ పేజిలో చదవండి)**

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర- సమన్వయం, సహనశీలత కోణంలో"

**(ఉపన్యాసం: మౌలాన హమీద్ కౌసర్ గారు, నాజిర్ దావతే ఇలల్లాహ్ మర్కజీయ, ఖాదియాన్)**

**వ ఇజ్ ఖాల ఈసబ్‌ను మర్యమ యాబనీ ఇస్రాయిల ఇన్ని రసూలు ల్లాహి ఇలైకుం ముసద్ధిఖన్‌ల్లిమా బయిన యదయ్య మిన తౌ్రాతి వ ముబష్షిరన్ బి రసూలిన్ య్యాతి మ్మిమ్ బాఅది ఇస్ముహూ అహ్మద్ ఫలమ్మా జాఅహుం బిల్ బయ్యినాతి ఖాలూ హాజ సిహ్‌రున్ ముబీన్ (అస్సఫ్:7)**

అనువాదం: మరియమ్మ కుమారుడు ఏసు ఇట్లనినది (జ్ఞప్తి తెచ్చుకొనుడు) ఓ ఇస్రాయాల్ సంతతి ప్రజలారా! నిశ్చయముగా నేనే మీ వద్దకు అల్లాహ్ ప్రవక్తగా వచ్చిన వాడను. తౌరాత్‌లో నుండి నా ముందున్న దానిని ధృవపరుచు, ఒక గొప్ప ప్రవక్త శుభవార్తనిచ్చును. అతడు నా తరువాత వచ్చును. అతని నామము అహ్మద్ . కనుక అతడు స్పష్టమైన సంకేతాములతో వారి వద్దకు వచ్చినప్పుడు వారిట్లనిరి: ఇదొక స్పష్టమైన మంత్రజాలము.

గౌరవనీయులైన పాఠకులకు అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబరకాతహు. నేను " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర- సమన్వయం, సహనశీలత కోణంలో" అనే అంశంపై ఉపన్యసించచున్నాను.

మీరు ఆలకించిన ఈ సూక్తిని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి. " వ ముభష్షిరన్ బిరసూలిన్ యాతి మిమ్ బఅది ఇస్ముహు అహ్మద్ లో చివరి కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధి ఒకరు అవతరించెదరు అనే సంకేతము గలదు. ఒకరకముగా అతడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తము వలె ఉండును. అతని పేరు ఆకాశంలో అహ్మద్ అని లిఖించబడింది. అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ రూపంలో శాంతియుతంగా ధర్మమును వ్యాపింపజేయును. "

(అర్బయీన్ భాగం 3, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 421)

నేటి కాలంలో ఇస్లాం ధర్మమును శాంతియుత మార్గంలో ప్రకాశింపజేస్తూ ప్రపంచం ముందు ప్రవేశ పెట్టుటకు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. కాని కష్టతరమైన విషయమేమనగా ప్రపంచీకులలో అధికులు శాంతియుత ధర్మమైన ఇస్లాంను మరియు దాని వేవేకవంతమైన బోధనలు స్వీకరించుటకు సిద్దముగా లేరు. అధికులు బాహ్యముగానే కఠిన వైఖరిని ప్రదర్శిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి జమాఅత్ సభ్యులకు కష్ట, నష్టాలు కల్గిస్తూనే ఉన్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ బాధలన్నింటిని ఎంతో సహనంతో, ఓర్పుతో భరిస్తూ వచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి వ్యతిరేకులను ఈ ఉదాహరణ ద్వారా వర్ణించవచ్చును. ఒక తల్లి తన కుమారుని స్వస్థత కోసం, ఆరోగ్యం కోసం అతనికి చేదు మందును త్రాపిస్తుంది. కాని ఆ బాలుడు ఆ మందును త్రాగుటకు సముఖతను చూపడు. అంతేగాకా అతడే స్వయముగా తన తల్లిని తన చేతులతో, కాళ్ళతో తన్నుతూ, గిచ్చుతుంటాడు. కాని అవగాహన కల్గిన తల్లి తన కుమారుని చేష్టలను ఎంతో సహనంతో ఓర్పుతో భరిస్తుంది. ఆపై ఆ మందు త్రాగనంత వరకు ఆ బాలుడిని వదిలిపెట్టదు. ఈ స్థితిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పినారు.

" నేను అవతార పురుషున్ని కావున నాకు సాధ్యమైనంత వరకు ముసల్మానులలో పేర్కొనిపోయిన చెడులను దూరం చేస్తూ, సులక్షణాలను, గాంభీర్యమును, సృజనాత్మకతను అలవర్చుతూ, వారిని సన్మార్గము, న్యాయబద్ధమైన మార్గము వైపు ఆహ్వానించెదను. అంతేగాకా నేను ముస్లింలందరికి, క్రైస్తవులకు, హైందవులకు, ఆర్యులకు తెల్పు విషయమేమనగా, ప్రపంచములో నాకంటు శత్రువులెవరు లేరు. నేను మానవజాతిని ఎంతగా ప్రేమిస్తున్నాననగా, ఒక తల్లి తన బిడ్డను ప్రేమించినంతగా, అంతకు మించి కూడ. నేను కేవలం సత్యమును హత్యచేయుచున్న చెడు సిద్దాంతాలకు శత్రువును. మానవుల పట్ల సానుభూతి కనబర్చడం నా విధ్యుక్తధర్మం. అసత్యము, అన్యారాధన, దౌర్జన్యం, అన్యాయము, అన్ని రకాల చెడులను, చెడు లక్షణాలను వదిలించడం నా సిద్దాంతం."

(అర్బయీన్ భాగం 1, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 344)

పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యాన్ని హత్య చేయుచున్నటు వంటిఈ చెడు సిద్దాంతాలను ప్రపంచీకుల ముందు ప్రవేశపెట్టి వాటిని రద్దుచేయడం, సవరించడం ప్రారంభించగానే వారికి ఎన్నో రకాల కష్టనష్టాలను ఎదుర్కొవలసి వచ్చింది. వాటిని తట్టుకొనుటకు వారు ఎంతో ధైర్యమును, ఓర్పును, సమన్వయము వంటి సిద్దాంతాలతో ఉత్తమమైన ఆదర్శమును చూపెను. వాటిలో నుండి కొన్ని ఉదాహరణలను నేనిప్పుడు మీ ముందు ప్రవేశపెట్టేదను.

పాఠకులారా! ఏప్రిల్ 1893వ సంIIనకు చెందిన సంఘటన ఇది. అమృత్‌సర్‌కు సమీపంలో గల జండియాల పట్టణములో గల క్రైస్తవమత పెద్ద డాక్టర్ హెన్రి మార్టన్ క్లార్క్ క్రైస్తవమతమునకు ప్రాతినిధ్యం వహిస్తూ ముసల్మానులను లిఖితపూర్వక చర్చలకు రావలసిందిగా ప్రకటన పూర్వకముగా చాలెంజ్ చేసెను. అంతేగాకా జండియాల ముసల్మానులు తమ ఉలమాలను ఈ చర్చలలో పాల్గొనునట్లు చేసి సత్యధర్మమును గూర్చి అన్వేషించగలరని, లేనిచో వారు శాశ్వతముగా మౌనం వహించగలరని ప్రకటన కూడ చేసిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ లిఖితపూర్వక చాలెంజ్‌ను స్వీకరించిరి. మే 22, 1893 నుండి జూన్ 5, 1893 వరకు అనగా 15 వరకు ఈ వాగ్వివాదములు అమృతసర్‌లో కొనసాగెను. అల్లాహ్ తాలా కృప వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ వాగ్వివాదములలో విజయం చేకూరింది. కాని ఈ విజయము క్రైస్తవుల హృదయాలలో ఈర్ష్య, అసూయకు దారి తీసింది. 4 సంవత్సరముల వరకు వారికి ప్రతికారం తీసుకునే అవకాశమే లభించలేదు. కాని 1897లో డాక్టర్ మార్టన్ క్లార్క్ మరియు అతని అనుయాయులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ (అలైహిస్సలాం) గారు అబ్దుల్ హమీద్ అనే వ్యక్తిని మార్టన్ క్లార్క్‌ను హతమార్చమని ఖాదియాన్ నుండి అమృతసర్‌కు పంపినాడనే ఒక అసత్య మరియు నిరాధార వ్యాజ్యమును మోపడమైనది. ఈ వ్యాజ్యముకు చెందిన వాదోపవాదనలు గుర్దాస్‌పూర్ జిల్లా న్యాయస్థానములో జరుగుచున్నవి, కాని ఆ న్యాయస్థానానికి బటాలలో నివాసముంటున్న ఆంగ్లేయ జిల్లా న్యాయధికారి కేప్టన్ డగ్లస్‌యే అధికారి. వరసగా 10 రోజుల వరకు ఈ వ్యాజ్యము కొనసాగింది. ఈ వ్యాజ్యమును క్షుణ్ణముగా పరిశీలించిన పిదప ఆగస్టు 20, 1897లో కేప్టనఎ డగ్లస్ జిల్లా న్యాయాధికారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నిరపరాధియని తీర్మానిస్తూ వ్యాజ్యమును కొట్టివేసెను. ఆపై వారి(అ)ని ఉద్దేశిస్తూ ఇలా సంభాషించిరి:

" డాక్టర్ హెన్రి క్లార్క్‌పై అపరాద వ్యాజ్యమును వేయదలుచుకున్నారా? ఒకవేళ మీరు వ్యాజ్యము వేయదలుచుకున్నచో మీకు చట్టపరముగా హక్కు కల్పించబడును." అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్షణం ఆలోచించకుండా " నేను ఎలాంటి వ్యాజ్యమును వేయదలుచుకోలేదు. నా వ్యాజ్యము దేవుని వద్ద కొనసాగును."

(సీరత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచయిత యాకూబ్ అలి ఇర్ఫాన్ గారు.)

పాఠకులారా! ఈ ఘటన చోటు చేసుకున్న సందర్భానికి సుమారుగా 1300 సంవత్సరాలకు పూర్వము కూడ ఇలాంటి సంఘటనయే పవిత్రమైన మక్కా పట్టణంలో చోటు చేసుకుంది. ఆ సమయంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదురుగా వారి (స) ప్రాణ శత్రువులు నిలబడి ఉండిరి. వారి దౌర్జన్యములు ప్రపంచ మొత్తానికి తెలుసు. ఆ సమయంలో గల చట్టాలు వారకి ప్రతీకారం తీర్చుకునే అవకాశమును కల్పిస్తున్నాయి. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం లా తస్‌రీబ అలైకుముల్ యౌమ్ (నేడు మీపై ఎలాంటి ప్రతీకార చర్యలు తీసుకొనబడవు, మీరు స్వతంత్రులు) అని ప్రకటించారు. పూర్తిగా ఆ విధముగానే నేటి కాలములో కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండవ అవతరణకు ప్రతి రూపం (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ) కూడ తన ప్రాణ శత్రువును నీపై నేను ఎలాంటి వ్యాజ్యమును మోపలేను, నా వ్యాజ్యము దేవుని వద్ద కొనసాగునని ప్రకటించిరి. ఏ ఓర్పు, సహనం, సంయమనం, ధైర్యంను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రదర్శించిరో వాటినే వారి శిష్యుడు కూడ వారి అడుగుజాడలో నడుస్తూ ప్రదర్శించెను.

పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం భవిష్యవాణిని బాహ్యముగా పూర్తి చేయుటకు ఖాదియాన్‌లో మస్జిద్ అక్సా మరియు మినారతుల్ మసీహ్‌ని నిర్మించుటకు మార్చి 13, 1903న ఒక ఇటుకపై దుఆ చేసి వాటి శంకుస్థాపన చేసిరి. మినారతుల్ మసీహ్ నిర్మాణంను గూర్చి ఖాదియాన్‌కు చెందిన వారి (అ) వ్యతిరేకులకు తెలియగానే వారు అధికారులకు పిర్యాధు చేసిరి. అంతేగాకా మినారతుల్ మసీహ్‌ను అడ్డుకొనుటకు తమ శాయశక్తుల ప్రయత్నించిరి. తదణుగుణముగా వాస్తవాన్ని గ్రహించుటకు, పర్యవేక్షణ చేయుటకు మే8, 1903న బటాల తహసిల్దార్‌ను ఖాదియాన్‌కు పంపడం జరిగింది. మస్జిద్ ముబారక్‌ను అంటిపెట్టుకొని ఉన్న బైతుల్ ఫికర్ అనే గదిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తహసిల్దార్‌ను కలుసుకొనిరి. ఆ సమయంలో పిర్యాధు చేయువారు కూడ వెంట ఉన్నారు. హుజూర్

అలైహిస్సలాం వారికి మినారతుల్ మసీహ్‌ని నిర్మించుటకు గల కారణంను, ఉద్దేశమును తహసిల్దార్‌కు తెలియజేసిరి. పిర్యాధు చేసినవారిలో బుధామిల్ గారు కూడ అక్కడే ఉండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తహసిల్దార్‌ను ఉద్దేశిస్తూ ఇలా సంభాషించిరి. పిర్యాధు చేసిన బుధామిల్ గారు నన్ను బాల్యం నుండే గమనిస్తున్నారు. కావున బాల్యం నుండి నేటి వరకు వారికి ప్రయోజనం చేకూర్చు అవకాశం లభించిన ప్రతిసారి నేను వారికి ప్రయోజనం చేకూర్చకుండా ఎప్పుడైనా ఉన్నానా?. అదే విధముగా వారికి నాకు నష్టము కల్గించు సమయం ఎదురైనప్పుడు వారు నాకు నష్టం చేకూర్చకుండా ఉన్నారా? అని మీరు వారినే స్వయముగా అడిగి తెలుసుకొండి, ఉల్లేఖించువారు ఇలా ఉల్లేఖించిరి. బుధామిల్ గారు సిగ్గుతో తల వంచుకొని కూర్చున్నారు గాని ఒక్కమాట కూడ పలుకలేదు.

మోమినీన్ (ర) గారితో వారికి అహారం పంపించమని తెలిపేవారు. (హజ్రత్ రసూల్ బీబీ భర్త హాఫిజ్ హామిద్ అలి) గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఇలాంటి దుష్టులకు ఏమి ఇవ్వకూడదని విన్నవించుకోగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు సమాధానం ఇచ్చేవారు. “ఒకవేళ ఎవరైన చెడు తలపెట్టినచో దానిని దేవుడు ఎరుగును. మనం వారిని ఏమి అనకూడదు.”

(సీరతుల్ మహ్ది భాగం 4, పుట 103, ఉల్లేఖన సంఖ్య 1130)

ఆ ఇద్దరు సోదరులు అనగా మిర్జా ఇమామోద్దీన్‌మరియు మిర్జా నిజామోద్దీన్ గార్లు జనవరి5, 1900వ సంవత్సరమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి అనుచరులకు ఇబ్బంది కల్గించుటకు మస్జిద్ ముబారక్ క్రింది నుండి వెళ్ళే చిన్నటి దారిని ఇటుకలతో గోడను నిర్మించి మూసివేసిరి. దాని వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు మరియు అనుచరులకు మస్జిద్ ముబారక్ వెళ్ళుటకు చాలా దూరం నుండి తిరిగి రావలసి వచ్చేది. ఆ దారి కూడ సరైనది కాదు. గుంతలమయమైనది. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన అనుచరులను మిర్జా ఇమామోద్దీన్ వద్దకు పంపించి ఈ దారిని మూసివేయకుమని, దీని వలన అతిథులకు ఇబ్బందులు ఎదురవుచున్నాయని, ఒకవేళ భూమి కావలసి ఉన్నచో నా భూమిలో నీకు నచ్చిన ప్రాంతాన్ని ఆక్రమించుకోమ్మని ప్రేమతో నచ్చజెప్పుటకు పంపిరి. మిర్జా ఇమామోద్దీన్ ఈ విషయమును వినడంతోనే ఆగ్రహం చెందెను. అతడు ( హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ) స్వయముగా ఎందుకు రాలేదు. మీరు ఎవరో నాకు తెలియదు. ఆ తరువాత ఇలా అనెను. దైవవాణి అవతరించడం ప్రారంభమైననాటి నుండి అతనికి ఏమైనదో అర్థం కావడం లేదు?.

అక్కడి నుండి ఎలాంటి స్పందన రానందున జిల్లా ముఖ్యాధికారి అయినా డిప్టి కమిష్నర్ గారికి తమ బాధలను విన్నవించుకొని, తమ సమస్యల పరిష్కారానికి తగిన మార్గం చూపమని వేడుకొనుటకు ఒక బృందంను పంపిరి. కాని డి.సి వ్యవహారశైలి కూడ ప్రతికూలముగానే ఉండెను. నలువైపుల నుండి ఈ సమస్యకు పరిష్కారం లభించు మార్గాలు మూసుకపోగా చివరికి వారు గుర్దాస్‌పూర్ జిల్లా న్యాయస్థానంలో వ్యాజ్యమును అప్పీల్ చేసిరి. తేది ఆగస్టు 12, 1901నాడు ఈ వ్యాజ్యము తుది తీర్పు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పక్షంలో వెలువడెను. అంతేగాకా జిల్లా న్యాయమూర్తి గారు మిర్జా ఇమామోద్దీన్‌పై వ్యాజ్యపు ఖర్చులను చెల్లించుమని ఆదేశించడమే కాకుండా 100 రూపాయల జరిమాన కూడ విధించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం న్యాయవాది హుజూర్ గారిని సంప్రదించకుండానే ఖర్చుల చెల్లింపు ఆదేశాలను తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవడం ప్రారంభించెను. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గుర్దాస్‌పూర్‌లో ఉండిరి. వారు ఖాదియాన్‌లో లేని సమయంలో ఇద్దరు ప్రభుత్వ అధికారులు ఖాదియాన్‌కు వచ్చిరి. మిర్జా ఇమామోద్దీన్ వ్యాజ్యపు మధ్య కాలంలోనే మృతి చెందెను. మిర్జా నిజామొద్దీన్ గారు ఒక్కరే సజీవంగా ఉండిరి. కాని అతడు చేసిన దౌర్జన్యముల వలన అతని స్థితి ఎంతగా దిగజారినదనగా అతని వద్ద జిల్లా న్యాయస్థానము చెల్లించమని ఆదేశించిన ఖర్చులకు సరిపడ డబ్బు (144) నూట నలభైనాలుగు రూపాయల, (5) ఐదు అణాల, (7) ఏడు పైసలు లేకుండెను. తన వద్ద ఏమి లేనందున మిర్జా నిజామొద్దీన్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి చేరి నేను ఆ డబ్బును చెల్లించలేను కావున క్షమించమని కోరెను.

ఖాదియాన్ నుండి 20 కిలో మీటర్ల దూరంలో గుర్దాస్‌పూర్‌లో ఉన్న హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ విషయం తెలియగానే వారు ఇట్లనిరి. ఒకవేళ నేను ఈ సమయంలోనే నా వ్యక్తులను ఖాదియాన్‌కు పంపనిచో ఆ ఖర్చును మేము క్షమించామని వారికి తెలుపనిచో నాకు రాత్రివేళ నిద్ర పట్టదు. అంతేగాకా నా అనుమతి లేకుండా ఖర్చు చెల్లింపు కోసం ఆదేశాలు జారిచేసిన విషయం జరిగిందని, అందుకు క్షమాపణలు కోరుచున్నట్లు కూడ సందేశం పంపిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ స్థితిని గూర్చి ఈ విధముగా తెల్పిరి. నేను దేవుని ప్రమాణపూర్తిగా తెల్పుచున్నాను ఒకవేళ ఏ వ్యక్తి అయినా నన్ను వేల సార్లు మోసగాడు, అసత్యవంతుడని ప్రచారం చేసిన, నన్ను వ్యతిరేకించుటకు అన్ని రకాలుగా ప్రయత్నించి చివరికి నాతో సంధి చేసుకోనుటకు ముందుకు వచ్చినచో అతడు నన్ను ఎన్ని విధాలుగా దూషించినాడు, ఎన్ని విధాలుగా నన్ను వ్యతిరేకించాడు అనే ఆలోచనలే నా మనస్సులో కలుగవు, కలుగలేవు కూడ. (అతనితో నేను సంధి చేసుకొందును.)

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 74, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

పాఠకులారా!జనవరి 28, 1903న ఒక అహ్మదియ్య వ్యతిరేకుడు మౌల్వీ కరీం దీన్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై ఒక వ్యాజ్యము వేసెను. ఈ వ్యాజ్యము గుర్దాస్‌పూర్ జిల్లా మొదటి జిల్లా న్యాయస్థానపు న్యాయమూర్తి చందూలాల్ ఆధ్వర్యంలో కొనసాగుచున్నది. ఇతడు జమాఅత్‌ను గూర్చి అసూయను కల్గి ఉన్నాడు. వ్యాజ్యము వాదోపవాదములు జరుగుచున్న సమయంలో ఇతని ప్రవర్తన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో విభిన్నముగా ఉండేది. వారు (అ) ఆ దుష్ప్రవర్తనను ఎంతో ఓర్పుతో భరించెవారు. ఒకరోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సాక్షము చెప్పవలసి ఉండెను. ఆరోజు హుజూర్ గారి వాదనలను వినుటకు, హుజూర్ గారిని చూచుటకు అధిక సంఖ్యలో ప్రజలు గుమి కూడిరి. ఫలితముగా చందులాల్ ప్రాంగణములోనే న్యాయశాఖను నిర్వహించెను. ఆ సందర్భమున అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఈ విధముగా ప్రశ్నించెను. మీరు సంకేతములు కూడ చూపిస్తారని వాగ్దానము చేసినారా?. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో ధైర్యంతో , గంభీరత్వముతో అవును అని సమాధాన మిచ్చిరి. మరి కొద్ది క్షణాల తరువాత మరల ఇట్లనిరి. మీరు ఏ సంకేతమును చూపించమని కోరిన నేను ఇక్కడే చూపించెదను. ఈ సమాధానంను విని న్యాయమూర్తి గడ్డ కట్టుకపోయిన వాని వలే నిలబడిపోయెను. అంత బిగ్గరగా ప్రకటన చేయడం వలన ప్రజలకు ఒక మంచి ప్రభావం ఏర్పడింది. మరొక సందర్భములో న్యాయమూర్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఇన్ని ముహీనున్ మన్ అరాద ఇహనతక అని దేవుడు స్వయముగా నీకు తెల్పినాడా? అని ప్రశ్నించెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు సమాధాన మిచ్చిరి. ఇది దేవుని వాక్కు. అతడు నాతో ఈ వాగ్దానము చేసెను. అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశిస్తూ “ నిన్ను అవమాన పర్చుటకు ఆలోచించు వాడిని నేను అవమానపర్చేదను” అని తెల్పినాడు. మరల న్యాయమూర్తి నిన్ను అవమాన పర్చినవాడు అవమానించబడునా?. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖచ్చితముగా అని సమాధాన మిచ్చిరి. అందుకు న్యాయమూర్తి: ఒకవేళ నేను అవమాన పర్చినచో?. హుజూర్ ఎంతో గంభీరత్వముతో: ఎవరైన ఒకటే. న్యాయమూర్తి రెండు మూడ నాలుగు సార్లు ఇలాగే ప్రశ్నించెను. హుజూర్ అలైహిస్సలాం పదే పదే ఒకే సమాధానంను ఇచ్చిరి. వారు ఎవరైనా సరే. ఆ తరువాత న్యాయమూర్తి మౌనం వహించిరి.

న్యాయమూర్తి లాల చందూలాల్ మౌనం వహించాడు గాని, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానం చేసిన ఆ దైవం మాత్రం తాను అత్యంత న్యాయనిర్ణేతననే విషయమును చందూలాల్‌కు చూపించెను. ప్రభుత్వం కొన్ని కారణాల వలన చందులాల్‌ను క్రింది న్యాయస్థానమునకు నియమిస్తూ అతనిని ముల్తాన్‌కు బదిలి చేసింది. కొంత కాలం తరువాత అతడు పదవి విరమణ పొంది పెన్షన్ (భవిష్యనిధి) తీసుకొని లుధియానకు వచ్చెను. అక్కడ అతని పరిస్థితి చాలా దీనంగా మారింది. చివరికి అతడు మేధోశక్తిని కోల్పోయి ఈ ప్రపంచము నుండే వెళ్లిపోయెను.

ఖుద్రత్ సే అప్నీ జాత్‌కా దేతాహై హాఖ్-ఏ- సబూత్
ఉస్ బేనిషాఁ కిచెహ్‌రా నుమాయి యహీ తో హై.

పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవాదేశం ప్రకారం మార్చి 23, 1889న అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపన పంజాబ్ లోని ప్రముఖ పట్టణమైన లుధియానాలో చేపట్టెను. ఆ పట్టణములో వారి వ్యతిరేకతను గూర్చి ఒక దైవాంశసంభోదికుడైనా గులాబ్ షా గారు ఏసు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పట్టణమునకు వచ్చెదరు, వారిని అనేకులు వ్యతిరేకించెదరని భవిష్యవాణి చేసిరి. కావున చివరికి వారు చెప్పినట్లే జరిగినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మూడు, నాలుగు సార్లు లుధియానా పట్టణమును సందర్శించిరి. ప్రతిసారి అక్కడి మౌల్వీలు తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శించిరి. అయినా కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో ధైర్యంతో, సంయమనం పాటిస్తూ ఎంతో ఆదర్శవంతమైన నడవడికను ప్రదర్శించిరి. అల్లాహ్ తాలా కూడ వారి సహనానికి ప్రతిఫలంను అందించెను.

ఎందరో వ్యతిరేకులు, శత్రువులు హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వచ్చి చర్చలు చేస్తూనే గొడువ పడేవారు, సంకటమొందేవారు. కొందరు పరిక్షించుటకు, మరి కొందరు కేవలం హుజూర్‌ను సందర్శించుటకు వచ్చేవారు. ఒకరోజు వ్యతిరేకులు 5గురు వ్యక్తులకు మాయమాటలు చెప్పి హుజూర్ గారి వద్దకు పంపుచూ ఇట్లనిరి. ఆ ఇంట్లో ఒక వ్యక్తి ఉన్నాడు. అతడు ప్రవక్తలందరిని దూషిస్తున్నాడు. పవిత్ర ఖుర్‌ఆన్ మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించడం లేదు. దాంతో ఆ 5గురు వ్యక్తులు ఎంతో ఆగ్రహంతో ఒక్కసారి హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బస చేస్తున్న ఇంట్లోకి చొచ్చుకొని వెళ్ళిరి. ఆ సమయంలో ఒక అహ్మది హ౻రత్ అఖ్దస్‌తో ఈ సూక్తి భావంను గూర్చి అడిగితెలుసుకో సాగిరి. హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ సూక్తికి ఎంతటి అద్భుతమైన భావంను తెల్పినారనగా ఆ వ్యతిరేకలు ఆ అర్థంను వినుచూ చాలా సేపు మౌనంగా దాచుకొనిరి. హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిశబ్ధమైన తరువాత దాడి చేయుటకు వచ్చిన ఆ 5గురు వ్యక్తులు హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేతులు కలిపిరి. ఆ తరువాత హుజూర్ గారి శుభప్రదమైన హస్తమును ముద్దు పెట్టుకొనిరి. మీతో శత్రుత్వంను పెంచుకొనువారు, వ్యతిరేకులు మమ్ములను మోసం చేశారు. మిమ్ము అవిశ్వాసుల అనేవారే నిశ్చయముగా అవిశ్వాసలు. ఒకవేళ మీలాంటి వారు ముస్లింలు అనబడనిచో మరేవరు కూడ ముస్లింలు అని పిలిపించుటకు అర్హులు కారు. ఆ తరువాత వారు బయటకు రాగానే వారిని పంపించిన వ్యతిరేకులు మరల మిర్జా గారు మాంత్రికుడు అని వారికి తెలిపిరి. అతని వద్దకు వెళ్ళినవారు అతని వారైపోతారు కావున ఎవరు కూడ వారి వద్దకు వెళ్ళకూడదని ప్రచారం చేయసాగిరి.

(తారిఖే అహ్మదియ్యత్, సంపుటి 1, పుట 394. తజ్‌కిరతుల్ మహ్ది సంపుటి 1, పుట 104-105)

లుధియానలోనే ఒక అహ్మదియేతరుడు దారిలో నిలబడి గట్టిగా మిర్జా సాహెబ్ అవిశ్వాసుడు, అతనిని ఎవరైన హతమార్చినచో అతడు నేరుగా స్వర్గమునకు ప్రవేశించునని ఉపన్యసించసాగెను. ఒక పల్లెటూరు నిరక్షరాసుడు ఒక కర్ర సహాయంతో నిలబడి అతని ఉపన్యాసంను వినుచుండెను. ఆ ఉపన్యాసం అతనిని ప్రభావితం చేసెను. నిశబ్ధముగా హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బస చేయు స్థావరమును తెలుసుకొని అక్కడికి చేరుకొనెను. ఆ సమయంలో హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బయటి వరండాలో కూర్చొని ఉపన్యసించుచుండిరి. కొందరు అహ్మదీయులు మరి కొందరు అహ్మదియేతరులు ఈ ఉపన్యాసమును శ్రద్ధగా ఆలకించసాగిరి. ఆ పల్లెటూరు వ్యక్తి కూడ తన కర్రను బుజము మీద పెట్టుకొని ఆ వరండాలోకి ప్రవేశించెను. గోడకు నిలబడి హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను హత్య చేయుటకు తగిన అవకాశం కోసం ఎదురు చూడసాగెను. హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతని వైపు ఎలాంటి శ్రద్ధ చూపలేదు. తమ ఉపన్యాసమును కొనసాగించుచుండిరి. అతడు కూడ శ్రద్ధగా వినసాగెను. కొన్ని క్షణాల తరువాత ఆ ఉపన్యాసం అతని హృదయంపై మంచి ప్రభావంను చూపసాగెను. ఫలితముగా భుజముపై గల కర్ర నేలమీదికి చేరెను. ఆ తరువాత అతడు కూడ స్వయముగా ఉపన్యాసం ఆలకించుటకు నేలపై కుర్చొనెను. అలా ఉపన్యాసం మొత్తం వినెను. హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ఉపన్యాసంను ముగించిన వెంటనే అక్కడ కూర్చొని ఉన్న వారిలో ఒకరు నిలబడి హుజూర్ గారి వాగ్దాన ప్రకటన నాకు పూర్తిగా అర్థమైనదని కావున నేను హుజూర్ గారిని సత్యవంతులని విశ్వసిస్తూ, వారి శిష్యులలో చేరుచున్నానని ప్రకటించెను. అంతలోనే ఆ పల్లెటూరు వ్యక్తి నిలబడి నేను ఒక వ్యతిరేకుడి ప్రకటనకు ప్రభావితుడినై మిమ్ము హతమార్చుటకు వచ్చాను. కాని మీ ఉపన్యాసం నాకు ఎంతగానో నచ్చింది. మీరు చెప్పిన విషయాలను విన్న తరువాత ఆ అహ్మదియేతరుడు చెప్పిన విషయంలో కేవలం శత్రుత్వం మాత్రమే నిండి ఉన్నదని నేను గ్రహించాను. నిస్సందేహముగా మీరు సత్యవంతులు, నేను కూడ నేటి నుండి మీ శిష్యులలో చేరుతున్నాను అని తెలుపెను. హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతడి బైఅత్‌ను స్వీకరించిరి. (జికరే హబీబ్, కూర్పు హ౻రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిక్ గారు, పుట 14)

హ౻రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అనుహ్ కూడ జమాఅత్ ప్రతి సభ్యున్ని వ్యతిరేకుల వ్యతిరేకత పట్ల సహనం, ఓర్పును, సంయమనంను పాటిస్తుండాలని తెల్పుచూ ఇలా హితబోధ చేసిరి.

**వారిలో నుండే అభిమానపు చుక్కలు రాలడంను మీరు చూస్తుంటారు.**
**కష్టదు:ఖాల మబ్బులు ఒకవేళ కమ్ముకున్నచో కమ్ముకోనివ్వుము.**
**బంగారం మంటలో వేసినప్పుడు పూర్తి స్వచ్ఛతతో బయటపడును.**
**మరి తిట్లకు ఎందుకు భయపడుతారు, హృదయాలు మండుచున్నచో మండనివ్వుము."**

పాఠకులారా! ప్రళయకాలపు చిహ్నమును గూర్చి తెల్పుచూ అల్లాహ్ తాలా మరిము హ౻రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్లేగ్ వ్యాధిని గూర్చి భవిష్యవాణి చేసెను. అంతేగాకా మరి కొన్ని భవిష్యవాణిలను చూసినచో హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, ఇమాం మహ్ది అవతరణ సమయంలో వారి సత్యనిరూపణ కోసం అల్లాహ్ తాలా రమజాన్ మాసంలో సూర్యచంద్ర గ్రహణాలను ఏర్పాటు చేయుననే విషయం కూడ తెలియుచున్నది. ఆ విధముగా నిర్ణయిత కాలంలో ఆ సూర్యచంద్రలకు గ్రహణాలు ఏర్పడెను. తద్వారా హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత ప్రకాశించే సూర్యుని వలే బహిర్గతమైనది. అల్లాహ్ తాలా ఈ విషయమును పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా ప్రస్తావించెను.

**వ ఇజా వఖఅల్ ఖౌలు అలైహిం అఖ్‌రజ్‌నా లహుం దాబ్బతన్ మ్మినల్ అర్జి తుకల్లిముహుం** (అన్నమల్ : 83)

అనగా వారి నిర్ణయిత గడువు రాగానే మేము వారి కోసం భూమిలో నుండి ఒక జీవమును బయటకు తెచ్చెదము, అది వారిని కొరికివేయును.

సూర్య చంద్ర గ్రహణాల తరువాత అల్లాహ్ తాలా హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఈ చిహ్నము బహిర్గతమైన తరువాత కూడ ప్రజలు నిన్ను స్వీకరించనిచో వారిపై ఒక భయంకర వినాశనం అవతరించునని చెప్పెను.

ఈ భవిష్యవాణిని పూర్తి చేయుటకు ఒక వ్యాధి ప్రబలినచో బాగుండునని వారి హృదయంలో ఒక కోరిక కలుగెను. తరువాత వారు తమ ఒక అరబి పద్యంలో తమ కోరికను తెలుపుచూ ఈ విధముగా వ్రాసిరి. ఈ పద్యం 1894వ సంవత్సరములో ప్రచురించబడింది.

**ఫలమ్మా తఘా అల్ ఫిస్‌ఖుల్ ముబీదు బిసైలిహి**
**తమన్నయితు లౌ కాన వబాఉ ల ముతబ్బిరు**
**ఫ ఇన్న హలాక న్నాసి ఇంద ఉలి న్నుహా**
**అహబ్బు వ ఔలాఅ మిన్ జలాలి యుదస్సిరు.**

అనగా నాశనంను సృష్టించు ఒక అరాచకం తూఫాన్ వలే వ్యాపించగా, ఇలాంటి సమయంలో ప్రజలకు గుణపాఠం నేర్పు ఒక వ్యాధి ప్రభలినచో బాగుండుననే కోరిక నా మదిలో కల్గింది. ఎందుకనగా సమాజం అరాచకానికి బానిస అయ్యే బదులు నాశనమైనచో బాగుండునని వివేకవంతుల ఆలోచనలు గలవు. ఈ భవిష్యవాణి పూర్తి అయినది. ప్లేగ్ వ్యాధి భారతదేశములో ప్రత్యేకించి పంజాబ్‌లో విపరీతముగా వ్యాపించింది. ఫలితముగా ప్రజలు పురుగుల వలే మరణించసాగిరి. ఆ తరువాత పరిస్థితులను చూసి తల్లడిల్లుచున్న హృదయంతో ఆ ప్లేగ్ వ్యాధి అంతమొందుటకు దుఆ చేసిరి. హ౻రత్ మౌల్వి అబ్దుల్‌కరీం సాహెబ్ సియాల్కొట్ గారు ఇలా తెల్పిరి. పంజాబ్ రాష్ట్రంలో ప్లేగా వ్యాధి వ్యాపిస్తున్న సమయంలో ఒక్క రోజులోనే వేల మంది మృతి చెందేవారు. ఆ సమయంలో హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా దుఆ చేయడంను నేను చూశాను, ఓ భగవంతుడా! ఈ ప్రజలు ప్లేగ్ వ్యాధితో నాశనమైనచో ఈ ప్రపంచములో నిన్ను ఆరాధించువారు ఎవరుంటారు?.

పాఠకులారా! ఒకవేళ ఏవరైన ప్రపంచీకులు లైనచో ఈ విషయం పట్ల హర్షం వ్యక్తం చేసేవారు. అంతేగాకా మీరు నన్ను తిరస్కరించారు కావున అందుకే ఈ ప్లేగ్ వ్యాధికి గురి అయ్యి నాశనమైపోయారని ప్రజలలో గొప్పగా చెప్పుకునేవారు. కాని దేవుని ఈ మసీహ్ మౌవూద్ సంయమనం, సమతుల్యతను చూడండి, వ్యతిరేకలు నాశనమవడంను కూడ వారు భరించలేకపోయిరి. అందుకే వారి కోసం ఇలా దుఆ చేసిరి. ఓ అల్లాహ్! ప్రజలను ప్లేగ్ వ్యాధి నుండి రక్షించుము. వారికి మార్గదర్శనము చూపుము, ఫలితముగా వారు నిన్ను ఆరాధించు వారగుదరు. " అల్లాహ్ తాలా వారి దుఆలను స్వీకరించి చివరికి ఆ ప్లేగ్ వ్యాధిని నామరూపాలు లేకుండా చేసెను.

ఇంతకు ముందే డాక్టర్ హేన్రి మార్టన్ క్లర్క్ వేసిన వ్యాజ్యమును గూర్చి మనము విన్నాము. ఆ వ్యాజ్యములో ఒక సంఘటన మిగిలిపోయింది. అదే మనగా అహలే హదీస్ వర్గంనకు చెందిన ముహమ్మద్ హుస్సేన్ బటాల్వి హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల తీవ్ర శతృత్వమును ప్రదర్శించసాగెను. అందుకని అతడు క్రైస్తవులకు వారి అనుచరులకు సహాయం అందించుటకు న్యాయస్థానం చేరెను. ఎన్ని అసత్య కథనాలను, ఆరోపణలను ఒక వ్యక్తికి అంటగట్టవచ్చునో అన్నింటిని అతడు హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అంటగట్టెను. కాని హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం న్యాయవాది ఫజల్ దీన్ గారు ముహమ్మద్ ఉస్సేన్ బటాల్వీని క్షమించమని కోరుతూ ఎలాంటి ప్రశ్నలు సందించెనగా, వాటి ద్వారా అతని వ్యక్తిత్వం, అలవాట్లు, నడవడిక అన్ని బయటపడేవి. కాని హ౻రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ కుర్చిలో నుండి లేచి ఫజల్ దీన్ గారి నోటిని తమ చేతితో మూసివేసి నేను ఇలాంటి ప్రశ్నలు అడుగమని నీకు చెప్పలేదు, పైగా ఇలాంటి ప్రశ్నలు అడుగుటకు నేను నీకు అనుమతిని ఇవ్వలేను అని అడ్డుకొనిరి. ఈ చర్యను చూసి సభికులందరు ఆశ్చర్యమును వ్యక్తపర్చిరి. ఒకవేళ న్యాయస్థానం నీకు అనుమతి ఇచ్చినచో, నీ వ్యక్తిగతంగా అతనిని ఈ ప్రశ్నలు అడుగుము అందుకు

నాకు ఎలాంటి అభ్యంతరం లేదని తెల్పిరి. సాధరణముగా డిప్టి కమిష్నర్ గారు ఆ విషయంలో ఆసక్తి కనబర్చిరి. అందుకని వారు తమ ఒక న్యాయ ప్రతిని గులాం హైదర్ ఖాన్‌ను పై విషయంను గూర్చి అడిగి తెలుసుకొనిరి. అందుకు వారు తెలియదని సమాధానం ఇచ్చిరి. మధ్యాహ్న భోజన సమయంలో రాజా గులాం హైదర్ ఖాన్ గారు షేక్ రహ్మతుల్లాహ్ గారి మధ్యవర్తిత్వం ద్వారా హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పై విషయంనుగూర్చి వివరణ కోరిరి. అందుకు హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ గారి తండ్రి గారు వ్రాసిన ఒక ఉత్తరం నా వద్ద గలదు. అందులో కొన్ని వివాహ బంధాల ప్రస్తావన తరువాత, మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ దుశ్చర్యలను గూర్చిన కొన్ని విషయాలు గలవు. అవి ఎంతో హీనమైనవి. అందుకే నేను వాటిని గూర్చి న్యాయస్థానంలో  చర్చిండం సబబు కాదని భావించాను.

పాఠకులారా! మీకు కూడ గుర్తున్న విషయమేమనగా హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలాతో అనుమతి పొందిన తరువాత “ మసీహ్ మౌవూద్ ” అనే ప్రకటన చేసిరి. ఆ సమయంలో హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించి, వారికి వ్యతిరేకముగా అవిశ్వాస తీర్పును జారి చేయించి, తన తోటి మౌల్వీలతో ఆ ఫత్వాపై సంతకాలు పెట్టించిన వారిలో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీయే అందరికన్న ప్రథముడు.  ప్రజలను హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యతిరేకముగా రెచ్చగొట్టెను. ఆ వ్యతిరేకుల వ్యతిరేకతను, బాధలను భరించికూడ, అతని అసత్య గౌరవం మంట కలిసే సమయం న్యాయస్థానంలో ఆసన్నమైనప్పుడు వారు (అ) తమ న్యాయవాదిని మీరు ఇలాంటి ప్రశ్నలు అడుగకూడదని అడ్డుకొనిరి. అంతేగాకా అతని వ్యవహారమును అల్లాహ్ తాలాకు అప్పగించెను.

పాఠకులారా! హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 123 సంవత్సరాల పూర్వము డిసంబర్ 29, 1900సం|| న అహ్మదియ్యత్ వ్యతిరేకుల ఉద్దేశిస్తూ ఇలా ఉపన్యసించిరి. “ ఈ దైవకార్యమును మానవుడు అడ్డుకోగలడా?,ఎవరికైన బలం ఉన్నచో అడ్డుకొని చూపండి. ప్రవక్తలకు వ్యతిరేకముగా చేయునట్టి అన్ని రకాల అటంకములను, అవరోధములను , కుట్రలను, పన్నాగాలను చేసిచూడుము. చివరి శక్తి వరకు ప్రయత్నించుము.మరణం సంభవించునంతగా శాపనార్థములను  పెట్టుము. ఆ తరువాత ఏపాటి నష్టమును కల్గించారో ఒక్కసారి  చూసుకొండి.

(అర్బయీన్ భాగం 4, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 473)

ఓ అహ్మదియ్యత్ వ్యతిరేకులారా! గత 123 సంవత్సరాలుగా జమాఅత్ అహ్మదియ్యను నాశనం చేయుటకు మీరు ఎంచుకోని మార్గమంటూ లేదు. ముందుగా మౌల్వీలు, ఆ తరువాత సంస్థలు, ఆ తరువాత అసెంబ్లీలు, ఆ తరువాత ఇస్లాం ప్రపంచ దేశాలు కూడ అవిశ్వాస తిర్మాణమును జారి చేసినవి. అహ్మదీయులను నాశనం చేయుటకు కుట్రలు చేశాయి. పూర్తి స్థాయిలో ప్రయత్నించారు. దేవుని సాక్షిగా మీరు నిజం చెప్పండి. మీరు అహ్మదియ్యత్‌ను అంతమొందించుటలో సఫలీకృతులైనారా?. లేకా మీ కుట్రలు, కుతంత్రాలు జరిగినా కూడా జమాఅత్ అహ్మదియ్య ఒక స్థాయి నుండి మరోక స్థాయికి అభివృద్ధి చెందుతూ ముందుకు వెళ్ళడం లేదా?. మీ ప్రయత్నాలన్ని విఫలం చెందలేదా?. మీరు మీ చివరి శక్తి వరకు ప్రయత్నం చేసి ఓడిపోయారు. అల్లాహ్ తాలా తన వాగ్దానము ప్రకారం కతబల్లాహు ల అఘ్లిబన్న  అనా వరసులిహి (ముజాదిలా: 22) (నేను నా ప్రవక్తలే విజయము పొందెదమని అల్లాహ్ తాలా లిఖించెను.) ప్రకారం హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విజయం సాధించిరి. మరియు వారి జమాఅత్ ధార్మికపరంగా, ఆధ్యాత్మిక పరంగా, సులక్షణాల పరంగా ప్రపంచముపై విజయము సాధిస్తూనే ఉన్నది.

హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లనిరి. “వ్యతిరేకులు అనవసరంగా తమను తాము నాశనం చేసుకొనుచున్నారు. వారి చేతుల ద్వారా తొలిగించబడే మొక్కను నేను కాదు. ఒకవేళ వారి తరువాత తరాల వారు, ముందు తరాల వారు, వారి సజీవికులు, వారి మృతులు అందరు ఏకమై నా చావు కోసం దుఆ చేసినను అల్లాహ్ తాలా వారి దుఆలను శాపనార్థాలుగా మార్చి వారి ముఖంపైనే త్రిప్పుకొట్టును. ఒక్కసారి చూడండి. కొన్ని వందల మంది వివేకులు మీ నుండి బయటకు వచ్చి మా జమాఅత్‌లో చేరుతున్నారు. ఆకాశంపై ఒక ఉత్సాహం ఉరుకలేస్తుంది. దేవదూతలు సజ్జనుల హృదయాలను ఈ జమాఅత్ వైపు మళ్ళించుచున్నారు. ”

(అర్బయీన్ భాగం 4,  రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 473)

అల్లాహ్ తాలాతో చివరిగా చేయు దుఆ ఏమనగ, అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యులందరిని హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదర్శవంతమైన మార్గంలో నడిపించుగాకా!,  (ఆమీన్).

**(19వ పేజి తరువాత)**

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 29 జూలై, 2005)

ప్రియమైన ప్రేక్షకులారా! ఈ పవిత్ర వసియ్యత్ వ్యవస్థలో చేరకుండా తమను తాము దూరం చేసుకుంటున్న అహ్మదీ స్నేహితులకు, ఇది ఆలోచనా స్థలం. హుజూర్ అయ్యదహుల్లాహు తాలా ఇలా ఉపదేశించారు.

“మా చర్యల స్థితి వలన మేము వసియ్యత్ చేసేటప్పుడు భయపడుతుంటామని కొందరు అంటారు. అలాంటి పరిస్థితులు ఉన్నా కూడా వసియ్యత్ చేయాలి. తద్వారా అల్లాహ్ తాలా వారిలో మంచి స్ఫూర్తిని నింపుతాడు. కాని వసియ్యత్ చేసిన తర్వాత, స్వీయ శ్రద్ధ ఏర్పడుతుందని నాకు వ్రాసే వ్యక్తులు చాలా మంది ఉన్నారు. ఇది అల్లాహ్ తాలా కు దగ్గరవ్వడానికి కూడా ఒక కారణం అవుతుంది. ప్రార్థనల వైపు శ్రద్ధ వహిస్తారు. నమాజ్ విధులను నిర్వర్థించుట వైపు శ్రద్ధ కల్గును. త్యాగాల ప్రమాణాలు కూడా మెరుగుపడుతున్నాయి.

(మజ్లిస్ అన్సారుల్లాహ్ యు.కే. వార్షిక సమావేశము, 4 అక్టోబరు, 2009)

మరో సందర్భంలో హుజూర్ (అ) ఇలా ఉపదేశించారు, “ మేము వసియ్యత్ యొక్క నిబంధనలను నెరవేర్చలేము, అందుకే మేము వసియ్యత్ చేయము. అలాంటివారు సాకులు చెబుతారు. విధేయత ప్రతిజ్ఞ (బైఅత్ నిబంధనలను) యొక్క అన్ని షరతులను వారు నెరవేరుస్తారా అని అటువంటి వారిని అడగాలి. లేదంటే, వారు అహ్మదియ్యత్‌ను వదిలిపెడతారా? ప్రధాన విషయం ఏమిటంటే ప్రయత్నం, షరతులను నెరవేర్చడానికి మరియు వీలైనంత వరకు వాటిని అనుసరించడానికి ప్రయత్నించాలి. దానికి అనుగ్రహాన్ని ప్రసాదించాలని అల్లాహ్‌ను వేడుకోవాలి.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్, జనవరి 10, 2014)

వసియ్యత్ వ్యవస్థలో చేరడం వలన కలిగే పుణ్యాల గురించి లెక్కలేనన్ని సంఘటనలు ఉన్నాయి. ఈ సంధర్భంగా, నేను విశ్వాసాన్ని పెంపొందించే ఒక సంఘటనను చెప్పాలనుకుంటున్నాను. ఇది జమాత్ కోసు జమాత్ స్నేహితుడి సంఘటన. హ|్రజత్ అక్దస్ అయ్యదహుల్లాహు తాలా ఇలా ప్రస్తావించారు, అతడు ఒక ఆసుపత్రిలో పనిచేసేవాడు, మంచి ఉద్యోగం కోసం చూస్తున్నాడు. చాలా కాలంగా వెతికినా మంచి ఉద్యోగం దొరకలేదు. వసియ్యత్ చేయాలని సంకల్పించి, వసియ్యత్ ఫారం పూరించకుండానే, వసియ్యత్ చందా ఇవ్వడం ప్రారంభించాడు. వెంటనే నగరంలో కోరుకున్న ఉద్యో గాన్ని పొందాడు. ఇది కేవలం వసియ్యత్ శుభములు, మరియు వర్తమాన ఖలీఫా గారి దువాల ఫలితం అని అతడు చాలా సార్లు పేర్కొన్నాడు. అతడు పేర్కొన్న ఒక ప్రత్యేక విషయం ఏమిటంటే, అతను వసియ్యత్ చేయడానికి ముందు తన జీతం తీసుకోవడానికి బ్యాంకుకు వెళ్ళినప్పుడు, తరుచుగా ఖాతా ఖాళీగా ఉంటుంది. కానీ ఇప్పుడు వసియ్యత్ చేసిన తరువాత తన ఖాతా ఎప్పుడూ ఖాళీ లేదు. జమాత్ చేస్తున్న త్యాగాలు ఇవి, కావున తనలో స్వచ్ఛమైన మార్పులను సృష్టించుకోవడం ద్వారా మాత్రమే అల్లాహ్ సామీప్యత మరియు ప్రాపంచిక మరియు ధార్మిక అభివృద్ధి లభిస్తుందనే వాస్తవాన్ని జమాత్ సభ్యులు అర్థం చేసుకుంటున్నారు.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 15 ఆగస్టు 2014)

చివరగా, నేను ఒక అభ్యర్థన చేసి నా ప్రసంగాన్ని ముగించాలనుకుంటున్నాను, 2004 యుకే వార్షిక సమావేశంలో హ|్రజత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లా తాలా ఇలా ఉపదేశించారు, ఖిలాఫత్ వ్యవస్థ ఏర్పాటై 2008 లో వంద సంవత్సరాలు పూర్తి కాబోతున్నాయి. (ఇన్షాల్లాహు తలా) ఈ సంధర్భంగా నా కోరిక ఏమిటంటే, ప్రపంచంలోని ప్రతి దేశంలోని ప్రతి జమాత్‌లో వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం స్థాపించిన ఈ గొప్ప వ్యవస్థలో  సంపాదించువారు, దాతలు కనీసం 50% మంది చేరి వుండాలి. హుజుర్ అన్వర్ గారి కోరిక పై అంతర్జాతీయ అహ్మదియ్య  ముస్లిం జమాత్ స్పందించింది. మరియు చాలా దేశాలు, జమాత్‌లు ఈ లక్ష్యాన్ని సాధించాయి. మరికొన్ని జమాత్‌లు టార్గెట్‌ను అధిగమించాయి. ఇప్పుడు అహ్మదీయ్య ఖిలాఫత్ రెండవ శతాబ్దం పదహారవ సంవత్సరం గడిచిపోతుంది. కనీసం యాభై శాతం లక్ష్యాన్ని సాధించామో లేదో వ్యక్తిగతంగా, సమష్టిగా మనల్ని మనం విశ్లేషించుకోవాలి. మరియు హుజూర్ అయ్యదహుల్లాహు తాలా అన్నట్లుగా “ వీలైనంత త్వరగా ఈ వసియ్యత్ వ్యవస్థలో చేరండి, చేసిన అన్ని తప్పులకు క్షమాపణ కోరుతూ మరియు వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం యొక్క స్వరాన్ని వినండి. మిమ్మల్ని మీరు రక్షించుకోండి మరియు మీ తరాలను రక్షించండి, అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలలో భాగస్వాములు కాండి. అల్లాహ్ తాలా మనకు అనుగ్రహాన్ని ప్రసాధించుగాకా! ఆమీన్ ”

(ముగింపు ఉపన్యాసాము, యు కే వార్షిక సమావేశము. 2004)

వ ఆఖిరు దావానా అనిల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025. Vol. 9 Thursday, 14-21 - MAR - 2024, Issue No 11-12.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

**(2వ పేజి తరువాత)**

**అధ్యాత్మిక విప్లవం;**

గౌరవ శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఏ ఆధ్యాత్మిక విప్లవం కోసమైతే అవతరించారో దాన్ని తీసుకువచ్చేందుకై జమాతుపై కురిసిన అల్లాహ్ సహాయ, సహకారాల మరియు దైవానుగ్రహాలు మరియు వాటి ఫలితంగా సృష్టించి ఆధ్యాత్మిక విప్లవానికి సాటి గత 14వందల సంవత్సరాల్లో ఎక్కడా లభించదు. ఖాదియాన్ కుగ్రామములో పుట్టిన కాంతి కిరణం నెమ్మది, నెమ్మదిగా విశ్వమంతటినీ ముహమ్మదీ కాంతితో నింపవలసి ఉండేను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ "ముహ్యియుద్దీన్ వ యుఖీముష్షరియ్య" ధర్మ పునర్జీవం, ధర్మ శాస్త్ర స్థాపన ప్రకారం ఇస్లాంను బ్రతికించడానికి, నిజమైన ముహమ్మదీ ధర్మాన్ని స్థాపించడానికి అవతరించారు. వారి (అ.స) అవతరణ ఫలితంగా అహ్మదియ్యతు ప్రపంచంలో షిర్క్ (బహుదైవారాధనను) రూపుమాపి, నిజమైన ఏకేశ్వరత్వాన్ని స్థాపించింది. మరియు ప్రపంచం నుండి నీచ, మూఢవిశ్వాసాలు మరియు దుస్సాంప్రదాయాలను రూపుమాపింది. హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) బైతు చేయ్యడం మూలంగా అల్లాహ్ తాలా జమాతు సభ్యులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహిం సల్లం చూపిన నిజమైన దైవాన్ని దర్శించుకునే సౌభాగ్యాన్ని కల్పించాడు. వీరిలో అనేక మంది నాస్తికత్వానికి ప్రభావితులై నాస్తికులుగా మారిన వారిని కూడా అల్లాహ్ దయవల్ల మరల నిజదైవం వైపు వచ్చి, ఆయనతో సంభాషణ మరియు ఆయన తాజా తాజా సజీవ నిదర్శణాలను తమ కనులారా చూశారు. వారు స్వయంగా **"ఉజీబు దావతద్దాయి ఇజా దాఆనీ"** దృష్యాలను చూసి సత్య స్వప్న, దైవవాణుల పొంది, దైవ ప్రసన్నత, సామీప్యతకు పాత్రులైనారు. దైవం అంటే ఎంమిటో ఏమిటో తెలియని స్థితి నుండి దైవాన్ని పొందడంలో ఎంతగా ప్రగతి చెందారంటే... వారు కేవలం దైవభక్తులే కాక దైవ స్వరూపులుగా మారి ఇతరుల మార్గదర్శనానికి, సన్మార్గానికి కారణమైనారు.

వ్హొ ఖుదా అబ్ భీ బనాతాహై జిసే చాహేకలీమ్
అబ్ భీ ఉస్ సే బోల్తాహై జిన్‌సే వ్హొ కర్తాహై ప్యార్

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ తన అనుచరుల గురించి ఇలా తెల్పినారు;- నేను, నా బైఅతు చేసిన వేలాది మందిలో ఎటువంటి మార్పును చూస్తున్నానంటే...ప్రవక్త మూసీ (అ.ష) వారి జీవిత కాలంలో వారిని విశ్వసించిన వారి కంటే, నా అనుచరులు విశ్వాసము, స్వచ్ఛతలో మేలని భావిస్తున్నాను. నా జమాతు పుణ్యము, విశ్వాసములో సాధించిన ప్రగతి కూడా ఒక అద్భుతమని నేను భావిస్తున్నాను. వేలమంది మనస్పూర్తి ఉన్నారు. ఈ రోజే మీ అస్తులన్నీటినీ వదులుకోమని చెబితే, వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నారు."

**(బహవాలా అల్‌ఫజల్ ఇంటర్నేష్నల్ 15-21 సెప్టెంబరు 2006)**

దైవ స్వహస్తాలతో నాటిన వృక్షం; గౌరవ శ్రోతలారా! అహ్మదియ్య జమతుపై గల దైవానుగ్రహాలలో మరో కోణం....వేల వ్యతిరేకతల మధ్య కూడా అద్భుతమైన అభివృద్ధిని ప్రసాధిస్తూనే ఉన్నాడు. ఖుర్‌ఆన్ మజీద్‌లో దైవ సమూహాల ఉపమానాన్ని ఒక విత్తనంగా పేర్కొనబడింది. అది ఒక మొక్కగా మొలకెత్తుతుంది. కానీ నెమ్మది నెమ్మదిగా అభివృద్ధి చెంది మహా వృక్షంగా మారుతుంది. ఇది చూసి దీనిని పెంచి పెద్ద చేసే విశ్వాసులకు ఆందాశ్చర్యాలు కలుగుతాయి, కానీ అవిశ్వాసులు కోపం, ఆగ్రహం మరియు ఆక్రోశంలో మునుగుతారు.

అహ్మదియ్య జమాతును అల్లాహ్ తాలా స్థాపించకుండా మానవ కల్పితమైతే హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) మరణించిన వెంటనే ఈ సంఘము నాశనము కావల్సింది. వారి (అ.స) మరణ సందర్భంగా "వఫదార్" దిన పత్రిక ఇలా వ్రాసింద;- "మిర్జా సాహెబ్ తర్వాత ఈ సంఘము నాహనమైతే, మిర్జా అసత్యవంతుడని అర్థం చేసుకోవచ్చు. కానీ ఒక వేళ ఆయన తర్వాత వారి జమాతు అభివృద్ధి చెందితే, వారు లేక వారి ప్రతినిధి ఎవరైనా వారి ప్రమతో వారి జమాతును అభివృద్ధి చెయ్యడంలో విజయం సాధిస్తే, మిర్జా సత్యవంతుడని, దైవవాణి అందించబడేవారని అర్థం చేసుకోండి. మరియు ఒకవేళ వారి జమాతు లేదా ప్రతినిధులు నాశనమైపోతూ ఉంటే, ఇటువంటి ధర్మ విభజనను అల్లాహ్ ఎప్పుడూ ఇష్టపడడని అర్థం చేసుకోండి."

**(అఖ్‌బార్ వఫాదార్, లాహోర్ 14 జులై 1908)**

అహ్మదియ్యతు వృక్షం "ఇఖ్‌రాజ్ షతఅ" ప్రకారం చిరు మొక్కగా ఉన్నప్పుడే అహ్మదియ్యతు శత్రువులు దీన్ని రూపుమాపడానికి తీవ్ర కృషి చేశారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) కాలంలోనూ, అహ్మదియ్య ఖలీఫాల కాలంలోనూ, ఇప్పుడు ఈ కాలంలోనూ ఈ ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కానీ అల్లాహ్ తాలా వాగ్దానము ప్రకారం ఈ మొక్క పెరిగి పెద్దదై విస్తరింస్తూ వస్తుంది. ఒకవైపు "లియగీజ బిహిముల్ కుఫ్ఫారు" ప్రకారం తిరస్కారుల ఆక్రోశం, ఆగ్రహం పెరుగుతుంటే, రెండో వైపు అల్లాహ్ తాలా తన వాగ్దానం అహ్మదియ్య జమాతుకు తన సహాయ, సహకారాలను అందిస్తూ, తన అంతంలేని అనుగ్రహాలను, శుభాలను ప్రతీ క్షణం, ప్రతి రోజు మరియు ప్రతి సందర్భంలోనూ చూపిస్తున్నాడు.

వ్యతిరేకులను ఉద్దేశించి హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) ఇలా తెల్పినారు;-

"మీ తీవ్రమైన వ్యతిరేకత, వ్యతిరేక ప్రార్థనల తర్వాత కూడా ఆయన నన్ను విడిచిపెట్టలేదు. మరియు ప్రతి రంగంలో అతడు నాకు మద్దతుగా నిలిచాడు. నాపైకి విసిరిన ప్రతీ రాయినీ ఆయన తన చేతుల్లోకి తీసుకున్నాడు. నాపై విసిరిన ప్రతీ బాణాన్ని ఆయన తిరిగి శత్రువులపైకి సంధించాడు. నేను నిస్సహాయుడను, అతడు నాకు ఆశ్రయం ఇచ్చాడు. నేను ఒంటరిగా ఉన్నాను, ఆయన నన్ను తన చేతుల్లోకి తీసుకున్నాడు. నేను ఏమీకాను, అతడు నాకు గౌరవాన్ని ప్రాచుర్యాన్ని కల్పించి లక్షలాది మందిని నా అనుయాయులుగా చేశాడు.......... బరాహీన్ అహ్మదియ్య ముద్రిస్తున్న సమయంలో నన్నేవరూ ఎరుగరు. అమృత్‌సర్‌లో రజబ్ అలీ అనే ఒక పాస్టర్ ప్రెస్‌లో నా పుస్తకం బరాహీన్ అహ్మదియ్య ముద్రితమయ్యేది, నేను అతని ప్రూఫ్ చూడడానికి, పుస్తక ముద్రణ కోసం అమృత్‌సర్ ఒంటరిగా వెళ్ళి, వచ్చేవాడిని, వస్తూ,పోతూ ఉండగా నీవు ఎవరని నన్నేవరూ అడిగేవారు కాదు. నాకు ఎవరూ తెలియదు మరియు నాకు ఎవరూ తెలియదు. నాలో ఎలాంటి గొప్ప లక్షణం లేదు. ఆ పాస్టర్ భవిష్యణులను చదివి ప్రపంచం ఒక సాధారణ వ్యక్తి వైపు ఎలా మరలుతుంది?. అని స్వయంగా ఆశ్చర్యపోయేవారు. కానీ ఆ మాటలు నావికావు, అల్లాహ్ మాటలు. అందకే అవి వాటి సమయానికి పూర్తైనాయి మరియు పూర్తి అవుతున్నాయి."

**(బరాహీన్ అహ్మదియ్య ఐదవ భాగం, రూహానీ ఖజాయిన్-సం॥ 21, పేజీ; 79-80)**

**అహ్మదియ్య ఖిలాఫత్ సమయాలు;-**

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ మరణం తర్వాత మొదటి ఖిలాఫత్‌లో ఏక ఖిలాఫత్‌ను ప్రశ్నించి, జమాతును ముక్కలు చేయాలనుకున్నారు. రెండవ ఖిలాఫత్ కాలంలో అనేక సంక్షోభాలు పొడజూపాయి. ఎహ్‌రార్ సంక్షభము తలెత్తింది, దేశమంతా వ్యతిరేక పవనాలు వీచాయి. మూడం ఖిలాఫత్ కాలంలో అహ్మదియ్య జమాతుకు వ్యతిరేకంగా నీచమైన చట్టాలు చేసి వ్యతిరేకులు సంతోషపడ్డారు. మరియు జమాతుకు చిప్ప చేతికి వస్తుందనే వాఖ్యానాలు జరిగాయి. నాల్గవ ఖిలాఫత్ కాలంలో ఒక దౌర్జన్యపరుడు, నియంతృత్వ పాలకుడు చీకటి చట్టాలను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేసి, జమాతు జవితతాన్ని నాశనం చేసే ప్రయత్నం చేస్తూ, అహ్మదియ్యతును (అల్లాహ్ క్షమించుగాక!) ఒక క్యాన్సర్‌తో పోల్చి దీన్ని కూకటి వ్రేళ్ళతో సహా పెకలించి వేస్తామని ప్రగల్భాలు పలికాడు. ఇప్పుడు ఐదవ ఖిలాఫత్ కాలంలో జమాతు సభ్యులను ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తూ రకరకాల సాకులు, ఉపాయాలు పన్నుతున్నారు. ఇందులో భాగంగా సుమారు 100మందిని షహీద్ అమరులను చేశారు.

శ్రోతలారా! శత్రువు ఎల్లప్పుడూ విఫలమైనాడని, ప్రతీ క్షణం అభాసుపాలు అయ్యాడని. మరియు అల్లాహ్ తాలా వాని ఆలోచనలను, ఉపాయాలను సర్వ నాశనం చేశాడు అనేందుకు మీరు సాక్ష్యంగా లేరా?. ఇంకో వైపు అల్లాహ్ తాలా తన దయానుగ్రహాలతో, తన వాగ్దానం ప్రకారం జమాతుకు అభివృద్ధిని ప్రసాధిస్తూ వెళుతున్నాడు. జమాతును ప్రపంచంలోని 213దేశాల్లో విస్తరింపజేశాడు.

తుమ్హే మిటానేకా జఅమ్ లేకర్ ఉఠే హై జో ఖాక్‌కే బగోలే
ఖుదా ఉడాదేగా ఖాక్ ఉన్‌కీ, కరేగా రుస్వాఏ ఆమ్ కహానా

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఇలా తెల్పినారు;- "మా జమాతు అభివృద్ధి చెందుతున్నంత తొందరగా ఏ చెట్టు కూడా ఫలాలను ఇవ్వదు. ఇది దైవ వింతైన దైవకార్యము. ఇది దైవ నిదర్శనం, సంకేతము."

**(మల్ఫూజాత్, సం॥4, పేజీ; 176, 1985ఎడిషన్ ఇంగ్లాండు ప్రచురణ)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz